


విమల్ ప్రెస్టేజియస్ షోరూమ్‌లు-"మంగళ్‌దీప్"
విజయవాడ, గుంటూరు సంయుక్తంగా
నిర్వహించుతున్న "లక్కీ" డ్రా లో

ఈ రోజు అదృష్టవంతులు మీరే

VIMAL ®
A RELIANCE PRODUCT

ప్రతి రు 200/-ఖరీదుపై మీకు ఒక లక్కీ
కూపను ఇవ్వబడును ప్రతిరోజూ
కలర్


1  బహుమతి

రోజూ రాత్రి గం 10 లకు డ్రా తీయబడును

ఈ అవకాశము **17-12-84** నుండి **31-12-84** వరకు

సంక్రాంతి పండుగకోసం
సరికొత్త రకాల విమల్ బట్టలు
సూటింగ్స్, షర్టింగ్స్, చీరలు
డ్రెస్ మెటీరియల్
మిల్లు వారు నిర్ణయించిన ధరలకే

లక్కీకూపన్‌దారులు ది 13-1-85 న జరిగే బంపర్‌డ్రా లో
మారుతీకారును గెలుపొందే
అవకాశంకూడా కలదు
అప్పటివరకూ మీ లక్కీ
కూపన్‌లు భద్రంగా వుంచండి



గమనిక: కూపనుకు ఒక బహుమతి మాత్రమే విజయవాడ, గుంటూరు షోరూమ్‌లో జారీచేయబడిన కూపన్‌లన్నీ కలిపి ప్రతి మరుసటిరోజు విజయవాడ మంగళ్‌దీప్ లో డ్రా తీయబడును!

మంగళ్‌దీప్
ఏలూరురోడ్, విజయవాడ-2

మంగళ్‌దీప్
అరండల్‌పేట, గుంటూరు-2

PRAGATHI

devar

శుభాకాంక్షలు !

మా పాఠకులు, రచయిత(త్రు)లు, ఏజంట్లు, ప్రకటనకర్తలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు.

—సం.

కన్నీ రాగదేమో

ప్రియతమ నాయకురాలు నిరుపేదల పెన్నిధి అయిన శ్రీమతి ఇందిరాగాంధి ముఖ చిత్రం ప్రచురించి మమ్మల్ని సంతృప్తి . . వారు ముఖ చిత్రం చూడగానే కన్నీరాగదేమో ఎవ్వరికైనా ? ఎందుకంటే ఇక మనకు ఆమెలేదు ఎమ్మైనా సందర్భోచితంగా ముఖ చిత్రం వేసినందుకు కృతజ్ఞతలు

ఎస్ కె మున్ని తాడేపల్లిగూడెం

ముఖ చిత్రం

అనూరాధ ముఖ చిత్రం చాలా అందంగా ఉంది సీరియల్స్ ఆసక్తికరంగా సాగుతున్నాయి

రావెళ్ల జ్ఞాన ప్రశూనాంబ బలిజేపల్లి

కనువిప్పు

మా అభిమాన నటి జయప్రద ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్ర పత్రిక మమ్మల్నెంతగానో ఆకర్షించినది మౌనరాగం కధ బావుంది అనవసరముగా ప్రతి దానికి భర్తలను అనుమానించే భార్యలకు ఈ కధ కనువిప్పు కల్గిస్తుందని ఆశిస్తున్నాను

ఎస్ హెచ్ ఎన్ సాగర్ తెనాలి

స్థాయి


మీ సెక్స్ సందేహాలకి సమాధానాలు శీర్షిక మీ పత్రిక స్థాయిని దిగజార్చేసేదిగా ఉంది

పి జగన్నాధరావు విశాఖ పట్టణం

కవితాశ్రు తర్పణ

భీకరమ్మైన తుఫాను ఆర్పింది
సముద్రపు టొడ్డునున్న జ్యోతిని
కనులులేని తూటాలు హృదయంలేని తుపాకులు
తమ విధులను నిర్వర్తించాయి
ఇదేమి న్యాయం
తన కంటినే పొడచింది
కాపాడే కనురెప్ప
నమ్మశక్యం కానిది
పెద్ద పులిని కొట్టాయి
పొంచి వున్న గుంటనక్కలు
ఇది ప్రియదర్శిని హత్యకాదు
ప్రియమ్మైన భారతమాత హత్య
ఎప్పుడూ ఆగని అలలలా
తిరుగుతూ వుంటుంది అమ్మ ఆత్మ

ఎం రాజశేఖర్ టి బి డామ్



అమృత హస్తం

హస్తం చాచి
పైకెత్తితే అది
అభయ హస్తం
చేతిని బోర్లించి
పైకి చూపితే అది
భస్మాసుర హస్తం
అయిదు వేళ్ళు
ఎడంగా ఉంచి
ముందుకు చూపితే
అది
అమ్మ హస్తం!
వెన్ను తట్టి
ధైర్యం చెప్పే
అమృత హస్తం!

డాక్టర్ కె రామమోహన్‌రావు
హైదరాబాదు

గమనిక

14 12 84 సంచికలోని అంటార్కిటికా అద్భుతాలు వ్యాసంలో 27వ పేజీలోని రెండవ మూడవ కాలమ్‌లలో పడిన బొమ్మలు తారమారైనవి పాఠకులు గమనించకోరుతున్నాము —సం

(8 వపేజీ చూడండి)

ధృవతార

ఒకరు జీవితంలో
ఏ రంగంలో నైనా
దిగినప్పుడుగాక
ఎదిగి నప్పుడు
చూడాలి! చెప్పాలి!
తద్ భిన్నంగా
ఆధ్యాత్మిక రంగాకాశాన
అద్వితీయంగా నాటికి నేటికీ
వెలుగొందుచున్న
యేసుక్రీస్తు జన్మ దినం
క్రిస్మమస్ పండుగను మనం
నేడు జరుపుకుంటున్నాం!

—కోట పాల్‌దేవరాజు

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 19872)
శుక్రవారం 21 12 84
శ్రీ రక్తాక్షినామ సం మార్గశిర బ చతుర్దశి

సంపుటము 77 సంచిక 16

సంపాదకుడు
శివలంక రాధాకృష్ణ

విడిప్రతి వెల	రు	2-00
ఆరు మాసాల చందా	రు	55-90
పోస్టులో ఏడాది చందా	రు	111-80

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం విజయవాడ 520 003

విషయానుక్రమణిక

ఇప్పుడు... మీ చర్మ సమస్యలను కడిగి పారవెయ్యండి...
మీ చర్మానికి శుభ్రమైన, ఆరోగ్యవంతమైన నిగనిగ ఇవ్వండి.



Godrej నిమిన్

శుద్ధమైన వేపనూనె యొక్క సహజ సద్గుణాలు కలిగినది.



నీమ్ మర్గోసా అన్న పేర్లతో పిలువబడే వేపచెట్టు చర్మ సంబంధ సమస్యలకై మానవజాతికి ప్రకృతి ప్రసాదించిన వరాలలో ఒకటి. వేపనూనెను క్రమం తప్పకుండా వాడితే, అది మీ చర్మం నునుపుగా తేటగా ఉండడానికి తోడ్పడుతుంది

గోద్రెజ్ శుద్ధమైన వేపనూనెను చేర్చి రూపొందించిన సబ్బు నిమిన్ — మీ చర్మ సమస్యలను కడిగి పారవేసే లగ్జరీ టాయిలెట్ సోపు ఈ గోద్రెజ్ నిమిన్ మరింతకాలం మన్నుతుంది ఎందుకంటే ఇది ఇతర కొన్ని మర్గోసా సబ్బులవలె మెత్తబడిపోదు

నిమిన్ – మీ అంత శ్రద్ధగా మీ చర్మాన్ని కాపాడే సబ్బు.

CHAITRA B G 230 TEL

పవిత్రులూ-అపవిత్రులూ

భారత జాతీయోద్యమం నిజానికి హైందవ జాతీయోద్యమమేనన్న వ్యాఖ్య చాలా కాలంగా వినపడుతూ ఉన్నదే ఈ ఉద్యమంలో పాలుగొన్న వారు ప్రాచీన బారతీయ సంస్కృతి చేత ఉత్తేజితులయ్యారన్నమాట లోక సామాన్యం తమ పూర్వీకుల సంస్కృతిలోని లోపాలని సరి దిద్దుకుని కొత్త సమాజాన్ని నిర్మించుకుందామనుకున్నవారిలో బారత దేశం స్వాతంత్ర్యాన్ని కోరినవారు మొదటి వారు కాదు ఈ దేశంలో కనీసం రెండు వేల నాలుగు వందల సంవత్సరాల కిందనే పెద్ద సంఘ సంస్కరణ ఉద్యమం ఒకటి బయలుదేరి ప్రపంచ వ్యాప్తి చెందింది బుద్ధ బగవానుడి తరువాత ఇక్కడ ఎన్నో సంస్కరణ ఉద్యమాలు బయలుదేరాయి సంస్కర్తలలో ఆధునికులు ఎందరో ఉన్నారు వారిలో గాంధీగారు అద్వితీయులు

గాంధీమహాత్ముడి నాయకత్వం కింద కాంగ్రెసు వారు మహమ్మదీయులూ హైందవుల మద్య సమయిక్యత విషయంలో హరిజనోద్ధరణ విషయంలో ఇతరుల కన్నా ఎక్కువ శ్రద్ధ వహించారంటే అతిశయోక్తి కాదు గాందీగారు రాజకీయ నాయకుడూ సంఘ సంస్కర్తా కార్మిక నాయకుడూ ప్రవక్తా కూడా! ఆయన వాస్తవానికి చాలా ఆధునిక బావాలు కలవాడు ఆయన వేషం పరిబాష మాత్రం ఒక విధంగా ఉండేవి అంతే

పండిత జవహర్‌లాల్ నెహ్రూని గాందీగారు తమ వారసులు గా నియమించారు చింతామణి దేశ్‌ముఖ్ ఒకసారి అన్నారు సిద్ధాంతాల ప్రకారం పండిత నెహ్రూ ఒక ఫేబియన్ సోషలిస్టు కాని మార్పుని వ్యతిరేకించే భావాల ప్రభావం ఆయన మీద చాలా ఎక్కువగా ఉండేది ఈ మాటలలో చాలా నిజం ఉందనిపిస్తుంది పండిత నెహ్రూ తమ తోటి కాంగ్రెసు నాయకులయిన సర్దార్ పటేల్ ఆచార్య కృపలానీ బాబూ రాజేంద్రప్రసాద్ కన్నా ఎక్కువ వామపక్షవాది కారు కాని అలాంటి ప్రచారం జరిగిపోయింది అలాగే ఆయన ఇతరుల కన్నా చెప్పుకోతగిన లౌకికవాది కారు కాని ఆయనకి ఆ పేరు వచ్చింది

కాంగ్రెసు పార్టీ రాజకీయాలలో పండిత నెహ్రూ వామపక్షులుగా పిలువబడే వారిని తమ ప్రయోజనాల కోసం చక్కగా వాడుకునేవారు మహమ్మదీయులని కూడా ఆయన తమ ప్రయోజనాల కోసం బాగా వాడుకోగలిగారు శ్రీ నెహ్రూ విప్లవ వాదిలాగ మాట్లాడుతారు నిదానంగా ప్రవర్తిస్తారు ఆయన అతి గడసరి రాజకీయవాది అని ఒక విదేశీ వ్యాఖ్యాత ఒకసారి అన్నారు

అందుచేతనే కావచ్చు పండిత నెహ్రూ రాజకీయాధికారానికి తిరుగులేని రోజులలో ఆయన సోషలిస్టులకీ సనాతన వాదులకీ సంస్కరణలని కోరే వారికీ కూడా దూరమయ్యారు కమ్యూనిస్టులూ మహమ్మదీయ మతానికి అపాయం కలుగుతుందేమోనని భయపడేవారూ లౌకిక విధానాన్ని అవలంబించే బాధ్యత హైందవుల మీద మాత్రమే ఉంటుందన్నట్లు మాట్లాడేవారూ ఆయనకి దగ్గర అయ్యారు (ఇక్కడ ఇంకొక సంగతిని గురించి కూడా చెప్పాలి పండిత నెహ్రూ శాస్త్రోక్తంగా చిన్నప్పుడే ఒడుగు చేసుకున్నారు ఆయన కులానికి చెందిన ఆవిడనే పెళ్ళి చేసుకున్నారు పండిత అన్న బ్రాహ్మణ బిరుదునే ధరించారు గాంధీ టోపీ షెర్వానీ పయిజమాలనే వేసుకునేవారు కాని ఆయన ఆధునిక పాశ్చాత్య పద్ధతులని స్వీకరించిన వారుగా పరిగణించబడేవారు ఏ విధంగానూ ఎవరికీ ఆధునిక భావాలలో తీసిపోని వారు తిరోగమన వాదులుగా లెక్కించబడేవారు భారత దేశం యొక్క గతం మీద గౌరవం లేని వారు ఎందరో ఇటువంటి అపోహకి లోనయి పండిత నెహ్రూని బలపరచి ఆయనని వ్యతిరేకించేవారిని విమర్శించేవారు)

మహమ్మదీయుల వోటుల కోసం పండిత నెహ్రూ చేసిన ప్రయత్నాల వలననే కావచ్చు ఆయన ప్రాచీన బారతీయ సంస్కృతి పట్ల విశ్వాసం కలవారికి కొందరిలో తీవ్రమయిన అసంతృప్తిని కలిగించారు కాంగ్రెసులో తమతో పోటీ పడగలిగిన వారి పలుకుబడిని తగ్గించటానికే కావచ్చు ఆయన కమ్యూనిస్టులని బాగా వాడుకుని ఆ రాజకీయ పక్షం మీద గాడాబిమానాలు కలవారిలో వ్యద కలిగించారు

శ్రీమతి ఇందిరా గాదీ కూడా తమ తండ్రి పద్ధతులనే అనసరించి తాము అభ్యుదయవాది అయితే తమని వ్యతిరేకించే వారు ప్రగతి నిరోధకులు అన్న ప్రచారం బాగా చేసుకున్నారు ఇతరులచేత చేయించారు

ఆమెని పాత కాంగ్రెసు వారూ బారతీయ జనతా పార్టీ వారూ సోషలిస్టులూ విమర్శించటానికి ప్రదాన కారణాలు పయిన చెప్పినవే అనిపిస్తుంది


విమర్శలు చేసే హక్కు అందరికీ ఉంటుంది కాని నేటి కాంగ్రెసు (ఐ)తో రాజకీయాధికారం కోసం పోటీ పడే వారు ఆ రకం పద్ధతులనే అనుసరిస్తూ తాము ఉత్తములమని చాటుకుంటే అంత గొప్పగా ఉండదు!

కొన్ని ఉదాహరణలు


● ప్రస్తుతం కాంగ్రెసు (ఐ)ని ఓడించటానికి వివిధ రాజకీయపక్షాలవారు కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు కుదుర్చుకోవటానికి వెనుకాడటం లేదు

● తాము హిందువులము కామని తమ మతం ఇస్లాముకే దగ్గిరదనీ సిక్కులకి ఖలిస్తాన్ కావాలని ప్రచారం చేసే అకాలీలతో బారతీయ జనతా పార్టీ

ప్రఖ్యాత సినీ నటుడు హీరో కృష్ణ కాంగ్రెస్ (ఐ)లో క్రియాశీలక సభ్యుడుగా రాజకీయరంగ ప్రవేశం చేశారు ఇటీవల ఆయన కొత్త ఢిల్లీలో ప్రదానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీని కలుసుకుని తాము సమర్పించిన 'అమరజీవి ఇందిరమ్మ చరిత' బుర్ర కథ కాసెట్‌ని అందజేస్తున్న దృశ్యం.



న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

నెహ్రూల ముందు చూపు!

శ్రీమతి ఇందిరాగాంధీకి ఆమె తండ్రికి చాలా తేడా ఉంది ఆ తేడా ఎంతటిదంటే ఒక్కో సారి ఆమె నెహ్రూ కూతురు అంటే నమ్మ శక్యం కానంతది! ఆమె తండ్రికన్నా కూడా భారతీయ రాజకీయాల్లో సానబట్టిన పదునైన వజ్రం వంటిది రెండవ ప్రపంచ యుద్ధానంతరం నాకు నా తరం వారికి నెహ్రూ కుటుంబాలలో జవహర్‌లాల్ నెహ్రూ మాత్రమే తెలుసు ఏ విషయం మనల్ని ఆయనకంత చేరువ చేసిందీ స్వాతంత్ర్యం వచ్చిన దశాబ్దానికి మనలో చాలామంది ఆయన నుంచి ఏ విధంగా దూర మయిందీ తలచుకొంటే నాకు ఆశ్చర్యం కలుగుతుంది అధికారం శ్రీమతి గాంధీని ఎలాగైతే మార్చి వేసిందో నెహ్రూనీ అలాగే మార్చివేసింది కానీ నెహ్రూ విషయంలో మరీ ఆయనసలు ఆనాటి నెహ్రూనేనా అనేంతగా మార్చివేసింది

మనలో చాలామందికి నెహ్రూ అను రాసిన పుస్తకాలద్వారా ముఖ్యంగా పాఠకుని మనసులో గొప్ప ముద్ర వేసిన ఆయన స్వీయ చరిత్రద్వారా తెలుసు ఆయన స్వీయచరిత్ర స్కూలు పరీక్షలలో నాకు బహుమతిగా వచ్చింది దానిని నేను మొదటినుంచి చివర వరకు మూడు రోజులలో చదివేశాను వాసవానికి అది ఒక రాజకీయ స్వీయచరిత్ర అయితే కొన్ని ఇతర విషయాలు లేకపోలేదు ఈ పుస్తకం ఒక కవో లేదా రచయితో లేక చిత్రకారుడో రాసినట్లు ఉంటుంది ఆయన నిజంగా అద్భుతమైన ఆదర్శవాది ఆయనలోని ఈ గుణ [illegible] కో చాలా మందిని ఆయనవైపుకు ఆకర్షితుల [illegible]డ

ఇతరుల నుంచి విడిపోయినవారు విప్లవవాదు లవుతారు తమనుంచి తామే విడిపోయిన వారు కవులవుతారు నెహ్రూ ప్రతి ఒక్కరితో ప్రతి విషయంలో ఆఖరికి తన తండ్రితో మహాత్మా గాంధీతో తన భార్య కమలతో భారత దేశంతో సంఘర్షించేవాడు ఆనాడు దేశభక్తిపూరితమైన కవిత్వంతో నిండిన మేమంతా ఆదర్శవాదులమే అప్పుడు నెహ్రూ ఒక విప్లవవాదిగా కవిగా తలంచ బడటం వల్ల ఆయన అన్నా ఆయన ప్రభుత్వం అన్నా మాకు భ్రాంతి తొలగిపోవడం ప్రారంభించింది

నేను నిజంగా ఇటీవల నాకు అంతగా అభి మానులు కాని సోవియెట్ సహకారంతో నిర్మించ బడిన నెహ్రూ చిత్రాన్ని చూసి ఉండేవాడిని కాను కానీ ఆ రోజు వేరే ఎక్కడికి పోవలసిన పని లేనందువల్ల యిష్టంలేకపోయినా టి వీ లో చూశాను ఆ చిత్రం దర్శకులలో శ్యాంబెనెగల్ ఒకరు అవడం నిజానికి ఆ చిత్రానికి ఒక ఆకర్షణ నెహ్రూ మీద లేక మరెవరి మీదనైనా నేను చూసిన డాక్యుమెంటరీలలో అది అత్యుత్తమమైనదని చెప్పడానికి నేను సందేహించను వాస్తవంగా అటెన్‌బరో గాంధీ చిత్రానికి దీనికీ పోలిక లేకపోయినప్పటికీ గాంధీ చిత్రం కన్నా ఇది బాగుంది

అయితే దీనిలో రంపత్తర సన్నివేశాలైన జైలు ఇనుప ఊచలగుండా వర్షపు నీరు కారడం ఆల్మోరా లోయ నుంచి పొగమంచు రావటం నెహ్రూ ఆయన నవ వధువు కమల తెర మీదికి వచ్చినప్పుడు సితార్‌పై జే జయవంతి సంగీతం వినిపించడం మూడు రంగుల జాతీయజెండా నెమ్మదిగా పైకి వెళ్తూ బ్రిటీష్ వారి యునియన్ జాక్ కిందికి దిగటం కెమేరా చూపుతున్నప్పుడు సాహిత్య సంపన్నమైన భీమ్‌సేన్ జోషి పాట వంటి ఘట్టాలకు బాధ్యులు రష్యన్లా లేక శ్యాం బెనగళా అన్నది నాకు తెలీదు డాక్యుమెంటరీ స్వీయ చరిత్ర చెపుతున్నట్లే ఉంది ఇందులో కథ అంటూ ఉంటే అది నెహ్రూ చెపుతున్నట్లే ఉంది అది నెహ్రూ కంఠం కాకపోయినా సయ్యద్ జాఫ్రీదైనా అతని కంఠం నెహ్రూ కంఠంలాగానే ఉంది మధ్య మధ్యలో ఆయన వ్యాఖ్యాతలా కని పిస్తాడు చిత్రంలో అన్నిటికన్నా అత్యున్నతమైనది సంగీతం సరైన సమయంలో సరైన రాగం సరైన వాయిద్యాలు కమలా నెహ్రూ మరణించినప్పుడు సారంగి దండి సత్యాగ్రహ సమయంలో తబలా అత్యద్భుతంగా ఉన్నాయి

హిందూ రూసీ భాయి భాయి నినాదాన్ని ఎక్కువ మోతాదులో లేకుండా తమంతట తామే రష్యన్లు వెనుకకు నెట్టారు కలకత్తాలో కృశ్చేవ్ ఉన్న సంఘటన నెహ్రూ మాస్కోలో ఉన్న ఘటనల్లో హోచిమిన్‌తో సుదీర్ఘమైన సన్నివేశానికి సంబం ధించిన దృశ్యాలు ఈ చిత్రంలో ఉన్నాయి ఇందులో చైనా వారు కూడా ఉన్నారు కానీ రష్యన్లకి పేరు వచ్చేదిగానే ఉంది వాస్తవాలను కొన్న కొన్ని సన్ని వేశాలు మాత్రమే నేను చెప్పగలను మౌలికంగా ఇది

వారూ జనతా పార్టీవారూ ఏదో ఒక విధంగా సంబంధాలు పెంచుకోవటానికి సందేహించటం లేదు

• బొంబాయిలో దక్షిణ భారత దేశం నుంచి వచ్చి ఉన్నవారు వెళ్ళిపోవాలని వారిని హింసించిన శివసేనతో బా జ పా పొత్తు కుదుర్చుకుంటోంది

• కాశ్మీరులో పాకిస్తాన్ నుంచి వచ్చిన వారికి ప్రత్యేకమయిన సదుపాయాలు కల్పిస్తామని అన్నందుకు విమర్శకి గురి అయినవారూ కొంత కాలంపాటు బ్రిటన్ పౌరసత్వాన్ని పుచ్చుకున్నవారూ అయిన డాక్టర్ ఫరూక్ అబ్దుల్లాతో కలిసి రాజకీయ ప్రచారానికి పూనుకున్నారు భారతీయ జనతాపార్టీ వారు

• అవినీతికి మారు పేరుగా వర్ణించబడిన శ్రీ అంతులేతో చేతులు కలపటానికి సిద్ధం అని జనతా పార్టీ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ ప్రకటించారు ఆయనే అకాలీలు జాతి వ్యతిరేకులు కారు అన్నారు

• 1979లో జనతా ప్రభుత్వం పతనం కావటానికి ప్రధాన కారకులయిన శ్రీ చరణ్‌సింగ్‌తో మళ్ళీ ఒప్పందం కుదుర్చుకున్నారు భారతీయ జనతాపార్టీ వారు

• ఆగస్టులో శ్రీ రామారావుని అక్రమంగా తొలగించారు అప్పుడు ఆయన తిరిగి ముఖ్యమంత్రి కావటానికి చెలరేగిన ఉద్యమంలో ప్రధాన పాత్ర వహించిన వారు భారతీయ జనతాపార్టీవారే అయితే వీరు కాంగ్రెసు (ఐ) అదుపులో ఉన్న జిల్లా పరిషత్ అధ్యక్షులని పడగొట్టటానికి మాత్రం తమ సహ కారాన్ని అందజేశారు తమ విధానాన్ని సమర్థించు కున్నారు

• శ్రీమతి ఇందిరా గాంధీకి అధికారం సంపాదించు కోవటం తప్ప వేరే లక్ష్యం లేదని అనేవారు కాంగ్రెసు (ఐ)కి అధికారం రాకుండా చూడటం తప్ప వేరే ధ్యేయం లేదు కొన్ని ప్రతి పక్షాల నాయకులకి అనిపిస్తూ ఉంటుంది

రాజకీయాలలో అధికారం సంపాదించుకోవటమే ముఖ్యం అంటారు కొందరు (కొందరు కాదు ఎందరో అనాలేమో!) ఇదే ముఖ్యం అయితే కొందరి కంటే మరి కొందరు అపవిత్రులు ఎలాగ కాగలరు?

—సూరి

న్యూఢిల్లీ లేఖ...

కత్తిరిచడం అతికించడంతో కూడుకున్న పని అయితే చెప్పుకోదగిన కళాత్మక కవితా విలువలతో అద్దబడినది

మనకు నచ్చినా నచ్చకపోయినా దాదాపు 50 సంవత్సరాలపాటు ఈ దేశం నెహ్రూల ఆదీనంలో ఉంది ఎక్కడైనా ఏ కుటుంబంలో అయినా ఇది ఎక్కువే అని మీరు చెప్పగలరు ఇలా ఎందుకు జరిగిందో మనం చూడాలి దేశం కోసం అంత త్యాగం చేశారా? చేసి ఉండవచ్చు కానీ నాకు తెలిసినంత వరకు ఇంతకన్నా ఎక్కువ త్యాగం చేసిన కుటుంబాలు ఉన్నాయి నెహ్రూలకంటే కూడా బోసులు చాలా త్యాగం చేశారు కానీ ఇప్పుడు వాళ్లెక్కడ ఉన్నారు? నెహ్రూ సుబాష్ చంద్రబోసు మద్యనున్న విచిత్రమైన అనుబంధం ఈ చిత్రంలో 15 నిమిషాలు చూపించబడింది ఆ మొత్తం అంతా కూడా నెహ్రూ తన స్వంత తమ్ముడితో అనురాగంతో మాట్లాడినట్లు చూపబడింది మహాత్మాగాంధీ ఏమీ తక్కువ బాదలు పడలేదు ఆయన తండ్రి ఒక రాష్ట్రానికి దివాన్‌గా ఉండేవారు మోతీలాల్ పదవి కన్నా ఇది ఎక్కువ అని మీరు చెప్పగలరు కానీ ఆయన కొడుకులు ఆ కొడుకులకు కొడుకులు కూతుళ్ళు ఆ పని చేయలేకపోయారు ఎక్కడి వరకూ వెళ్లాలీ ఎక్కడ ఆగాలీ అన్న రహస్యం ఒక్క నెహ్రూలకు మాత్రమే తెలుసు మోతీలాల్ తన ప్రాక్టీసు వదిలిపెట్టేసినప్పుడు ఆయనేం దివాళా తీసెయ్యలేదు ఆ కుటుంబంలోని జవహర్‌లాల్ నెహ్రూ తదితరులు ఇతరులపై ఆదారపడకుండా ఎం కావాలంటే అది చేయడానికి కావలసినంత డబ్బు ఉంది అమెరికా నుంచి రాగానే విప్లవ వాది జయ ప్రకాష్ సహితం జి గి బిర్లా వద్ద కార్యదర్శిగా కొద్ది కాలం ఉద్యోగం చేశాడు అయితే నెహ్రూ మాత్రం ఎప్పుడూ ఎవరినీ ఏమీ అడిగినట్లు ఎక్కడా పేర్కొనలేదు ధనవంతుడైన తండ్రికి ఒకే ఒక్క కొడుకుగా కేంబ్రిడ్జ్ హారో విశ్వ విద్యాలయాల్లో సంపన్నులైన వారి పుత్రులతో కలసి మెలసి మెలగిన నెహ్రూ జైలులో సహితం రాజరికపు రీవితోనే ఉన్నాడు ఆ విదమైన గౌరవాలు బారత దేశంలో చాలా కాలంపాటు సాగిపోతాయి శ్రీమతి గాందీ చనిపోయినప్పుడు ఆనాటి అల్హాబాదు తీర్పు అనంతరం ఆమె రాజ్యాంగాన్ని ధ్వంసం చేసినప్పటికంటే సామాన్యుడి దృష్టిలో తటస్థ దేశాల కామన్‌వెల్త్ దేశాల సభలకి ఆమె అద్యక్షత వహించిన విషయానికి మరింత ఎక్కువగా ప్రాముఖ్యం వచ్చింది

మరొక విషయమేమంటే వాస్తవానికి నెహ్రూ విప్లవవాది కాదు అనేక మందితో ఆయన విబేదించి నప్పటికీ తన రాజకీయ జీవితంలో ఎవరికీ వ్యతిరేకిగా తిరుగుబాటుచేయలేదు బ్రిటన్‌కు వ్యతిరేకంగా ఆయన తిరుగుబాటుచేశాడు కానీ మనసుల్లో ఆయన ఇంగ్లీషు వాడే గాందీనీ పెద్దగా నెహ్రూ ఖాతరు చేయలేదు అయితే గాందీ కాంగ్రెసుకు నిజమైన నాయకుడుగా ఉన్నందువల్ల ఆయనతో సర్దుకుపోయాడు నెహ్రూ సోషలిస్టే అయితే అది కారం ఉన్న ప్రజాబిమానం కాంగ్రెసుని నెహ్రూ విడిచి పెట్టి సోషలిస్టులతో కలవలేదు అదికారం విషయంలో నెహ్రూలకు ముందు చూపు ఉంది దాన్ని ఎలా కాపాడుకోవాలో తెలియడమే కాదు ఎలా ఉపయోగించుకోవాలో కూడా వారికి తెలుసు అది కారం కూడా ఒక రకమైన కవిత్వంలాంటిది ఆ దృష్ట్యా నెహ్రూ కూడా ఒక కవే □

'ప్రియ దర్శినీ!'

జవహర్ హృదయాన విచ్చుకొన్న ఎర్ర గులాబీ!
జనావళి కన్నుల్లో వెల్లివిరిసిన దివ్య జాబిలి!
నీ జ్ఞాన సుగంధ పరిమళాలు
నీ ప్రతిభా వెలుగు కిరణాలు
ఎల్లవేళల కన్నుల నిలిచేనని
భ్రమసిన ఆశాజీవులను
చీకటి కుహరాల కెరచేసి
కన్నీటి కెరటాల పాల్జేసి
మానవత్వం మంట కలిపిన
మతోన్మాదుల ముష్కర చర్యకు
బలైపోయిన మృదు హృదయినీ!
కార్పణ్యాలకు వెలియై
జాతినేత చూపిన బాటనే
శాంతి దూతవై ఎగసిపోతివా
మానవతకు పునాదివై
జాతిపిత కలగన్న గమ్యానికే
కాంతిరేఖవై దూసుకుపోతివా
చీకటి బ్రతుకుల మార్గదర్శినీ!
దిగంతాలకు వ్యాపించిన కీర్తి
రాబోవు తరాలకు కలికి తురాయిగా
విరాజిల్ల గలదనే నమ్మికతో జీవిస్తూ
కలకాలం నీ అమృతహస్తం
వెన్నంటి నిలిచేనని ఆశతో ఊపిరి తీస్తూ
తప్త హృదయాలతో అర్పిస్తున్నాము
ఇందిరా ప్రియదర్శినీ!
నీ కిదే మా కన్నీటి సుమాంజలి!!

సుమ్మ (మచిలీపట్నం)

ఉత్తరాలు .

(4 వపేజీ తరువాయి)

మానవత

సీ అలు పెఱుంగక దేశ ఆశయ బీజాల
నీమంబుతో నీరు నెనరు వోసి
క్రమవృద్ధి గాంచగా కార్యక్రమాలతో
పూట పూటకు చాల ప్రోది చేసి
బరువుగా సాగెడి బడుగు సంసారాలు
చిగురింప చైతన్య చేవ నింపి
అట్టడుగు వర్గాలు ఆనంద మందగా
తల్లిగా వారి హితంబు గోరి
గీ ఎంత శ్రమ నొంది పెంచితో ఈ లతాంగి
విరియ బూచెను వింశతి విరుల నేడు
ఎటుల విడిపోతివో గాని ఇందిరమ్మ
మరువ రానిది నీ సేవ మానవతకు

ఎన్ సి రామ సుబ్బారెడ్డి, కడప.

ప్రియదర్శిని

చరిత్ర గొంతులో
పొడిచిన ఖడ్గం
అశని పాతమై
అణువు బాంబుల
ఫెళ ఫెళ తో
రేపిన తుఫానులో
వెలుగుతూ వెలుగుతూ
ఆరిన దీపం
మానవులు
దానవులుగా
మారిన కురు క్షేత్రంలో
మానవత్వం కొరకు
పోరాడి మరణించి
జదా మరణాలనే
జయించిన యోధ
గుండె పగిలిన
ఆకాశంలోంచి
కారిన కన్నీరు
కుంభవృష్టిలో
క్షణికం తలవాల్చిన
హిమగిరి శిఖరం
రాం రహీమ్
నానక్ ఏసులు
కబీర్ మీరా
తులసీ దాసులు
నాటిన
స్నేహ లతా కుంజంలో
పూసిన పుష్పఫలం
ప్రియ దర్శిని

ఏల్చూరి విజయ రాఘవరావు బొంబాయి

కవితా శ్రుతర్పణ

స్వర్గీయ ఇందిరా ప్రియదర్శిని గాంధీకి సమర్పించిన కవితాశ్రుతర్పణలో శ్రీ గాదిరాజు మధుసూదనరాజుగారి హంస కవిత వాస్తవికతను గూర్చి చాలా చక్కగా వివరించింది

– వి జయరామిరెడ్డి కర్నూలు


బాగుంది

16–11–84 సంచికలో స్వర్గీయ శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని గాంది జీవితంలో కొన్ని ఘట్టాలు ప్రచురించినందుకు థాంక్స్ !

పక్కింటి కద బాగుంది !

వి గోపాల కృష్ణ పెనుగొండ □

మంచి వెలుతురు గుర్తించారు!
మారిపోండి హెచ్ఎమ్‌టీకి.



హెచ్ఎమ్‌టీతో నాణ్యత వెలుగుతూ వస్తుంది
ఎందుకంటే, హెచ్ఎమ్‌టీలో మీరనుకున్న దానికంటే ఎన్నో అంచెలు ముందుగానే
నాణ్యతా నియంత్రణ మొదలవుతుంది
అందుకే, ఈ లాంపుల తయారీలో వాడే విడి భాగాలన్నిటినీ హెచ్ఎమ్‌టీయే
స్వయంగా తయారు చేసుకుంటుంది
అంతేకాదు, ఈ లాంపుల్ని తయారుచేసే యంత్రాలను కూడా తానే తయారుచేసుకుంటుంది
సహజంగానే హెచ్ఎమ్‌టీ నాణ్యతలో ఆ ఆధిక్యత కనిపిస్తుంది
75 కఠిన పరీక్షల మూలంగా, అత్యుత్తమమైనవి మాత్రమే నెగ్గి బయట
పడగలవని నమ్మకం కుదురుతుంది
కనుక హెచ్ఎమ్‌టీ పేరుకోసం గుర్తుగా చూసుకోండి అదొక్కటీ తనిఖీ
చేసుకున్నారంటే అన్ని తనిఖీలూ చేసుకున్నట్టే!
హెచ్ఎమ్‌టి బల్బులు, ఫ్లూరసెంట్ ట్యూబులు

hmt Lamps

మీ జీవితంలో వెలుగు.

Sista s/HMT/77/84 Tel

సీరియల్ ప్రారంభం!



ఆరె పద్మజా చౌదరి

చక్కని సంగీతాన్ని వినిపిస్తున్న కాలింగ్‌బెల్ ఆగకుండా మ్రోగుతూనే వుంది.

వంటింట్లోనుండీ యిడ్లీలు డిష్‌లో పెట్టుకుని డైనింగ్ హాల్లోకి వస్తున్న ప్రభావతమ్మ "ఒరేయ్ రామూ! ఎవరో వచ్చారు చూడరా" అంది.

రాధ పడగ్గది వూడుస్తున్న రాము చీపురు అక్కడే పడేసి హడావుడిగా వరండాలోకి పరుగెత్తాడు.

'ఈ రోజు యేం టిఫినమ్మా? తల టవల్‌తో తుడుచుకుంటూ తన గదినుండీ వస్తున్న కృష్ణ చైతన్య అడిగాడు

అమ్మ యింకేమి టిపిన్ చేస్తుందన్నయ్యా బహుశా యిడ్లీ అవ్వాలి అంది రాధ డిష్‌మీద మూత తీస్తూ

మరేం చెయ్యను? తొమ్మిదిన్నరకు టిపిన్ బోజనమూ రెండూ పూర్తి చెయ్యాలంటే ప్రబావతమ్మ మాట పూరి కాకుండానే రామూ వెళ్లినంత హడావుడిగా పరుగెత్తుకుంటూ వచ్చాడు

అమ్మగారూ మీకు టెలిగ్రాం వచ్చింది నేను సంతకం పెడ్తానంటే ఒప్పుకోవడం లేదు టెలిగ్రాం చేతికందించాడు

టెలిగ్రాం మాట వింటూనే కలవర పడింది ప్రబావతమ్మ

నాకు టెలిగ్రాం యెమిటి? కృష్ణా కొంచెం చూడరా

నేను చూస్తానుగానీ ముందు నువ్వెళ్ళి సంతకం చేసిరా

ఆమె భయపడుతూనే వెళ్ళి ఆ పని చేసి వచ్చింది

ఎక్కడి నుంచోయ్ ఆ టెలిగ్రాం రామస్వామిగారు బద్ధకంగా లేచి వస్తూ అడిగారు

ఆయన అడిగిన దానికి బదులివ్వకుండా ప్రభాత యెవరమ్మ? అన్నాడు

ఇంకెవరూ మీ అమ్మ

ఆయన జోక్‌కు యెవ్వరూ నవ్వలేదు

రాజ్యలక్ష్మి సీరియస్ – ప్రభాత అని వుంది

ఆ పేరు ఆమెను ఎక్కడికో లాక్కు వెళ్ళింది జవాబేమీ యివ్వకుండా స్థాణువులా నిలబడింది

రామస్వామిగారికి రాజ్యలక్ష్మి యెవ్వరో రెండు క్షణాలు ఆలస్యంగా తట్టింది కొడుకు చేతిలోనుండీ టెలిగ్రాం అందుకుని చూశారు మోదుకూరు నుండి వచ్చిందీ టెలిగ్రాం అయితే మీ అక్క కూతురు అక్కడ వుందన్నమాట అన్నారు సాలోచనగా





మౌన విపంచి

తండ్రిమాట వింటూనే అలర్ట్ అయ్యాడు కృష్ణ చైతన్య

ఎవరూ? రాజ్యం అక్కయ్యా? అన్నాడు రాదకు యీ రాజ్యం అక్కయ్యెవరో తెలియలేదు మౌనంగా బ్రేక్‌ఫాస్ట్ పూర్తి చేస్తోంది

ప్రబావతమ్మ కుర్చీ లాక్కుని కూర్చుంది రెండు నిమిషాలు గడిచాక నేను వెళ్ళి దాన్ని చూచి వస్తాను అంది

వద్దు అన్నమాట వినాల్సి వస్తుందేమోనని భర్త ముఖంలోకి చూడకుండా తల వంచుకుందామె జవాబివ్వబోయి మిన్నకున్నారాయన

అలాగే వెళ్ళిరామ్మా ఇంట్లో పనులు యెప్పుడూ వుండెవేను అతనికి తెలుసు తండ్రి అయిష్టానికి కారణం యింటి పనులు కావని

మీరేమంటారు? అని ప్రశ్నించాయి ఆమె కన్నులు భర్తను

'కొడుకు నిర్ణయించాడుగా యిక నేను చెప్పేదేముంది?

తన ప్లేటులోకి యిడ్లీలు పెట్టుకుంటూ అన్నారు

చట్నీ నాన్న అందించాడు కృష్ణచైతన్య

కొడుకు ముఖంలోకి చిరు నగవుతో చూశారు చాలాసార్లు తన కన్నా పాతిక సంవత్సరాలు చిన్నవాడైన కొడుకు యిచ్చే తీర్పును ఆమోదిస్తారాయన ఏకాంతంలో వాడు నా కన్నా మానవతావాది సమర్థుడు అనుకుని గర్విస్తుంటారు

అంత వరకూ శ్రోతలా వున్న రాద అన్నయ్య నిర్ణయం తండ్రి ఆమోదం వింటూనే వులిక్కి పడింది అమ్మ యిల్లు వదిలి వెళితే ఆమె మీద యెన్ని బరువు బాధ్యతలు పడతాయో అనుబవమేను

అన్నయ్యా! అమ్మను అలా నీ యిష్ట ప్రకారం పంపడానికి ముందు నువ్వు పెళ్ళి చేసుకుని బార్యను తీసుకు రారాదూ అంది చిరాగ్గా

తనకన్నా వయసులో పది సంవత్సరాలకు పైగా చిన్నదైన చెల్లి మాటలకు అతడు నవ్వుకుంటాడేగాని కోపగించుకోడు

నాకు బార్య వస్తే నా పనులు చేసి పెడుతుంది నీక్కూడాఎందుకు చేయాలి? వుడికిస్తూ అన్నాడు

మీకాపేచీలు వద్దు ఈ యింటి పెద్ద కోడలూ చిన్న అల్లుడూ ఒకేసారి వస్తారు రామస్వామి గారు చెప్పారు

వీళ్ల సంబాషణలో యే మాత్రం పాలు పంచుకోని తల్లిని విస్మయంగా చూచింది రాద ఆమెకు తెలియదు తల్లికీ రాజ్యలక్ష్మికి మధ్యనున్న అనుబంధం ఆ రోజుల్లో రాద పసిపిల్ల రాజ్యలక్ష్మి ఆమెకు గుర్తు లేదు ఆమె ప్రస్తావన యింట్లోగానీ బంధు వర్గంలో గానీ రాదు కానీ ఆమె తోటి అనుబంధం తల్లి గుండెల్లో కలకాలం దాగి ఉంటుందని గుర్తించినవాడు కృష్ణ చైతన్య ఒక్కడే అక్కయ్యంటే అబిమానం మెండు అతనికన్నా నాలుగు సంవత్సరాలు పెద్దదైన అక్కయ్యతో కలిసి ఆడుకున్నాడు పాడుకున్నాడు ఆ అనుభూతి అతని యెదలో యిప్పటికీ పచ్చగా వుంది

నాప్‌కిన్‌తో చెయ్యి తుడుచుకుంటూ అమ్మా టిఫిన్ తిను వంట చెయ్యి పనులన్నీ ముగించుకుని సిద్ధంగా వుండు రాత్రికి బస్ యెక్కిస్తాను తల్లికి తల్చి చెప్పి తన గదిలోకి వెళ్ళిపోయాడు

నిస్త్రాణగా కూర్చున్న ప్రభావతమ్మ లేచి తన మామూలు కార్యక్రమంలో మునిగి పోయింది ఆమె తన మనస్సులో అట్టడుగు పొరల్లో నుండి పైకి పొంగి వస్తున్న ఆవేశాన్ని తాత్కాలికంగా అణచుకుని తన కర్తవ్యంలో నిమగ్నమయ్యింది

డ్రెస్ చేసుకుంటున్న కృష్ణ చైతన్య అద్దంలో నుండీ తల్లి రావడం గమనించి ఏమిటమ్మా అన్నాడు వెనక్కి తిరగకుండానే

ఆమె మాట్లాడకుండా టేబిల్ మీద చేయి ఆన్చి నిలబడింది

దువ్వెన చేతిలోకి తీసుకుంటూ చెప్పమ్మా అన్నాడు

కృష్ణా! అంది గొంతు పెగల్చుకుని

నాకు కొంత డబ్బు కావాలిరా

మొదటిసారిగా కృష్ణకు తల్లిమీద చెప్పలేని జాలికలిగింది

అతడు ఎనిమిది సంవత్సరాలుగా వుద్యోగం చేస్తున్నాడు ఏనాడు తల్లి తనను పైసా అడగలేదు ఆ అవుసరం ఆమెకు కలుగలేదు

ఇంటి ఖర్చులకు వుంచిన డబ్బు తీసికోవడం యిష్టంలేదురా నాన్నగార్ని అర్థోక్తిలో ఆపేసింది

ఎంత కావాలో చెప్పమ్మా మధ్యాహ్నం డ్రా చేసి సాయంత్రం వచ్చేటప్పుడు తెస్తాను

వెయ్యి రూపాయలు కావాలి దానికక్కడ ట్రీట్‌మెంట్ సరిగ్గా వుండి వుండదు

కృష్ణ చైతన్య చెక్ బుక్ తీసికుని బ్రీఫ్‌కేస్‌లో పెట్టుకున్నాడు

ఇంకా కూర కాలేదు

పర్వాలేదమ్మా బాంక్‌కి వెళ్ళినప్పుడే బయట బోజనం చేస్తాను అంటూ వెళ్ళిపోయాడు

ప్రభావతమ్మ ఆ రాత్రికి వంట చాలా త్వరగా ముగించింది పనికుర్రాడు రాముకు రాధకు అనేక విధాల అప్పగింతలు పెట్టింది భర్తకు పిల్లలు జాగ్రత్తని హెచ్చరించింది రాధకు తల్లి యొక్క యీ ప్రయాణం యిష్టంగా లేదు ఆమె కారు యెక్కబోయేవరకూ మూతి బిగించే వుంది మరెప్పుడైనా అయితే ప్రబావతమ్మ రాద మాటకు కట్టుబడి పోయేది ఆమె రాధ కోపాన్ని యే మాత్రం ఖాతరు చేయలేదు

జాగ్రత్త ఎడ్రెస్ యెలా కనుక్కుంటావో అన్నారు రామస్వామిగారు

వల్లెటూరు గదండి తేలిగ్గా కనుక్కో వచ్చును మీరేమీ బెంగపెట్టుకో కండి అంది

అప్పటికి కృష్ణ చైతన్య స్టీరింగ్ ముందు కూర్చుని ఐదు నిమిషా లయ్యింది అయినా తల్లి అప్పగింతలు పూర్తి కాలేదు

అమ్మా! నీ అప్పగింతలు పూర్తయ్యేసరికి బస్ బెజవాడ దాటుతుంది త్వరగా రా అన్నాడు

రెండు జతల బట్టలు పెట్టుకున్న చిన్న లెదర్‌బాగ్ పుచ్చుకుని కొడుకు ప్రక్కన కూర్చుంది

కారు సర్రున దూసుకుపోయింది

తల్లీ కొడుకుల మధ్య యేకాంతం ఆమెకు హాయిగా వుంది తన మనసులోని వేదనను నిస్సంకోచంగా కొడుకుతో చెప్పుకోవచ్చునని ఆ తల్లి ఆశ కానీ అలా యేనాడూ జరగలేదు అలాంటి బారమైన యేకాంతంలో ఆమె యెక్కువగా మౌనాన్ని శరణువేడుతుంది అయినప్పటికీ అతడు ఆమెను అర్ధం చేసుకుంటూనే వుంటాడు తనే ముందుగా ఒకటి రెండు మాటలతో ఆమెను పూరడిస్తాడు

నువ్వేమీ వర్రీ కాకమ్మా అక్కయ్యకు బాగవుతుంది

ఆ ఒక్క మాట చాలు ఆమెకు వెయ్యి యేనుగుల బలాన్నిస్తుంది

కారు పండ్ల మార్కెట్‌లో ఆపుతుంటే అంతవరకూ తనకా ఆలోచన రానందుకు నిందించుకుంటూ బ్యాగేమీ లేదురా అంది

కృష్ణ చైతన్య పండ్లను ఒక బుట్టలో కట్టించి కారులో పెట్టించాడు

బస్ దిగాక కూలీని పెట్టుకో అమ్మ లేకుంటే యీ బుట్టతో యిబ్బంది పడాలి అన్నాడు

కారు మౌనాన్ని మోసుకుని బస్ డిపో చేరింది

పండ్లబుట్ట కూలీకి యిచ్చి తల్లి బాగ్ తాను పుచ్చుకుని రష్ యెక్కువగా వున్నచోట తల్లిచేయి పుచ్చుకు వచ్చాడు అప్పటికే ఆమె యెక్క వలసిన బస్సు ప్లాట్‌ఫాం మీదకు వచ్చేసి వుంది తల్లిని ఎక్కించి క్రిందకు దిగాడు కృష్ణ చైతన్య కిటికీ ప్రక్కన నిల్చున్న అతన్ని

కృష్ణా! అందామె ఆమె కంఠం బొంగురుపోయింది అతనికి తెలుసు ఉదయంనుండీ ఆమె దుఃఖాన్ని అరికట్ట ప్రయత్నిస్తోందనీ యింట్లో అందరి ముందూ బాధను వెళ్ళగ్రక్కటానికి సిగ్గుపడోందనీను ఆమెలోని యీ సెల్ఫ్ కంట్రోల్ నేచర్‌ను అతడు గౌరవిస్తాడు

అలాటి సందర్భంలో యేమి మాట్లాడినా అనౌచితమని మిన్నకున్నాడు ప్రభావతమ్మ మరేమీ మాట్లాడలేక పోయింది బస్సు కదులుతుంటే జాగ్రత్త కృష్ణా అంది కిటికీ నుండి కనుమరుగయ్యే వరకూ అతన్ని చూచింది ఆమెకా క్షణంలో యీ ప్రపంచంలో ఆ రూపం తప్పించి మరేమీ గుర్తులేదు కొన్ని నిమిషాల తరువాత ఆమె స్వంత బిడ్డల ఆలోచనలను ప్రక్కకి నెట్టింది ఆమె మనసు గతంలోకి వెళ్ళింది అస్తవ్యస్తంగా యెన్నో దృశ్యాలు ఆమె కళ్ళ ముందు కదలాడాయి

నల్లటి మట్టితో చుట్టూ పారే పదహారు కాలువలతో సస్య శ్యామలమైన పల్లెటూరి మోతుబరి రైతు రామన్నగారి కడసారి బిడ్డ ఆమె రామన్న దంపతులకు తొలి కాన్పు ఆడ పిల్ల తరువాత నలుగురు కొడుకులు ఆ తరువాత పుట్టిన ప్రభావతిని అల్లారు ముద్దుగా పెంచారు ఆయనది లంకలో పెంకు టిల్లు ముందు విశాలమైన చావడి లోపలి పెద్ద గదులు ఇంటి వెనుక గొడ్ల చావడి పశువుల దానాకు వ్యవసాయానికి అవసరమైన సామాగ్రి పెట్టడానికి వేరే గది ఇంటి ముందు వడ్లపురి పశువులు కాయడానికి కుఱ్ఱవాడు వ్యవసాయ పన్లకు ఆరుగురు జీతగాళ్ళు వెంకాయమ్మకు యింటి పనికి సాయంగా మరో కుఱ్ఱవాడు నలుగురు కొడుకులు కోడళ్ళు ప్రక్క వూళ్ళోనే నివసించే పెద్ద కూతురు తరచూ రాకపోకలు వచ్చే పోయే బంధువులతో యిల్లంతా కళకళలాడుతూ వుండేది

మౌన విపంచి

అయ్యనకు తన కొడుకుల్ని బాగా చదివించుకోవాలని వుండేది వారి విద్య కోసం యెంత ఖర్చుకైనా వెనుకాడేవారు కాదు అదేమి ఖర్మో! ఒక్క కొడుక్కూ చదువు అబ్బలేదు ఏదో వ్రాయటం చదవటం వరకూ నేర్చుకుని చదువుని పుట్చిక్కించి ఒకరి తరువాత ఒకరు వ్యవసాయంలోకి దిగి పోయారు వెంకాయమ్మ గారికి యీ బాధేమీ లేదు ఆమె ఆలోచించడానికి తీరిక ఎక్కడ? ప్రొద్దున్న నాలుగు గంటలకు కోడి కూత కన్నా ముందు లేస్తే కంటి మీద రెప్ప పడేది మళ్ళీ రాత్రి పది గంటలకు ఆమె కోడళ్ళు కూడా ఆమె యందు గౌరవ భావంతో మెలగే వాళ్ళు పెద్ద కూతురు కూడా అట్టే దూరంలో లేదు కబురు చేస్తే గంటలో వచ్చి వాల్తుంది ఆమె అత్తగారు బాగా స్థితి మంతులు భర్త మంచివాడు కామేశ్వరి ఏదో కాన్పులో బాగా జబ్బు పడింది డాక్టర్లు మరో కాన్పు రాకూడదని ఆపరేషన్ చేశారు చాలా కాలం తల్లి వద్దనే వుండి విశ్రాంతి తీసుకుంది అలా యెంత కాలమని పుట్టింట్లో వుండిపో గలదు? ఆమె చివరకు అత్త వారింటికి ప్రయాణ మయ్యింది ఆమె ఆరోగ్య పరిస్థితి అంతంత మాత్రం పిల్లలూ గడు గ్గాయిలు అత్త వారింట్లో యిక్క డున్నంత విశ్రాంతి లబించదు ఆ పరి స్థితుల్లో కూతుర్ని పంపటం వెంకాయమ్మగారికి సుతరాం యిష్టంలేదు పంపించి తీరాలని అల్లుడు గారు బీష్మించుకుని కూర్చున్నారు చివరకు అత్తా అల్లుడు ఒక ఒప్పందానికి వచ్చారు ? నాలుగో బిడ్డ అయిన రాజ్యలక్ష్మిని వదిలి వెళ్ళే టట్లు

రాజ్యలక్ష్మికి రెండు సంవత్సరాలు అల్లి బిల్లి నడకలతో ముద్దు ముద్దు మాటలతో ముచ్చట గొలుపుతుంది శరీరం పచ్చటి కాంతితో మెరిసి పోతుంది కళ్ళు నక్షత్రాల్లా మిల మిల్లాడుతున్నాయి ఉంగరాల జుట్టు బొద్దుగా ముద్దొస్తోంది

ఆ పసిది తనకు తమ్ముడు పుట్టిన క్రొత్తలో చాలా పేచీ పెట్టింది వాడ్ని యెవరు యెత్తుకున్నా సహించేది కాదు అక్కసుకొద్దీ తమ్ముడ్ని యెవరూ చూడకుండా గిచ్చటం కొరకటం చేయసాగింది ఒక ప్రక్క తల్లి ఆరోగ్యం పిల్ల అల్లరి వెంకాయమ్మగారికి యేమీ పాలు పోయేది కాదు ప్రబావతిని పిలిచి రాజ్యాన్ని అవతలకు తీసుకు వెళ్ళవే అని కేకవేసింది

ప్రబావతి సెకెండ్ ఫారంవరకూ చదువుకుని మానేసింది ప్రబావతికి చదు వైతే బాగానే వచ్చింది కాని ఆ తరువాత ఆ వూర్లో చదువులేదు ఎనిమి దవ తరగతిలో చేరాలంటే ప్రక్క వూరు వెళ్ళాలి ప్రబావతి చదువుకోవడానికి వుత్సాహం చూపింది ఆమె వుత్సాహం చూచి తండ్రి ముచ్చట పడ్డాడుగాని తల్లి ఆయన ముచ్చటకు అడ్డుపడింది పెండ్లిచేసి అత్తారింటికి పంపా ల్సిన పిల్లను చదువులకని వూరంట వదిలేస్తారా? అని కోప్పడింది ఆ విధంగా చదువు ముగించి చింతగింజలు అష్టా చెమ్మా ఆడుకుంటూ అప్పుడప్పుడు కథల పుస్తకాలు చదువుకుంటూ కాలక్షేపం చేయసాగింది ప్రభావతి

తల్లికేక వినగానే ఆట మధ్యలో ఆపేసి అక్కవున్న గదిలోకి పరుగెత్తి రాజ్యాన్ని చంకన వేసుకుని బయటకు వచ్చేది ఆ పిల్లకు వేరే పనిలేదు ఆ పసిదానికి తనను యెల్లవేళలా ఎంటర్‌టెయిన్ చేసే వ్యక్తి కావాలి ఇద్దరూ ఒకరి నొకరు పెనవేసుకుపోయారు

బావగారు రాజ్యాన్ని వదలి వెళ్ళటానికి అంగీకరించినందుకు తల్లికన్నా యెక్కువ సంతోషించింది ప్రబావతి అప్పటికి రెండురోజులనుండీ యెవ్వరూ చూడకుండా కళ్ళు ఒత్తుకుంటోంది బావగారి అంగీకారంతో యెగిరి గంతువేసింది సంతోషాన్ని పట్టలేక పరుగెత్తుకు వచ్చి థాంక్సు బావగారు మెనీ మెనీ థాంక్సు అంది ఆమె నోటివెంట వచ్చిన ఆంగ్ల పదాలకూ అవి సూచిస్తున్న ఆమెలోని అంతులేని ఆనందానికి ఆయన విస్మయం చెందారు

అలా ప్రభావతి రాజ్యం మధ్యనున్న అనురాగం ఒక అనుబంధమై పోయింది ప్రభావతి రాజ్యలక్ష్మిని రోజూ దొడ్డి అంతా త్రిప్పేది పూల మొక్కల వద్దకు తీసికు వెళ్ళేది చావిట్లోకి తీసికు వెళ్లి గేదెలను చూపించేది రాజ్యం గేదెల్ని ఎద్దుల్నీ యెక్కుతానని మారం చేస్తే దూడలపై యెక్కించేది అత్తా అమ్మా అంటూ ముద్దు ముద్దుగా మాటలు వల్లిస్తుంటే సర్వాన్నీ మర్చిపోయేది తనను యెక్కడకు వెళ్లాల్సి వచ్చినా రాజ్యాన్ని తయారుచేసి తీసుకు వెళ్ళేది ఎవరైనా మీ అమ్మేది? అనడిగితే ప్రభావతిని చూపించేది రాజ్యం అందరూ నవ్వేవారు ప్రభావతి మనసు అనిర్వచనీయమైన ఆనందంతో నిండిపోయేది చిన్నారి రాజ్యం ప్రభావతిని అమ్మా అని పిలువ సాగింది ప్రభావతి నిండుగా తృప్తిగా నవ్వుకునేది

ఒక రోజు ప్రభావతి రాజ్యాన్ని వదిలేసి స్నేహితురాలి వద్దకు వెళ్ళింది ఆ స్నేహితురాలు జ్వరంలో వుండటంచేత రాజ్యాన్ని వదిలి వెళ్ళింది ఆమె వెళ్ళిన ఐదు నిమిషాలకే రాజ్యం గమనించుకుంది ఇల్లంతా వెతికింది దొడ్డంతా తిరిగింది తనను ఆడించడానికి దాక్కుందేమోనని అనుమానం వున్న తావులన్నీ గాలించింది ఊహుఁ! కనుపించలేదు పెద్ద పెట్టున యేడుపు ప్రారంభించింది అందరూ ఆమె చుట్టూ చేరారు ఏమిటేమిటి? అన్నారు

అమ్మ ' అమ్మ కావాలి వెక్కుతూ చెప్పింది

వెంకాయమ్మగారి పెద్ద కొడుకు దీనికిప్పుడు అమ్మకావాల్సి వచ్చిందటమ్మా అన్నాడు పెద్దగా నవ్వి

మీకేమీ తెలియదు వూరుకోండి రాజ్యం అమ్మా అని పిలిచేది ప్రభావతిని అంది అతని భార్య

ఇదేమిటమ్మా? ప్రభావతి పెళ్లి కావల్సిన పిల్ల దాన్ని అమ్మా అని పిలిపిస్తే యెలా? అన్నాడు తల్లితో

ఏమోరా నాకు తోచలేదు మాన్పిద్దాం అన్నారు వెంకాయమ్మగారు

ఆ సంఘటన జరిగాక అందరూ తలోక రకంగా చెప్పి చూశారు ప్రభావతిని పిన్నీ అని పిలవాలని రాజ్యం మొరాయించింది మొండికేసింది ప్రభావతిగుండెల్లో తల దాచుకునేది ఇలా లాభంలేదని పెద్దలంతా ప్రభా వతిని గదిమారు నువ్వన్నా చెప్పు అని

ప్రభావతికి రాజ్యం అమ్మా అని పిలుస్తుంటే గర్వంగా వుండేది తప్పని సరిగా పాపతో చెప్పింది చూడమ్మా రాజ్యం నువ్వు నన్ను పిన్నీ అని పిలవాలి లేకుంటే వాళ్ళు నిన్ను యిక్కడ్నించే పంపేస్తారు అని బుజ్జగించి చెప్పింది

తనను ఆమెనుండి దూరం చేస్తారేమోనని కలిగిన భయాన్ని ఆమె చిన్నారి కళ్ళు దాచలేకపోయాయి రెండు చేతులూ ఆమె కంఠం చుట్టూవేసి గట్టిగా ఆమెను కౌగలించుకుని అలాగే అమ్మా అంది

అదిగో మళ్ళీ

పి న్నీ పిన్నీ అంటూ ప్రభావతి ఒళ్ళో వాలిపోయింది

రాజ్యం తన తల్లిని మర్చిపోలేదు కామేశ్వరి తరచు వస్తూనే వుంటుంది ఆమె దగ్గరకు చనువుగా వెళ్తుంది తండ్రి తనను చూడటానికి వస్తే వరుగున వెళ్లి నాన్నా అంటూ కాళ్లకు చుట్టుకుంటుంది కానీ ఆ పాప ప్రపంచం అంతా ప్రభావతిలో ముడిపడివుంది ఆమె చెప్పిన కబుర్లూ కథలూ వేరెవ్వరూ చెప్పరు ఆమె చూపినంత ఆప్యాయంగా చూడరు ఆమె కున్నంత సహనాన్ని ప్రదర్శించరు ఆ పసిపాప కోరుకునే సర్వస్వం ప్రభావతి యివ్వ గలిగింది

చాలా కాలం వారిద్దరి మధ్య అనుబంధం నిరాటకంగానే వుంది అయితే యీ చిన్నారికోసం ఆ ముగ్ధ వివాహం చేసికోకుండా యెలా వుండ గలుగు తుంది? అప్పటికె ఆ పల్లెలో రామన్న చిన్న కూతురు వివాహం యింకా చేయలేదని చెప్పుకుంటున్నారు అపురూపంగా పెరిగిన చిన్నారి కూతుర్ని పెండ్లి చేయకుండా యింట్లో వుంచుకోవాలన్న కోరిక ఆయనకేమీ లేదు ఆయన తీరని కోరికల్లా ఒక్కటే తన సంతానంలో కనీసం ఒక్కరైనా విద్యావంతుల్ని చేయాలన్నది ఒకరి తరువాత ఒకరు చదువు మానేస్తుంటే ఆయన ఆశలు క్రమంగా అణగారిపోయాయి చిన్న అల్లుడ్ని అయినా బాగా చదువుకున్న వాడ్ని తెచ్చుకోవాలని ఆయన తాపత్రయం ఆ కారణంగానే ఆలస్యం జరుగుతోందని ఆయన యెవ్వరితోనూ చెప్పలేదు పెద్ద పెద్ద సంబంధాలు అనేకం ఆయన వంకబెట్టి తిరస్కరిస్తుంటే అందరూ విస్తుపోయారు ఇదేమి చోద్యం అంటూ ముక్కున వ్రేలువేశారు కట్టుకున్న భార్య కూడా వారితోనే చేరిందనిగానీ ఆయన ఆంతర్యం అర్థం చేసికో లేకపోయింది

ఎవ్వరి సలహాలనూ హెచ్చరికలనూ హేళనలనూ రామన్నగారు ఖాతరు చేయలేదు చదువుకున్న కుఱ్ఱవాడు వున్నాడని వింటే చాలు యెంత ముఖ్యమైన పనినైనా వాయిదా వేసికుని మరీ వెళ్లి చూచి వచ్చేవారు చిట్ట చివరకు ఆయన విజయం సాధించారు

రామస్వామి వెంకటప్పయ్యగారి రెండవ కుమారుడు పెద్ద కుమారునికి వివాహం అయ్యింది అతనేదో వ్యాపారం చేసికుంటున్నాడు ఆడపిల్లలు ముగ్గురికి పెండ్లిండయ్యాయి రామస్వామి అప్పటికి ఎం ఎ పాసయ్యి డి ఇ ఓ ఆఫీసులో గుంటూరో ఆరుమాసాలుగా పని చేస్తున్నాడు పెండ్లి కుమారుడు ఆజానుబాహువు అందమైనవాడు అతని మర్యాద పద్ధతి రామన్నగార్ని ఆకట్టుకున్నాయి ఎంత భూమి యిచ్చయినా సరే యీ సంబంధం ఖాయం చేయాలని నిశ్చయించుకున్నారు అనుకున్నట్టుగానే వెంకటప్పయ్యగార్ని కలిసి అన్నీ మాట్లాడుకున్నారు వెంకటప్పయ్యగారు

చరిత్ర సారం

అలసిన మనిషి తనదైన
ఒక సాయంత్రి ప్రశాంతి వేళలో
సదూర లోకాల
స్మృతులను లేపే పాటల్లో
తనలో ని తానును గుర్తించే లక్షణాల్లో
ఉప్పెనలా ఉద్ధృతంగా ఊపేసే కన్నీళ్ళు–
– వెలితి – కొరత అసంపూర్ణత్వం
ఇంకా ఇంకా ఏదో లేని ఒక ఆరాటం
ఎదుర్రొమ్ములో గుద్ది
ఆ కాస్సేపు నిలదీసి–
దహించి వేస్తాయి నిలువునా!
మమకారానికి మనసారా బదులు తీర్చలేనితనం
స్నేహానికి తనవి తీరా ఆప్యాయత నందించ లేకపోవడం
తాదాత్మ్యర్థం చెందలేని వాంచలో మిగిలిపోయే
మోహనరాగం
నిస్సంకోచంగా శ్రమ పలాన్ని ఖర్చు చేయలేకపోవడం
అక్రమాన్ని నిర్మొగ మాటంగా నిలేయక పోవడం
జీవితాన్ని సాంతం రాజీ బేరాల ఊబిలో దించేయడం–
– ఇంత జరిగినా ఎప్పుడైనా ఆగి మనం
ఏమి టిదంతా ? ఎక్కడ ? ఎందుకు?
ఈ ప్రశ్నల ప్రతిఘటనతో తెగించగానే
కుమిలే కన్నీళ్ళు కరడు గట్టి
రోదనకు దీనత్వానికి తావులేని
జీవన సంగ్రామంలో ని నిరంతర పరిణామం
అరుణారుణ కిరణాల సజీవ చరిత్రసారం!

– నిఖిలేశ్వర్

మౌన విపంచి

కూడా స్థితి మంతులు కూతుళ్ల పెళ్ళిళ్ళు చేశాక ఆయన వద్ద కూడా నలభై యెకరాల మాగాణి యాభై యెకరాల మెట్ట మామిడి తోటలు ఉన్నాయి పెద్ద కుమారుడు చేసే వ్యాపారం వుమ్మడి

చిన్న కూతురుకు పది యెకరాల మాగాణి వందతులాల బంగారం ఖాయం చేశానని రామన్నగారు యింట్లో ప్రకటించినపుడు అందరూ నిరుత్తరులైనారు కొడుకులు వెంటనే తేరుకుని కానీయండి అవే సుఖపడుతుంది దానితరువాత మనకు వేరే బాధ్యతలు లేవు కదా అన్నారు

వెంకాయమ్మగారు మాత్రం పదెకరాలు దానికే యిస్తే మగపిల్లల మాటేమిటి? అన్నారు

వాళ్ళకూ తలా పది యెకరాలకన్నా యెక్కువే వస్తుంది మాగాణి మెట్ట సంగతి సరే సరి ఇల్లూ వాకిలీ వొడ్లూ రొక్కం వాళ్లవేగదా' అన్నారాయన

రామస్వామి తల్లి దండ్రులు అన్నా వదినలతో వచ్చి వదువును చూశాడు అమ్మాయి నచ్చిందన్న విషయం అతని కళ్ళు చూడగానే యెవ్వరైనా యిట్టే గ్రహిస్తారు ప్రబావతి కూర్చున్నంత సేపూ ఆమెను మౌనంగా పరిశీలించాడు

రామన్నగారు అమ్మ! నువ్విక లోపలకు వెళ్ళు అన్న మాటలు చెవిన బడగానే వులిక్కి పడ్డాడు అప్పుడే వెళ్లి పోతుందా? 'అనుకున్నాడు

మీ పేరేమిటి? అన్నాడు హడావుడిగా

పెద్దలందరూ ముందు విస్తుపోయి వెంటనే తేరుకుని ముసి ముసిగా నవ్వుకున్నారు

లేచి నిలబడి వెళ్లడానికి సిద్ధమైన ప్రబావతి కళ్ళు యీ ప్రశ్నతో మెరిసి పోయాయి ఆమె యే మాత్రం జంకు లేకుండా నా పేరు ప్రబావతి మీ పేరు నాకు తెలుసు అనేసి తుర్రున వెళ్లిపోయింది

కూతురు జవాబు వినగానే రామన్నగారి ముఖం నల్లగా మాడి పోయింది అన్నలు కలవర పడ్డారు వచ్చినవారు గాంబీర్యం దాల్చారు ఆ రోజుల్లో పెండ్లి కుమారుడు ప్రశ్నించటమే వింత వింతల్లో వింత పెండ్లి కూతురు అంత గడుసుగా జవాబివ్వడం

లోపలకు వెళ్లగానే తల్లి నిందించింది ప్రబావతి నవ్వేసి వెనక్కు వెళ్ళి పోయింది రాజ్యం వెనుక ఆడుకుంటోంది ఆ పిల్లను మాయజేసి కొద్ది సేపు అక్కడ ఆడుకునే ఏర్పాటు చేశారు లేకుంటే వెళ్లి ఎన్ని ఒళ్ల కూర్చుని తానుకూడా పెండ్లి చూపులు వింత తంతులో బాగం పంచుకునేది

రాజ్యాన్ని యెత్తుకుని దొడ్డంతా గిరగిరా తిరిగింది ప్రబావతి ఆమె మనసుకు ఎంతో హాయిగా వుంది అనిర్వచనీయమైన ఆనందం యేదో ఆమె మనసులో స్థానం చేసికుంది ఎటు చూచినా యెటు తిరిగినా తనకేసి సూటిగా రెప్ప వాల్చకుండా చూస్తున్న రామస్వామి కండ్లే కనుపించాయి

పిన్ని ఆ రోజు ఉల్లాసంగా వుండటాన్ని రాజ్యం గుర్తించింది తను కూడా మరింత వుత్సాహంగా పిన్ని ఆనందంలో బాగం తీసుకుంది


ఇంట్లో పెద్దలంతా ఈ సంబంధం ఖాయం కాదని నిర్ధారించుకున్నారు పైకి ప్రకటించుకోలేదు కానీ రామన్నగారికి యీ సంబంధం వదులు కోవడం యెంతో కష్టంగా వుంది వేరే సంబంధాలను గూర్చి యోచిస్తున్నా లోలోన ఆశగానూ వుంది వారు వుత్తరం వ్రాసే వరకు వేచి చూడాలనే అనుకున్నారు సంబంధం పోతే పోయె పిల్లకు గడుగ్గాయి అన్న పేరు వస్తుందే మోనని వెంకాయమ్మగారు దిగులు పడ్డారు ప్రభావతి యివేమీ ఖాతరు చేయలేదు తన వూహల్లో విహరించింది

అయితే ఆమె నమ్మకం వమ్ము కాలేదు అతని కళ్లల్లో ఆమె యేమి చదివింది ఆమె చూపులను బట్టి అతనేమి తెలుసుకున్నాడో మూడో మనిషికేం తెలుసు? మగ పెండ్లి వారి నుండి అమ్మాయి నచ్చింది లగ్న పత్రికలు యెప్పుడు వ్రాసుకుందామని లెటరు వ్రాయడంతో యింట్లోని వారందరూ విస్తుపోయారు సంభ్ర మాశ్చర్యాల నుండి తేరుకుని పెండ్లి కార్యక్రమాలలో జొరబడ్డారు

తనను నాలుగు విధాల నిందించిన తల్లి గర్భం పుటికి బంగారు పుష్పాలతో పూజచేశావు అంటూంటే గర్వంగా నవ్వుకుంది ఆ తల్లి మాత్రం కాబోయె అల్లుని అంద చందాలు అంతస్తు చదువుల కన్నా అతని మనసునూ సంస్కారాన్ని అంచనావేసింది అందుకే కూతురు భవిష్యత్తు పాల సముద్రంలో పూల పడవలా సాగిపోతుందని గట్టిగా విశ్వసించింది

(ఇంకా వుంది)


ప్రేమ్ సబ్బుతో స్నానం
రోజంతా ఉల్లాసం
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చి సహజ
సౌందర్యమును పెంపొందించు సబ్బు ప్రేమ్.
దీని స్వచ్ఛమైన నురగ, పరిమళము
మీ మనసును పులకింపజేయును.
PREM
Prem
REFRESHING SOAP
గులాబి మరియు ఆకుపచ్చ
రంగులలో లభించును
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ
Imageads M-1783



సమిధలు

చందక రాజా రామమోహనరావు

పైన సీలింగు ఫేను గిర గిర తిరుగుతోంది గాలికి సిగరెట్టు పొగ తైల సంస్కారంలేని జుట్టులా చెదురుతోంది మంత్రి కరుణాకరరావు తాపీగా సిగరెట్టు కాల్చుకుంటూ పై కప్పు కేసి చూస్తూ ఆలోచిస్తున్నాడు పోర్టికోలో కారాగిన చప్పుడైంది

ఎండలు మండి పోతున్నాయ్ బావా! ప్రయాణం చేయలేక చచ్చాననుకో నుదుటి మీద చెమటను తుడుచుకుంటూ లోపలికొచ్చేడు ప్రబాకరం

ప్రబాకరం కరుణాకరరావుకి బావమరిది తన చెల్లెల్ని నాలుగు లక్షల కట్నంతోపాటు సమర్పించుకొని ఆ అర్హత పొందేడు కట్నం కాస్త ఎక్కువే అనిపించినా కోనసీమలో పాతికెకరాల కొబ్బరి తోట పట్నంలో చిన్న సైజు ఫ్యాక్టరీకి స్వంత దారుడైన కరుణాకరానికి కట్నాల మార్కెట్టులో ఆ మాత్రం బేరం పెట్టక తప్పలేదు అయినా తర్వాత తను ఆ కట్నం గురించి బాధ పడలేదు కారణం కరుణాకరరావు రోజు రోజుకూ పెరిగి పోయేడు నిత్యావసర వస్తువుల దరల్లా – వార్డు మెంబరుగా డిపాజిట్టురానివాడు జయలక్ష్మిని కట్టుకొని ఎం ఎల్ ఎ అయ్యేడు ఆవిడ చేసుకున్న పుణ్యమో – ప్రజలు చేసుకున్న పాపమో అతను మంత్రి కూడా అయ్యేడు ఆ నాటి తన చిన్న పెట్టుబడి యింత బారీ వ్యాపార మౌతుందని ప్రబాకరం ఊహించలేదు

ఎంటి యింత అర్జెంట్‌గా దిగేవ్ మధ్యంతర ఎన్నికల్లా? కుర్చీ చూఎంచేడు కరుణాకరరావు

ఎంలేదు బావా! చిన్న పనుండి– చెప్పడం మొదలు పెట్టేడు

ప్రబాకరం లయన్సు క్లబ్బు ప్రెసిడెంటు క్లబ్బు బిల్డింగు కట్టడానికి స్థలం కావాలి ఊర్లో గవర్నమెంటు పోరంబోకు ఖాళీగా వుంది ఉంది గదా అని పనీ– పాట– తల– తోక లేని అడ్డమైన బీదోళ్ళు గుడిసెలేసుకొని కాపురాలు పెట్టేశారు మీకు యిల్లు లేకపోతే కొంపలేం మునగలేదు అసలు కొంపలే లేకపోతే మునిగే ప్రమాదమే లేదు అవతల క్లబ్బుకు బిల్డింగులేక జనం తెగ యిబ్బంది పడిపోతున్నారు మీరు స్థలం ఖాళీ చెయ్యండి అని నయానా భయానా చెప్పినా వెధవలు వినడంలేదు పిల్లా జెల్లతో మేం ఎక్కడి కెళ్తాం– ఖాళీ చెయ్యం పొమ్మన్నారు

అదీ బావా కథ! ఆ జులాయి వెదవలు ఒక పట్టాన ఖాళీ చేసేలా లేరు ఆ బిల్డింగు వెంటనే కట్టాలి అందులోనూ దానికి ప్రారంబోత్సవం కూడా నువ్వే చెయ్యాలి చెప్పడం ముగించేడు ప్రబాకరం

ఓస్ అంతేకదా! అదేమైనా సారా కొట్లో – ముండల కంపెనీయో అయితే ఖాళీ చేయించడం కష్టంగానీ గుడిసెలేకదా! తన్ని ఖాళీ చేయిస్తాం నువ్వేం కంగారు పడకు భుజం మీద చెయ్యేసి మరీ చెప్పేడు కరుణాకరరావు

అంతేకాదు ప్రారంబోత్సవం నీ చేతి మీదే జరగాలి మరొక్కసారి చేతిలో చెయ్యేయించుకున్నాడు ప్రబాకరం

తల్చుకున్నది రాజైతే దెబ్బలకేం కొఱవ పెడబొబ్బలకేం లోటు రెండు బుల్‌డోజర్లు తరలి వచ్చేయి రెండు స్టేషన్ల పోలీసులు బిల బిలమంటూ దిగేరు లారీల జోరు– యింజన్ల హోరుతో అరుపులు– ఆర్తనాదాలు ఎడుపులు పెడబొబ్బలు కలిసి పోయేయి గుడిసెలు నేల మట్టం కాగా ఆర్నెలల్లో ముచ్చటగా క్లబ్బు బిల్డింగు మొలుచుకొచ్చింది

ఆడిన మాట తప్పలేదు మంత్రివర్యులు అదీ బావమర్దికిచ్చిన మాట ప్రారంబోత్సవానికి సపరివారంగా విచ్చేశారు ఓట్లు– నోట్లు తర్వాత ఆయన కిష్టమైనవి ప్రారంబోత్సవాలే సారా కొట్టు దగ్గర్నుంచి బార్బర్ షాపు వరకూ ప్రారంబోత్సవం అంటే దేన్నీ వదలరు ఎటు పోయెటు వస్తుందో అని జేబుల్లో ఎప్పుడూ రెండు కత్తెర్లు సిద్ధంగా వుంచుకుంటారు ప్రారంబోత్సవాలకి

క్లబ్బు నిర్మాణానికి అవిరామ కృషి చేసిన

ప్రబాకరాన్ని (చందాలు వసూళ్ళలో ఆమద్యన నిద్రాహారాలు పూర్తిగా దూరం చేసుకున్నారుతెండి మనసారా అబినందించేరు అమాత్యులు దేశ సౌబాగ్యంలో క్లబ్బుల పాత్రను నొక్కి వక్కాణించేరు వక్తలు సిగ్గుతోనూ- దండలతోనూ తలదించేసుకున్నాడు ప్రభాకరం తనవంతు వచ్చేసరికి మైకు ముందు హుందాగా నిలబడ్డాడు ఈ కార్యక్రమం మంత్రిగారి చేతుల మీద జరగడం తన కెంతో యిధైందన్నాడు ఆయన ప్రారంభిస్తే అదెంతగా పెరిగి పోతుందో చేతి చలువ గురించి మరీ మరీ పొగిడేరు యీ మద్యనే వారు ప్రారంబోత్సవం చేసిన పిచ్చాసుపత్రి 30 పడకల నుంచి 300 పడకల దాకా ఎలా పెరిగి పోయిందో సోదాహరణంగా మరీ వివరించేరు నాటుసారాతో ప్రారంబమ్మైన లోవ రాజు కొట్టు వెంకటేశ్వరా వైన్స్ గా ఎలా రూపాంతరం చెందిందో విడమర్చి మరీ చెప్పేరు ముఖ్యంగా మంత్రిగారు కార్య బారంతో తల మునకలుగా వున్నప్పటికి అన్ని పనులు వదులుకొని (అమ్మాయి అన్నప్రాసన తిరుపతిలోనా యాదగిరి గుట్టలోనా అనే విషయం అదిష్టాన వర్గంతో చర్చించి నిర్ణయించాల్సిన అతి ముఖ్యమ్మైన పని) యిక్కడకు విచ్చేసినందుకు వారికి ఎలా కృతజ్ఞతలు చెప్పుకోవడమో తెలీతేదంటూ మరీ మరీ యిధై పోయేడు

సన్మానాలూ – చప్పట్లు అంటే నాకు చిరాకు మంత్రి కరుణాకరరావుగారు ఉపన్యాసం మొదలు పెట్టేరు సబలో చప్పట్లు అవి ముగిసే వరకూ ఒక్క నిముషం ఆగేరు పూలదండలు వేసుకుంటే ఒంటిపై జెర్రులు పాకు తున్నట్లుందని తెగ బాద పడిపోయేరు దండ సర్దుకుంటూ యీ క్లబ్బు కట్టించిన ఘనత ప్రబాకరంది కాదే కాదన్నారు రాళ్లెత్తి – యిటుక మోసి- సిమెంటు కలిపిన శ్రమ జీవులు- కూలి సోదరులే ఈ బవన నిర్మాణంలో కథానాయకులన్నారు రిబ్బను కత్తిరించినంత మాత్రాన దండలు వేసుకునే అర్హత తనకు లేదన్నారు పనిలో– కార్ఖానాలో రెక్కలు ముక్కలు జేసుకొని యీ కత్తెర తయారు చేసిన కార్మిక సోదరులే దానికి అర్హులన్నారు అంటూ తమ మెడలోని పూల దండల్ని తీసి సభలోకి విసిరేరు యీ సారి చప్పట్లతో సబ మారు మ్రోగి పోయింది విందులు- చిందులు అంటే తనకు పట్టవని ఆకల్తో అల్లాడి పోయే బీదవాడికి కాస్త అన్నం పెడితే తనతో పాటు ఢిల్లీ కూడా సంతోషిస్తుందని శెలవిచ్చేరు చప్పట్లు క్లబ్బు బాధ్యత దీంతో తీరిపోలేదని బీదవాళ్లకు ఏదో ఒకటి చేస్తేనే- క్లబ్బు- ప్రభాకరం- ప్రారంబోత్సవం చేసిన తమ బ్రతుకు కూడా ధన్య మౌతుందని నొక్కి వక్కాణించేరు మళ్ళీ చప్పట్లు బీదరికంలో పుట్టి బీదరికం భరిస్తూ అందులోనే చచ్చి పోయే బీదవారంటే తమకు ప్రాణంతో సమానం అన్నారు తను తన పార్టీ కూడా బీదల కోసమే పుట్టి బీదల్లోనే పెరిగి బీదల కోసమే జీవిస్తుందన్నారు తనకు తన పార్టీని కూడా వచ్చే ఎన్నికల్లో గెలిపించి దేశాన్ని కాపాడుకొనే బాధ్యత ముఖ్యంగా బీద వాళ్లదే అని బల్ల గుద్ది మరీ హెచ్చరించేరు యీ ప్రారంబోత్సవానికి మంత్రి పుంగవులు చెప్పేదానికి సంబందం ఏమిటో ఎవ్వరికీ అర్ధం కాలేదు అయినా చప్పట్లు చాలా భారీ ఎత్తున మారు మ్రోగేయి! యిప్పటికైనా ఉపన్యాసాన్ని ముగించి వారిని రక్షిస్తారనే ఆశతో

ఆయనకు ప్రజానాడి ప్రజా ఘోష తెలుసు ప్రస్తుతానికి తను చేయాల్సిన ప్రజా సేవ ఉపన్యాసాన్ని ఆపు చెయ్యడమే అనిగ్రహించేరు సబ ముగిసింది

* * *

యాదగిరికి బీదవాళ్లలోనూ కార్మికులలోనూ చాలా పేరుంది గత పది సంవత్సరాలుగా శాసన సభలో ప్రతిపక్ష సభ్యుడిగా అతని వాణి వినిపిస్తూనే వుంది కార్మిక సమస్యలు బూర్జువా సమాజంపై తిరుగుబాటు వ్యవసాయ కూలీల గురించి పోరాటం వీటన్నిటివల్లా అతను బీదలపెన్నిధి ప్రజా నాయకుడు అని చాలా పేర్లు సంపాదించుకున్నాడు కొన్ని పేర్లు ప్రజలు బహూకరిస్తే కొన్ని తనంతట తానే తగిలించుకున్నాడు తన మీద అపారమ్మైన నమ్మకంతో ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం అతని మాటకు తిరుగులేదు మంత్రి కాక పోతేనేం అంత హోదా పలుకుబడీ వున్నాయ్ అతనికి

ఆ రోజు వ్యవసాయ కూలీల సమస్యలు గురించి అసెంబ్లీ ముందు పెద్ద ప్రదర్శన ఊరేగింపు సత్యాగ్రహాలు జరుపాల్సి వుంది ఆలోచనలతో అతని బుర్ర వేడెక్కి పోయింది

రాజదానికి వచ్చిన ప్రతినిదులకు అన్ని సౌకర్యాలు చూడ్డంతో రెండ్రోజుల్నుంచి అతనికి సకాలంలో తిండి- నిద్రలేక అలసినట్లుగా వున్నాడు మనస్సంతా బరువుగా ఒళ్లంతా బడలికగా వుంది ఆ రెండూ పోవాలంటే చిట్కా అతనికి తెలుసు బీరువా తెరిచేడు గ్లాసు నింపేడు చుక్క గొంతులో దిగేసరికి కొత్త హుషారొచ్చింది మందు కనిపెట్టిన మహానుబావులెవరోగాని వాడు విమానం టెలివిజను కనిపెట్టినోడు కంటే గొప్పవాడు అని మనస్సులోనే అబినందించేడు గ్లాసు క్రింద పెట్టి సిగరెట్టు వెలిగించి రెండు దమ్ములు గట్టిగా పీల్చేడు

అయ్యగారూ! తలుపు దగ్గర్నుంచి అబ్బులు బెరుకుగా పిలిచేడు

ఏంటీ? కనుబొమలు పైకి ఎగరేస్తూ అడిగేడు యాదగిరి

మా అయ్యకు జబ్బు చేసిందండి తమరు జీతం డబ్బులిస్తే– ఆడ్ని సూసొత్తాను పీలగా ఎర్రగా వుండే ఇరవయ్యేళ్ళ అబ్బులు యాదగిరి దగ్గర పాలేరు ఎప్పుడు తన తండ్రి వాణ్ణి పదేళ్లప్పుడు కొలువులో పెట్టేడు యీ పదేళ్లలో వాడు తండ్రి దగ్గరికి ఏ రెండుసార్లో వెళ్లేడు అబ్బులుకి యజమానంటే బక్తి శ్రద్ధ అన్నీను


ఒక్క మంత్రే నాలుగు పోర్టు పోలియోలు చూస్తున్నట్లు ఇంటి పని- బయట పని వ్యవసాయం అన్నీ చూస్తుంటాడు తల్లీ- తండ్రీ అన్ని వాడికి యాదగిరే అయితే నౌకరు పనివాడు విశ్వాసంగా వుండే కుక్క యివన్నీ అబ్బులే యాదగిరికి

మీ అయ్య దగ్గరికెళ్తే యిక్కడి పనులెవడు చూస్తాడురా మీ తాతా?

ఒక్క రోజులో ఎల్లొచ్చేత్తాను తల వొంచుకొనే మారు పలికేడు అబ్బులు

ఒక్క గంట కూడా వీలులేదు వాడికి జబ్బు చేస్తే నువ్వు చేసే దేమిట్రా నువ్వేమ్మైనా డాక్టరా?

మా అయ్యకు చానా పెమాదంగా వుందండి



సమిధలు

ఉంటే ఛస్తావా ? చస్తే చావనీ ! నువ్వేమైనా అపుతావా?

సచ్చే ముందు ఒక్కసారి సూసొద్దామని

వెధవ్వేషాలెయ్యకు పరామర్శించడానికి వాడే మైనా రాజకీయ నాయకుడా ? సినిమా యాక్టరా? **దేశంలో రోజూ** ఎంతో మంది చస్తూ వుంటారు **ఎవడికంటే గొ**ప్పరా మీ అయ్య నోరు మూసుకొని పని **చూసుకో పో** యాదగిరిలోని ప్రతిపక్ష సభ్యుడు **హుంకరించేడు**

ఎల్లనీయకపోతే పోయేరు పోనీ జీతం డబ్బు లన్నా యిప్పించండి ఎవరితోనైనా పంపిస్తాను

జీతమా? అదెక్కడుంది? యీ దేశానికి కమ్యూ నిస్టు ప్రధాన మంత్రి **అయినంత ఆశ్చర్యం** ధ్వనిం చింది **అతని** కంఠంలో

పదేళ్లు బట్టి నాకు జీతం యివ్వలేదు కదండి **అవసరమైనప్పుడు అట్టి** కెల్లొచ్చని నేనూ **అడగ లేదు అబ్బులు** గొంతులో భయం వినిపించింది

ఆహా! తవరికి జీతం కూడా యివ్వాలే పదేళ్లబట్టి నిన్ను పందిని మేపినట్టు మేపింది చాలక బట్ట లిచ్చి మందులిచ్చి జిల్లా పరిషత్తు ఎలక్షన్లో **సమితి** ప్రెసిడెంట్లను మేపినట్టు మేపుతుంటే యింకా నీకు జీతం కూడా యివ్వాలే

మీ యింటికి కుక్క కావలి కాసేను రేయి పగలు ఎండ వాన యివేమీ లెక్క చేయక రెక్కలు ముక్కలు చేసుకొని మీ నౌకరీ సేసేను ఏదో **తిండి** **ఎట్టేనని** నా **జీతం** డబ్బులు ఎగ్గొట్టడం **తవరికి** ధరమం కాదు బాబయ్యా యీ ఒక్కసారీ నాకు పదవీ **భిక్ష పెట్టండని** అధిష్టానం ముందు **చేతులు** **చాపుకున్న** నాయకుడిలా వుంది అబ్బులు వాలకం

ఒరేయ్ నా బుర్ర పాడు చెయ్యక మర్యాదగా **బయటికి** కెళ్ళు నా కవతల బోలెడు పనులు వ్యవ **సాయ కూలీల** సమస్యలు ఎన్నో వున్నాయి నీ **వెధవ హరి** కథలు వినడానికి నాకు **టైంలేదు** **బయటకుపో** సింహంలా గర్జించేడు

హు సమసెలు ఎందుకు బాబయ్యా యీ కవుర్లు **మీ ఇంట్లో** నౌకరి కట్టసుకాలు సూడరుగాని దేశంలో **అందరి** సమిసెలు సూత్తారా? కన్న తండిరి సావ **బోతుంటే** ఎల్లనీయని తవరు ఎట్టి సాకిరీ గురించి **పేపర్లో వాంతులు** సీసుకుంటారా?ఇదేనా తవరి **నాయం?**

ఏల్లి కూనలా పడి వుండే అబ్బులు తనని యిన్ని **మాటలు** నిలదీసి **అడుగుతుంటే** యాదగిరికి **మతిపోయినంత** పనైంది యీ దేశానికి చెడ్డ రోజులు **పట్టలేదు కదా! అని** భయపడి పోయేడు ఇందులో **కేంద్రం** కుట్ర **లేదుగదా అని** కూడా **అనుమాన** **మొచ్చింది అమెరికావాడు** రష్యావోడు కలిసి సినిమా **తీసినంత** విచిత్రంగా **వుంది** తనకు యీ కుర్ర వెధవ **తనకు నీతులు చెప్తాడా?** కాబూలీవాలాకు రిక్షావాలా **ఎదురు తిరగడమా? అవమానంతో** కళ్లు **చింత** **నిప్పులై పోయేయి** బల్ల మీద **ఖాళీ** గ్లాసు **తీసి** **అబ్బులు** బుర్ర మీద **బాదేడు** రక్తంతో **తడిసి** **పోయిన వాణ్ణి** బయటకు **గెంటేసి** వ్యవసాయ **కూలీల ఉద్ధరణ కు బయలు దేరేడు**

ఊరేగింపు అదిరిపోయింది బూర్జువా సమా **జంలో** వ్యవసాయ **కూలీలకు జరుగుతున్న** అన్యా యాలూ **అరాచకాలు** ఘోరాలు **అన్నీ** ఏకిపారేసాడు యాదగిరి సింహంలా గర్జించేడు మేఘంలా **ఉరిమేడు** మెడ పూలదండల మధ్య యిరుక్కు **పోయింది అతని ఫొటోలతో** పేపర్లన్నీ నిండి **పోయేయి** ఉద్యమం **సంగతి** ఏమైతేనేం - ప్రభుత్వాన్ని ఏకిపారేసినందుకు **అతన్ని** ప్రజలు **ఆకాశానికి** ఎత్తేసారు యీ **హడావిడిలో** అబ్బులు **గాడి** చావుకేక ఎవ్వరికీ వినిపించలేదు

* * * * *

దిన పత్రిక **తిరగేస్తున్న** కరుణాకరరావు **మండిపడిపోతున్నాడు** యీ మధ్యన పేపర్లంటే **అతనికి బొత్తిగా** పడటంలేదు ప్రతి చిన్న విష యాన్నీ పెద్దగా కొంపలు మునిగిపోతున్నట్టు ప్రచారం చేస్తుంటే **అతనికి అరికాలు** మంట **నెత్తికెక్కుతోంది** పోలీస్ స్టేషన్లో నలుగురు **పోలీసోళ్ళు** అర్ధరాత్రి ఆకలేసి మందు**తో**పాటు ఒకమ్మాయిని నంజుకుంటే అదేదో పెద్ద మాన **భంగమా? దేశంలో** వున్న సంపదను సమానంగా పంచి సోషలిజాన్ని తీసుకొచ్చే ప్రయత్నంలో ఒక మంత్రిగారు బావమరిదికి ఎదో వందెకరాల స్థలం యిప్పిస్తే అది భూమి ఆక్రమణా? కాంట్రాక్టరు మందు మైకంలో సిమెంటు వేయడం మర్చిపోయి వంతెన కడితే ప్రమాదవశాత్తు వంతెనకూలి ఓ వందమంది చస్తే మాత్రం అంత మాత్రానికే మంత్రివర్గం అంతా రాజీనామా చేసెయ్యాలా? చీ చీ చీ ప్రజల్ని రెచ్చగొట్టి ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేస్తున్నాయ్ చదువుతున్న పేపర్ని విసిరి కొట్టేడు

గుమ్మందగ్గర గాజుల సవ్వడి వినిపించి తలఎత్తి చూసేసరికో ముద్దుగుమ్మ ముచ్చటగా నమస్కారం చేస్తూ నిలబడ వుంది

ఎవరు నీవు ఏం కావాలి? లైటేస్తే చీకటి పారి పోయినట్టుగా చికాకంతా మాయమై పోయిం దతనికి

ఆమె దగ్గరగా వచ్చింది పాతికేళ్ళుండొచ్చు సన్నగా - నాజూగ్గా తెల్లగా వుంది ఎక్కడ వుండాల్సిన హంగులు అక్కడ వుండి చెయ్యి తిరిగిన శిల్పి మలిచిన శిల్పంలావుంది చక్రాల్లాంటి కళ్ళు కదలిస్తూ తనకథ చెప్పింది

ఆవిడ ఒక హైస్కూలులో టీచరట ఆమె భర్త గారు కూడా డిటో డిటో యేనట వాళ్లకి పెళ్లయి ఆరేళ్లయిందట ఒక్కరోజు కూడా వాళ్లిద్దరూ కలిసి ఒకచోట **ఉద్యోగం చెయ్యలేదట** కారణం **అధికార్లు** చెయ్యనీయ**లేదు** దానికి కారణం **ఆమె** అందమేనట **అసలు** కారణం **ఆ అందాన్ని** నలుగురికి పంచి యివ్వలేదట **సోషలిజంలా** **అయిదేళ్లలో అవిణ్ణి పదార్లు తిప్పేరట** **ఆవూర్లలో** భర్త **ఉద్యోగం** చేస్తున్న **ఊరుమాత్రం** **లేకుండా** చాలా **జాగ్రత్తలు తీసుకున్నారట** చెప్పడం **ఆపుజేసి** రెస్పాన్సుకోసం **అతని ముఖం** **లోకి** చూసింది

మంత్రిగారి ముఖం గంభీరంగా వుంది చెప్పు **అన్నట్టు** చూసేడాయన

మా భార్యాభర్తల్ని యిద్దర్ని ఒక చోట చేర్చి **పుణ్యం కట్టుకోండి** వినయంగా **చేతులు జోడిం**చింది


అంతా విని మంత్రిగారు కరిగిపోయేరు యీ **దేశంలో ఆడదాని** మీద యింత **అఘాయిత్యమా?** **అని మండి పడ్డారు**

దానికి కారణం నేను కాదు **అన్నట్టు** చూసిం **దావిడ**

కోనసీమలోని ముమ్మిడివరం తాలూకా గొల్లవిల్లి గ్రామంలో ఇటీవల సైన్సు పరిషత్ ఎనిమిదవ మహా సభలో ప్రసంగిస్తున్న శ్రీ పి శివశంకరం (రసాయనిక శాస్త్ర విభాగం అధిపతి) శ్రీ కె వి రమణ (ప్రధానోపాధ్యాయులు) శ్రీ మంథా సాంబశివశాస్త్రి (గణిత శాస్త్రోపన్యాసకులు) డా శ్రీ యస్ రవికుమార్ (ఉప విద్యాశాఖాధికారి) శ్రీ సి వి సర్వేశ్వరశర్మ (కోనసీమ సైన్సు పరిషత్ ప్రెసిడెంట్)లని చిత్రంలో చూడవచ్చు




నోటి దుర్వాసన పోగొట్టుకోండి. దంతక్షయాన్ని ఎదుర్కోండి.




మీ కుటుంబంలోని వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని ఇవ్వండి!

క్రమం తప్పకుండా కోల్గేట్ ని వాడటంతో మీ కుటుంబంలోని
వారి నోటి శ్వాస శుభ్రంగా, తాజాగా ఉంటుంది, వారి పళ్ళు యిక దృఢంగా,
ఆరోగ్యంగా ఉంటాయి కోల్గేట్ రక్షణ చక్రం చేసేది అదే,
వారికది యివ్వడం అందుకే

మీరు పళ్ళు తోముకున్న ప్రతిసారీ, కోల్గేట్ యొక్క
నమ్మకమైన ఫార్ములా చేసేదిది–చూడండెలాగో



మీ పళ్ళలో యిరుక్కుపోయిన ఆహారపు
తునకల్లో దుర్వాసన, దంతక్షయం కలిగించే
సూక్ష్మజీవులు పెరుగుతాయి



కోల్గేట్ లోని అద్వితీయమైన శక్తిగల నురగ
లోపలికి చొచ్చుకుపోయి, అక్కడ గల దుర్వాసన
కలిగించే ఆహారపు తునకల్ని, దంతక్షయాన్ని
కలిగించే సూక్ష్మజీవుల్ని తొలగిస్తుంది



క్రమం తప్పకుండా కోల్గేట్ తో పళ్ళు
తోముకుంటే, దాంతో యిక మీకు శుభ్రమైన,
తాజా శ్వాస, దాంతోటే దృఢమైన,
ఆరోగ్యమైన పళ్ళూను

భోజనం చేసిన తర్వాత ప్రతిసారీ మీ కుటుంబంలో వారంతా
కోల్గేట్ తో పళ్ళు తోముకుంటున్నారని ధృవపరుచుకోండి
నోటి దుర్వాసన పోగొట్టుకోండి దంతక్షయాన్ని ఎదుర్కోండి
వారికి కోల్గేట్ రక్షణ చక్రాన్ని యివ్వండి



GK&E B84 55 Tel

దీని తాజా పిప్పరమెంట్ రుచి మీకెంతో నచ్చుతుంది!

నేను మాట్లాడి అన్నీ సరి చేస్తాను సాయంత్రం గెస్ట్ హవుసుకి రా ఆర్డర్సు చేతికి వస్తాయి అభయమిచ్చేడాయన

ఆర్డర్సు తీసుకోవడానికి గెస్ట్ హవుసెందుకో మొదట అర్థం కాలేదావిడకు వెళ్లింతర్వాత అర్థమైంది ఎందుకు రమ్మన్నాడో యీ వ్యవస్థలో ఉద్యోగం చేసే ఆడదానికి వళ్ళు దాచుకుంటే కుదరదని ఢిల్లీ నుంచి గల్లీ దాకా అంతేనని యిప్పుడే తెలిసింది తన మొగుడితో కలసి కాపురం చేయాలనుకుంటే ఒక్క రాత్రి పరాయి కాపురం తప్పదని బలవంతంగా తెలుసుకుంది మంత్రిగారి ఆకలి తీరింది ఆవిడ అవసరం గడిచింది

* * *

కట్నాల పిశాచానికి బలైపోయిన కూతురిని కన్న తండ్రి హృదయంలా ఎండలు మండిపోతున్నాయ్ వడ గాలులు వీస్తున్నాయ్ మండుటెండలో మిట్ట మధ్యాహ్నం ప్రయాణం చేస్తున్నాడు యాదగిరి రోడ్డుని దూరాన్ని చీల్చుకుంటూ పరుగెడుతోంది అతని కారు ఎన్నికల ప్రచార సభల్లో వరుసగా పాల్గొంటున్నాడు అతను ప్రతి పక్ష సభ్యుడిగా ప్రభుత్వం చేస్తున్న అవకతవక పనుల్ని ఊరూరా తిరిగి ఏకేస్తున్నాడు ఎన్నికలు దగ్గరవడంతో మనస్సుకు శరీరానికి కూడా విశ్రాంతి లేదతనికి

దాహంతో నాలుక ఎండిపోతోంది వాటర్ బేగ్‌లో నీళ్ళు అయిపోయేయి దార్లో చుక్క నీరు కూడా కనిపించడంలేదు త్రాగడానికి యీ దేశంలో అన్నం కంటే నీటి సమస్య ఎక్కువగా వుందే అనుకున్నాడు అంత దాహంలోనూ అతనికో ఆలోచన వచ్చింది వచ్చే పూర్లో ప్రభుత్వాన్ని యీ సమస్య మీద ఏకెయ్యొచ్చు తన ఆలోచనకు తనకే నవ్వొచ్చింది ఆలోచనలకంతరాయం కలిగిస్తూ రోడ్డు ప్రక్క కల్లు పాక కనిపించింది యాదగిరికి ప్రాణం లేచొచ్చింది నీళ్ళు లేకపోతేనేం కల్లు చాలదా అనుకున్నాడు చిన్న కుదుపుతో కారాగింది కారు బేరం తగిలేసరికి ఉత్సాహంతో ఉరకలేస్తూ పాకలోంచి పరుగెత్తుకొచ్చింది కల్లు అమ్ముకునే రత్తి వరసగా నాలుగ్లాసులు పుచ్చుకొనేసరికి దాహం తగ్గింది

ఇంకొక గ్లాసు కావాలా? అన్నట్టు చూసింది రత్తాలు

మనసు కుదుటబడ్డ యాదగిరి అప్పుడే రత్తికేసి సరిగా చూసేడు

అందంగా బలంగా ఆకర్షణీయంగా ముఖం మీద ముత్యపు చుక్కల్లో ఎండకు గాలికి చెదిరిన ముంగురులు వింత అందాన్నిస్తుండగా రత్తి బీదవేషం వేసుకున్న సినిమా స్టారులా వుంది చెమటకు కరిగిన కుంకుమబొట్టు నీటిలో చంద మామలా వుంది రవిక లేక పోవడంతో అద్దూ – ఆపూలేని సంపద వొగరెక్కి నిక్కి నిక్కి చూస్తూ బయటకు పొడుచుకొస్తూ వుంది రత్తిని చూసే సరికి యాదగిరికి మరో ఆకలి గుర్తొచ్చింది తను

"లోకం పోకడ"

లోకం కోళ్లై
కూస్తోంది
వరకట్నం కోసం
వధువును
హింసించ వద్దని!
కోడిపెకనొక్కే
కుక్కలు
ఉన్నంతకాలం
వినపడదు
ఎవ్వరికీ
ఆ కోడికూత!

–కె. వి. సూర్యలక్ష్మి

సమిథలు

యింటిదగ్గర్నుంచి బయలుదేరి చాలా కాలమ్మైందని గుర్తుకు రావడంతో అవసరం మరీ పేట్రేగి పోయింది గ్లాసుతో పాటు రత్తి చెయ్యి కూడా అందుకున్నాడు యాదగిరి జరగబోయేది తెలుసు కున్న రత్తాలు విసురుగా చెయ్యి లాక్కోబోయింది కాని కుదరలేదు అంతకు ముందే కారు తలుపులు తీసి బలవంతంగా వొళ్లోకి లాక్కున్నాడు రత్తి అరుపులు విన్న దాని మొగుడు పాకలోంచి పరుగెత్తుకొచ్చి కారుకు అడ్డంగా నిలబడ్డాడు ఒక్క తోపు తోసి కారుని దూకించేడు డ్రైవరు కార్లోంచి బయట పడాలని రత్తి విశ్వ ప్రయత్నం చేసింది కోడిపెట్టలా గింజుకుంది అయితేనేం తన ఆకలి తీరేదాక వదల్లేదు యాదగిరి ఒళ్ళు తిమ్మిర్లు తగ్గింతర్వాత కార్లోంచి రోడ్డుమీదకు విసిరేసాడు మామిడి టెంకను విసిరేసినట్టు తాగిందానికి డబ్బులు కూడా యివ్వకుండా పక్కవూర్లో మీటింగుకు ముందుకు సాగిపోయేడు యాదగిరి

* * *

కార్ల హారన్లతో మైకుల హోరులో ఊరంతా హడావిడిగా వుంది ఎన్నికల బహిరంగ సభలో ప్రసంగించడానికి మంత్రి కరుణాకరరావుగారు విచ్చేశారు

అంకితం

నాకు జన్మనిచ్చి నా మీద ఎన్నో ఆశలు పెట్టుకుని నేనేమైపోయానో చూసుకోకుండా మరో లోకాలకు వెళ్లిపోయిన స్వర్గీయ మా తండ్రిగారు శ్రీ చందక అప్పారావు కు

– రచయిత

వేదిక ఎక్కి గంబీరంగా ఉపన్యాసం మొదలెట్టారు తనకు తన పార్టీకి గల గత చరిత్రనంతా ఏకరువు పెట్టేరు తన జీవిత మంతా మహిళలు బీదవారి ఉద్ధరణకే అంకితం చేసేనని ఉదాహరించారు ఇంతకాలం మీరు ఆశించిన సహకారంతోనే తన వారికి సేవ చేసుకో గలిగేనని విన్నవించేరు మరొక్కసారి ప్రజల్ని సేవించుకొనే మహద్భాగ్యాన్ని ప్రసాదించమని ఓట్లు బిక్ష పెట్టమని అర్థించుకున్నాడు తను చేస్తున్న ప్రజా సేవకు ప్రతిపక్షాలు అడుగడుగునా ఎలా అడ్డం తగులుతున్నారో చెప్పుకుంటూ నెత్తీ నోరూ బాదుకున్నాడు దగ్గర్లో గుద్ది చెప్పడానికి బల్ల లేకపోవడంతో మహిళలు బీదలు– వీళ్లను ఉద్ధరించాలంటే తనను బల పర్చవలసిన అవసరం ఎంతైనా ఉందన్నాడు! దేశానికి ఆ రెండూతప్ప వేరే సమస్యలు లేనట్టు తనను తన పార్టీని గెలిపించుకొని ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనని అంతా వారిమీద నెట్టేసి ఆయన సభ ముగించేడు

* * *

ఉపన్యాస కేసరి– దీనబాంధవుడు ప్రజాసేవకుడు కార్మిక కర్షక శ్రేయోబిలాషి యాదగిరి ఎన్నికల ప్రచార సభకు జనం విపరీతంగా వచ్చేరు కుర్చెళ్ళు సర్దుకుంటున్న హీరోయిన్ని చూస్తూ నిలబడే నిర్మాతలా యాదగిరి ఏం చేస్తాడా అని అతని నోటి కేసి చూస్తూ నిలబడి పోయేరు

యాదగిరి గళం విప్పి ప్రభుత్వాన్ని దూదేకినట్టే కీసాడు ప్రభుత్వం కుళ్లి పోయిందన్నాడు ఢిల్లీ పెద్దల దగ్గర వెట్టి చాకిరికి అలవాటుపడ్డ యీ నాయకులు వెట్టి చాకిరినేం నిర్మూలించగలరని సూటిగా ప్రశ్నించేడు ఆడదాన్ని గౌరవించే మన సంస్కృతిలో ఆడది ఆట వస్తువై పోయిందని తెగ బాధ పడిపోయి ఆ బాధలో పూలదండల్ని నలిపి నలిపి తునా తునకలు చేసేసేడు జుత్తు పీక్కున్నాడు చొక్కాగూడా చించుకో బోయేడు కాని పక్క వూర్లో మీటింగు గుర్తొచ్చి ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాడు మహిళలకు– అల్ప సంఖ్యాకులకు న్యాయం జరగాలంటే ఆకాశాన్నంటుతున్న అవినీతి– నానాటికి పెరిగి పోతున్న బలహీన వర్గాలపై అఘాయిత్యాలు మానవ జాతికే మహా అవమాన కరమైన మానభంగాలు వీటన్నిటిని శాశ్వతంగా సమాధి కట్టి సముద్రంలో కలిపెయ్యాలంటే తను తన పార్టీ తప్ప వేరే మార్గం లేదని మరీ గుర్తు చేస్తూ వేదిక దిగి పోయేరు

ఎన్నికలు కొన్ని కోట్ల ఖర్చుతో ముగిసాయి కరుణాకరరావు మామూలుగానే మంత్రి అయ్యేడు యాదగిరి కూడా యధాప్రకారం ప్రతిపక్ష నాయకుడయ్యేరు ఇద్దరూ తమ పంథాలో ప్రజా సేవ చేస్తూనే వున్నారు ఎన్నికల మహాయాగంలో బీద వాళ్ళు మహిళలు సమిథలుగా మండిపోతున్నంత కాలం యాదగిరులు – కరుణాకరరావులు దేదీప్య మానంగా వెలుగుతూనే వుంటారు – □

క్రిస్మస్ పూర్వోత్తర గాథలు

మతోన్మాదుల కరుడు గట్టిన గుండెలను సైతం తన పవిత్ర రక్తంతో కరిగించి చీకటి బ్రతుకులలో కాంతి పుంజాలు చిలకరింపచేసిన పవిత్రమూర్తి క్రీస్తు ప్రభవించిన దినం కేవలం క్రైస్తవ మతావలంబులకు మాత్రమేగాక విశ్వ ప్రజానీకానికి విశిష్ట పర్వదినం అదే క్రిస్మస్ శుభ దినం!

క్రీస్తుతోనే నవశకం ఆరంభమైంది మానవ చరిత్రకు ఆది ఎక్కడో తెలియదు అందుకే క్రీస్తు జనన మరణాలను ప్రామాణికంగా చరిత్రకారులు చరిత్ర లిఖించటం జరిగినది ప్రపంచంలోని ఏ ముఖ్య సంఘటన ఎప్పుడు జరిగింది చెప్పాలంటే క్రీస్తు పూర్వం అనే లేక క్రీస్తుశకం అనో చెప్పటమే ఇందుకు నిదర్శనం క్రీస్తుతోనే నూతన శకం ఆరంభమైంది కనుక ఆయన కేవలం యుగ పురుషుడే కాదు శక పురుషుడు కూడా!


'క్రీస్తు' పుట్టుక గాథ

1984 సంవత్సరాల క్రితం డిసెంబరు 25 వ తేదీ బెత్లెహామ్ పట్టణమున ఒక పశువుల శాలలో మేరీ జోసెప్ దంపతులకు జన్మించాడు క్రీస్తు పుట్టిన విషయాన్ని ఆకాశంలోని దివ్య నక్షత్రం ద్వారా తెలుసుకున్న ముగ్గురు ప్రాచ్య దేశాల జ్ఞానులు ఆ శిశువును వెదుక్కుంటూ వచ్చి ఏవేవో కానుకలు సమర్పించారు అలా క్రిస్మస్ సందర్భంలో కానుకలు ఇచ్చే అలవాటు క్రీస్తు పుట్టుకతోనే ప్రారంభమైనది ఆ బాలకుని సిమియన్ అనే వృద్ధుడు జ్ఞాని సందర్శించి దైవ ప్రేరణచే జనించిన బాలుడు కనుక ఏసు (దేవ సహాయం) అని నామకరణం చేశాడు



"క్రిస్మస్ ట్రీ" పూర్వగాథ

క్రిస్మస్ ట్రీ అలంకరించే ఆచారం ప్రప్రథమంగా జర్మనీలో ప్రారంభమైనది పూర్వం ఇంగ్లండుకు చెందిన బోనిపేస్ అనే క్రైస్తవ మత బోధకుడు జర్మనీకి మత ప్రచార నిమిత్తం వెళ్ళగా ఒకరోజు ఒక ఘోరం అతనికి కనిపించింది వర్షపు దేవుడైన థోరస్ ఒక ఓక్ చెట్టులో నున్నాడని నమ్మే ఆ ప్రాంతీయులు ఆ చెట్టుకు ఒక బాలుని బలిచెయ్యనుద్యుక్తులౌతున్నారు బోనిఫేస్ ఆ ప్రజలకు నచ్చచెప్పి ఆ చెట్టులో ఏ దేవతయులేదని ఆ చెట్టును తాను నరికి ఋజువు చేశాడు అతని శక్తి ప్రజలకు ఆశ్చర్యం కలిగించింది నరకిన చెట్టు ప్రక్కనే మొలకెత్తుచున్న చిన్న ఫర్ మొక్కను చూపి అది వారు బలిచెయ్యబోయిన బాలకుని వలె నున్నదని చూపి అది క్రీస్తు బోధించిన ప్రేమకు సంకేతంగా నిర్దేశించాడు నాటినుండి ఫర్ మొక్కను క్రిస్మస్ చెట్టుగా అలంకరించటం అన్ని దేశాలలో ఆచారంగా రూపొందింది మన ప్రాంతంలో ఫర్ మొక్కలు లభ్యం కానందున వాటికి బదులు చవుకు మొక్కలు క్రిస్మస్ ట్రీలుగా అలంకరించబడుచున్నవి






'శాంటా క్లాస్' కథ

శాంటా క్లాస్ అనబడే క్రిస్మస్ తాతయ్యకు సంబంధించిన ఒక పూర్వ గాథ కూడ వున్నది క్రీస్తు జన్మించిన నాలుగు దశాబ్దాలకు లిసిమా అనే వర్తకుడుండేవాడు నిరుపేద అయిన అతడు తన కుమార్తెలకు పెళ్ళి చేసే స్తోమత లేక బాధ పడుచుండగా నికలస్ అనే బిషప్ వర్తకుడాతని ఆవేదనకు గ్రహించి అతని కుమార్తెల పెండ్లికి సరిపడు ధనాన్ని సంచిలోనుంచి అతని ఇంట రహస్యముగా నుంచి వెళ్ళినట ఆ సొమ్ముతో లిసిమా కుమార్తెల వివాహం జరిగెనట ఆ నికలస్ తరువాత సెయింట్ నికోలస్ గాను క్రమంగా శాంటా క్లాస్ గానూ మారిపోయెనట అటు తరువాత క్రమేణా శాంటా క్లాస్ అంటే పిల్లలకు కానుక లందించే క్రిస్మస్ తాతయ్యగా నిలిచిపోయెనని పురాతన గాథ

ప్రేమ కరుణ త్యాగం మానవసేవ ఇత్యాదిగా గల సుగుణ సంపత్తికి విపుల వ్యాఖ్యానం జీసస్ జీవనం విశ్వ జనులకు పూజా బాజనం భగవద్రాజ్య ప్రతిపాది అయిన యేసు క్రీస్తు జయంతి క్రిస్మస్ జగజ్జనులకు స్ఫూర్తిదాయకమైన శుభ దినం

—వసుధ

విజయవాడ సువార్తవాణిలో యువజన క్రిస్మమస్ వేడుకల సందర్భముగా ఇటీవల గాస్పెల్ మెసెంజర్సు కల్చరల్ అకాడమీవిజయవాడవారు సమర్పించిన శుభోదయం కూచిపూడి నృత్య రూపకంతో కుమారి పార్వతి కుమారి సురేఖ నాయుడు కుమారి శ్రీకన్య శ్రీకాంతిలాల్‌లని చిత్రంలో చూడవచ్చు



శిరీష్యా దేదీప్య

కంచుమర్తి వెంకటేశ్వర రావు

(గత సంచిక తరువాయి)

మూడు రోజుల వరకు దేదీప్య శివప్రసాద్ ఇంటికి వెళ్ళలేదు శిరీష స్కూలుకి రాలేదు జ్వరం తగ్గిందా లేదా శిరీషను చూడాలని ఉంది కానీ శివప్రసాద్ నిజం చెప్పేవరకు ఆ ఇంటి ఛాయలకు వెళ్ళకూడదని నిర్ణయించుకుంది అతనే తన దగ్గరకు రావాలి నిజం చెప్పాలి

నాలుగో రోజు స్కూలు నుండి ఇంటికి వెళుతుంటే దారిలో శివప్రసాద్ కారు కనిపించింది అటు పైన చూడనట్లే ముందుకు నడచి వెళ్ళింది

దేదీప్యా

శివప్రసాద్ పిలుపు

దేదీప్య వినిపించుకోకుండా గబగబ అడుగులు వేసింది

శివప్రసాద్ దగ్గరకు వచ్చాడు

దేదీప్యా ఇంటికి ఎందుకు రావడంలేదు

ఆ అవసరంలేదు శిరీషకు వేరే టీచరును చూడండి నేను మరి రాదలచుకోలేదు అని రెండడుగులు వేసింది

శివప్రసాద్ దేదీప్య చేతులు పట్టుకుని ఆపాడు

అప్పటికే రోడ్డుమీద జనం చూపులు ఆ ఇద్దరి మీద పడ్డాయి మరిక ఆలోచించకుండా దేదీప్యను కారు దగ్గరకు లాక్కొచ్చాడు

దేదీప్య అతని చేతుల్లోంచి తన చేతులను విదిలించుకోబోయింది కానీ అతని బలమైన హస్తాలనుండి తప్పించుకోవడం కష్టమైంది

డోరు తెరచి దేదీప్యను లోపలకు నెట్టినంత పని చేశాడు

కారు స్టార్టు చేశాడు

మీకే చెప్పేది కారాపండి ఇంటికి వెళ్లాలి అంది గట్టిగా

దేదీప్యా ఆ రోజు నా మనస్సు విప్పి చెప్పా లనుకుంటున్నాను ఇంతవరకు వచ్చాక ఇంకా దాచడం మంచిదికాదని ఒక నిర్ణయానికి వచ్చాను

శివప్రసాద్ అలా అనగానే దేదీప్య మరి మాట్లాడ లేదు

కారును బీచ్ దగ్గర ఆపి దిగాడు దేదీప్య అతన్ని అనుసరించింది

జనసమ్మర్దం ఎక్కువగా లేనిచోట కూర్చున్నా రిద్దరూ

దేదీప్యా ఆ రోజు శిరీషను డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళినప్పుడు నువ్వు వచ్చావు ఆల్బమ్ చూసావని తెలుసు ఎలా తెలుసని అడుగుతా వేమో నేను ఆల్బమ్‌ను ఏ స్థానంలో ఉంచానో ఏ మాత్రం మారినా నేను సులభంగా గుర్తుపట్టగలను

జరిగిన కథ 11 : శిరీష తన అక్క కూతురా! కాదా! అనేది తెలుసుకొనే వరకు పెళ్ళి మాట తలపెట్టకూడదను కుంటుంది దేదీప్య. దేదీప్య శివప్రసాద్ శిల్ప, శిరీషలతో కలసి సన్నిత వాళ్ళ ఊరు వెళుతుంది. దేదీప్య అక్కడ సరళ భర్త రాఘవను గుర్తుపట్టింది. సరళ జీవించి ఉందని దేదీప్య ద్వారా తెలుసుకున్న రాఘవ అమెకు కృతజ్ఞతలు తెలుపుకున్నాడు. సరళ రాఘవల సంసారం కుదుట పడింది. దేదీప్య తన అక్క ఫోటో శివప్రసాద్ ఇంట్లో ఆల్బమ్‌లో చూసింది. శిరీష తన అక్క కూతురే కానీ శివప్రసాద్ శిరీషకు తండ్రి కాదని తెలుసు కొంటుంది.

ఆల్బమ్‌ను ఎవరో తీసారని సాధారణంగా నా పర్మిషను లేకుండా ఆల్బమ్‌ను ఎవరూ చూడరు నేను చూపించను కూడా ఎవరికీ చూపించకుండా దాచే వస్తువు కాకపోయినప్పటికి గతంలో జరిగిన సంఘటనలను ఆ ఆల్బమ్‌లో చూసుకుని బాధపడడం ఎందుకని నేనే బయటకు తీయను

అదీ గాకుండా నీ అంతట నువ్వే అడిగినప్పుడే గ్రహించాను నీకు అంతా తెలిసిపోయిందని

దేదీప్యా శిరీషను కాన్వెంటులో చేర్పించిన రోజున నిన్ను చూశాను అవంతి చెల్లెలు నీవని తెలుసుకున్నాను అవంతి రోజా చెప్పేది తనకో అందమైన తెలివైన చెల్లెలు దేదీప్య ఉందని నీ ఫొటో కూడా చూపించింది శిరీషను నీ దగ్గరకు చేర్చాలనే ఉద్దేశ్యంతో నిన్ను టీచరుగా ఇంటికి రప్పించాను

రోజూ శిరీషను చూస్తున్నప్పుడు నీలో కలిగే బావనలను గ్రహించేవాడిని అయితే పైకి కనబడే వాడిని కాను

శిరీషకు టీచరుగా నిన్ను రమ్మన్నా దానికి నా స్వార్థం కూడాఉంది అది తర్వాత తెలిసింది నిన్ను నేను ప్రేమిస్తున్నానని నిన్ను చూసినప్పుడు నీ మాటలు వింటున్నప్పుడు నీతో మాట్లాడిన క్షణంలోనూ నాలో ఏదో తెలియని ఆనందం కలిగి ఉక్కిరి బిక్కిరి అయ్యేవాడిని అయితే నా ప్రేమ బయటకు వ్యక్తం చేయలేకపోయాను ఎందుకంటె నువ్వు రిజర్వుడుగా ఉంటావు కాబట్టి

అని దేదీప్య కళ్లలోకి చూసాడు

తలవంచుకుంది దేదీప్య

అతను తనను ప్రేమిస్తున్నాడు

ఆ బావన వింతగా ఆనందంగా ఉంది

ఇసుకలో గీతలు గీస్తూ కూర్చుంది

శివప్రసాద్ ఆమె చుబుకం పైకెత్తాడు

దేదీప్య కళ్లల్లో సిగ్గు తెరలు

దేదీప్యా నేను చెప్పింది నమ్ముతావా

దేదీప్య మాట్లాడలేదు

శివప్రసాద్ ఆమె చేతులను తన చేతిల్లోకి తీసుకున్నాడు దేదీప్య చేతులు చిన్నగా వణికాయి ఆ తెల్లని అందమైన మృదువైన సుకుమార హస్తాలను తన పెదవులకానించాడు

మత్తుగా హాయిగా ఉంది దేదీప్యకు

అంతలోనే తేరుకుని అడిగింది

అక్క ఎక్కడుంది అక్కను చూడాలి అక్కతో మాట్లాడాలి అక్కను మా ఇంటికి తీసుకెళ్లాలి కూతురుకోసం విలపిస్తున్న అమ్మానాన్నలను ఓదార్చాలి అప్పుడే నా నిర్ణయం చెబుతాను అంది దేదీప్య

శివప్రసాద్ ఆలోచనలో పడ్డాడు

మళ్లీ అడిగింది దేదీప్య

దేదీప్యా చాలా టైమయింది రేపు ఇంటికిరా

శిరీష నీకోసం ఎదురు చూస్తుంది అంతా వివరంగా చెబుతాను ప్లీజ్

అతని అభ్యర్ధనను కాదనలేకపోయింది

చీకటి పడడంతో జనసమ్మర్ధం బాగా తక్కువయింది

ఇద్దరూ లేచారు శివప్రసాద్ ప్రక్కన దేదీప్య

శివప్రసాద్ దేదీప్య చేతిని వదలలేదు

అతని చేతిలోంచి తన చేతిని తీసుకోవాలనే ఆలోచన కూడా కలగలేదు దేదీప్యకు

* * *

36

శిరీష అక్క కూతురనే నిజం తెలిసిన క్షణంనుండి దేదీప్యకు కలిగిన ఆనందం అంతా ఇంతా కాదు శిరీషపై మరింత ప్రేమ అబిమానం కలిగాయి ఇదే రక్తసంబంధం అనుకుంది

శిరీషను చూడాలి

శిరీషను గుండెలకు హత్తుకోవాలి

పిచ్చి తల్లికి జ్వరం తగ్గిందో లేదో

ఆ రోజు స్కూలుకు సెలవు పెట్టింది శివప్రసాద్ ఇంటికి బయలుదేరింది

ఇంటికెళ్ళేసరికి శివప్రసాద్ శిరీషను ఆడిస్తున్నాడు

టీచర్ అంటూ పరుగెత్తుకుని వచ్చిన శిరీషను ఎత్తుకుని ముద్దులు కురిపించింది దేదీప్య

టీచర్ మీరు మా ఇంటికి రాలేదేం అడిగింది శిరీష

లేదమ్మా ఖాళీలేక రాలేదు నీకు జ్వరం తగ్గిందా

తగ్గింది టీచర్ నాకోసం డాడీ ఆఫీసుక వెళ్ళలేదు

శిరీష మాటలకు శివప్రసాద్‌ను చూసింది దేదీప్య

అతని హృదయంలో ఏదో తెలియని ఒ ధ

మాట్లాడలేదు దేదీప్య

టీచర్ ఈ రోజు నా దగ్గర ఉండరూ

ఆ చిన్నారి శిరీష మాటను కాదనలేకపోయింది

అక్క గురించి తెలుసుకోవాలి

శివప్రసాద్ బలవంతంమీద మధ్యాహ్నం అక్కడే బోజనం చేసి శిరీషతో కబుర్లు చెప్పుతూ కూర్చుంది కబుర్లు చెబుతూ జో కొడుతుంటె నిద్రపోయింది శిరీష

దేదీప్య శివప్రసాద్ గదిలోకి వెళ్ళింది

శివప్రసాద్ కుర్చీలో పుస్తకం చదువుతూ కూర్చున్నాడు

దేదీప్య అతని చేతిలోంచి పుస్తకం లాక్కొని ఎదురుగా కూర్చోంది చెప్పండన్నట్టు

దేదీప్యా జరిగినదంతా చెబుతాను విని బరించగలవా ఎందుకిలా జరిగిందని అడగవద్దు నువ్వు బాదపడి ఆ బాధలో నాకు దూరంగా వెళ్ళనని ముందు మాటివ్వు అన్నాడు చేయి చాచి

దేదీప్య ఒక్కక్షణం ఆలోచించి అతని చేతిలో చేయివేసింది

శివప్రసాద్ ఆ చేతిని అలాగే పట్టుకుని ముద్దు పెట్టాడు

దేదీప్య వారించలేదు

శివప్రసాద్ కొంత సేపయిం తర్వాత ఆమె చేతిని వదలి చెప్పడం ప్రారంబించాడు

* * *

37

మా నాన్నగారు ఈ ఊరులో పేరు పొందిన డాక్టరు ఆయన హస్తవాసి మంచిదని అందరి నమ్మకం ఆ నమ్మకంతోనే పేరుకు పేరు డబ్బుకు డబ్బు సంపాదించారు మా అమ్మ అతనికి తగిన బార్య మూర్తీబవించిన మంచితనం అమాయ



కత్వం మా అమ్మ సొత్తు ఇంట్లో ఎవరికి చిన్న దెబ్బ తగిలినా అమ్మ చేసే రాద్ధాంతం ఇంతా అంతాకాదు అటువంటప్పుడు అమ్మను బుజ్జగించి ఆ బయాన్ని పోగొట్టి అన్నీ వివరించేవారు నాన్నగారు

అటువంటి ప్రేమ మూర్తులకు ఇద్దరబ్బాయిలు ఒక అమ్మాయి ఇంటికి పెద్ద అక్క సుస్మిత తరువాత అన్నయ్య ప్రమోద్ నేను

అక్కంటె అమ్మకు ప్రాణం

అన్నయ్యంటె నాన్నగారికి ఇష్టం

నేనంటే అందరికీ అబిమానం

చిన్నవాడినని నన్ను గారాబంగా చూసేవారు ఇంట్లో మాకేది కావాలంటే ఆ వస్తువులను నిముషాలమీద మా చేతుల్లో ఉంచేవారు నాన్నగారు అయితే ఎంత లాలించేవారో చదువు పట్ల మాలో ఏ మాత్రం నిర్లక్ష్యం కనబడినా అంత గట్టిగ మందలించేవారు అందుకే ఏనాడూ కూడా నాన్నగారికి కోపం వచ్చేలా ప్రవర్తించలేదు ఆడినంత సేపు ఆడి పుస్తకాలు దగ్గరకు వచ్చేసరికి మా దృష్టినంతా చదువుమీద కేంద్రీకరించే వాళ్ళం

మమ్మల్ని పెద్ద చదువులు చదివించాలని నాన్నగారి తాపత్రయం

అబ్బాయిలిద్దరినీ డాక్టర్లను చేయాలి అనేవారు నాన్నగారు

వీళ్ళేదు మిమ్మల్ని చూస్తున్నాను కదా ఎప్పుడూ హాస్పిటలు పేషెంట్లు రోగాలు బయట ప్రపంచం గురించి పట్టించుకోరు అర్ధరాత్రి అపరాత్రి ఎండా వానలేదు ఎవరు పిలిస్తే వాళ్ళతో పరుగెత్తడం క్షణం తీరిక ఉండదు ప్రమోద్‌ను చదివిస్తే చదివించండి కానీ శివప్రసాద్‌ను మాత్రం వద్దు వాడు పెద్ద ఆఫీసరవ్వాలి ఒక కొడుకు డాక్టరు మరో కొడుకు ఆఫీసరు

అనేది అమ్మ

నాన్నగారు నవ్వి ఊరుకునేవారు

పి యు సి పాసయిం తర్వాత అక్కకు పెళ్ళి చేశారు

ఆ సంవత్సరం కారు కొన్నారు

మన పిల్లలు రాజరీవిగా కాలేజీలకు వెళ్ళాలి అనేవారు నాన్నగారు

ఆ సంవత్సరం ఇంట్లో చాలా మార్పులు జరిగాయి

ప్రమోద్ మెడిసిన్ ఫైనలియర్‌లో ఉన్నాడు

దేదీప్య

నేను ఎం కాం చదవడానికి యూనివర్శిటి మెట్లెక్కాను

ఒక రోజు సడన్‌గా నాన్నగారికి గుండెపోటు వచ్చింది మేమెంతో కంగారు పడ్డాం కానీ విధి మా కుటుంబం సుఖసంతోషాలను చూసి ఓర్వలేక పోయింది ఆ రాత్రి గుండెపోటు సివియర్‌గా వచ్చి చనిపోయారు

అతని గుండెలమీద పడుకుని కదలు కబుర్లు వినే మాకు ఆ గుండె దూరమయిందని విల విలలాడి పోయాం

నాన్నగారు పోవడం అమ్మకు ఒక షాక్

అమ్మలోకం అంతా నాన్నగారే

ఆ లోకం శూన్యమైంది

ఆ వేదన ఎక్కువయింది

మమ్మల్ని మేము ఓదార్చుకుంటూ అమ్మను ఓదార్చే వాళ్లం

చిన్న పిల్లలా ఏడుస్తున్న అమ్మను లాలించే వాళ్లం

అమ్మచేత గోరు ముద్దలు తిన్నాం ఆ అమ్మకు బలవంతంగా మేము అన్నం తినిపించేవాళ్లం

అక్క అన్నయ్య నేను అమ్మను కంటికి రెప్పలా చూసుకున్నా నాన్నగారి జ్ఞాపకాలు ఎంత ప్రయత్నించినా ఆమెనుండి దూరమయ్యేవికావు

బెంగతో మంచం ఎక్కింది అమ్మ

రాత్రుళ్ళు అమ్మ కలవరింతలు నిద్రలో ఏవండీ ఏవండీ అంటూ నడిచి వెళ్లిపోయేది అమ్మ మా కంగారు అంతా ఇంతా కాదు

అమ్మను మామూలుగా మనిషిగా చెయ్యాలని తాపత్రయ పడ్డాం ఎన్ని మందులు వాడినా అవి అమ్మను ఒక దారిలోకి తీసుకురాలేదు శారీరకంగా అమ్మకు ఏ జబ్బూ లేనప్పుడు మందులు ఎం చేస్తాయి బెంగ ఆ బెంగతో అమ్మ చిక్కి సగమైంది మేమెంత ప్రయత్నించినా కన్నీరు మున్నీరుగా విలపించినా అమ్మను రక్షించుకోలేక పోయాం నాన్నగారు పోయిన ఆరునెలలకు అమ్మ మమ్మల్నందరిని విడిచి నాన్నగారి దగ్గరకు వెళ్లి పోయింది

ఇంట్లో భయంకరమైన నిశ్శబ్దం

పెద్ద దిక్కు లేదు

మా మామయ్యగారు అంటే శిల్ప-నాన్నగారు వారానికొకసారి వచ్చి మా యోగక్షేమాలు చూసి వెళ్లేవారు అక్క ఎన్నాళ్ళు మా దగ్గరుంటుంది అక్క సంసారం చూసుకోవాలి కదా అయినా రెండు నెలలకొకసారయినా వచ్చేది అమ్మ పోయింతర్వాత అక్కే అమ్మగా ఓదార్చేది

ఇంట్లో ఆయా వంట చేసేది

ఇద్దరం కాలేజీకి వెళ్లి వస్తున్నాం

అన్నయ్య మెడిసన్ పూర్తయింది

ఒక రోజు అంటే సుమారు ఏడు సంవత్సరాల క్రితం అన్నయ్యా స్నేహితులింటికి వెళ్లి వస్తుంటే అప్పుడే కాలేజినుండి వస్తున్న ఒక అమ్మాయి కనిపించింది మొదటి చూపులోనే ప్రేమ ఉద్భవిస్తుందంటారే అలాగే జరిగింది అందంగా నాజూగ్గా ఉన్న అమ్మాయి రూపం అన్నయ్య గుండెలో చోటు చేసుకుంది

అయితే ఆ అమ్మాయి ఎప్పుడూ తలవంచుకుని నడిచేది అంత రిజర్వ్డుగా ఉండే ఆ అమ్మాయిని ప్రేమించాలని పెళ్లి చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చాడు ఆ అమ్మాయి ప్రేమకోసం పరుగులు తీసాడు

ఒక రోజు ధైర్యంచేసి ఆ అమ్మాయితో మాట్లాడేడు స్వతహాగ అన్నయ్య అందంగా ఆకర్షణీయంగా ఉంటాడు అన్నయ్య చూపులతో ఆమె చూపులు కలిసాయి ఫలితం ప్రేమ ఆ ఇద్దరి హృదయాలలో నిండిపోయింది

రోజూ ఏదో ఒక టైములో కలుసుకుని మాట్లాడుకునే వాళ్ళు

ఈ ప్రేమ వ్యవహారమంతా అన్నయ్య నాకు తర్వాత చెప్పాడు ఒకసారి ఆ అమ్మాయిని పరిచయం చేసాడు ఆ అమ్మాయి పేరు అవంతి

ఆ సమయంలోనే హైదరాబాద్‌నుండి డాక్టర్ శ్యామలరావుగారు లెటరు వ్రాసారు అన్నయ్యకు వెంటనే రమ్మని డాక్టర్ శ్యామలరావుగారు మా నాన్నగారికి మంచి స్నేహితుడు అన్నయ్య మెడిసిన్ అయిం తర్వాత ఆయన దగ్గర కొంతకాలం ప్రాక్టీసు చెయ్యాలనుకున్నాడు అంతకుముందే అన్నయ్య అతనికి లెటరు వ్రాసాడు తర్వాత ఈ ప్రేమ వ్యవహారం ఇప్పుడు వెళ్లాలి ఎలా ఆ అమ్మాయిని రోజు కొకసారైనా చూడకపోతే ఏదో పోగొట్టుకున్నట్టు ఫీలయ్యేవాడు

మళ్లీ వెంటనే వస్తానని చెప్పి హైదరాబాదు వెళ్ళాడు

అన్నయ్య వెళ్ళిన మర్నాడు నేను కాలేజినుండి వస్తుంటే అవంతి దార్లో కనిపించింది ఆమెను చూస్తుంటే ఆమెపై నా కొక రకమైన అభిమానం గౌరవం ఏర్పడ్డాయి ఇంటికి రమ్మన్నాను ఆమె ముందు సంశయించింది

వదినగారూ రేపైనా మీరు మా ఇంటికి రారా

అప్రయత్నంగా అన్నాను నేను

వదిన అనే పదం నా నోటినుండి రాగానే ఆమె ఆశ్చర్యంతో అంతకు మించిన సంతోషంతో నా వైపు చూసింది నా మాట కాదనలేక ఇంటికి వచ్చి కాఫీ త్రాగి వెళ్ళిపోయింది

తర్వాత నెల రోజులకు హైదరాబాదు నుండి అన్నయ్య వచ్చాడు వెంటనే అవంతిని పెళ్ళి చేసుకోవాలని చెప్పాడు అవంతి ముందు కంగారు పడింది ఆ సమయంలోనే అవంతి వాళ్ళ నాన్నగారు పెళ్ళి సంబంధం తీసుకొచ్చారని చెప్పింది

అవంతీ నేను వెళ్ళి మీ నాన్నగారితో మాట్లాడుతాను

అన్నయ్య మాటలకు అడ్డుపడింది అవంతి

మా నాన్నగారు పరమ చాందసులు కులం పట్టింపు ఎక్కువ ఈ విషయం తెలిస్తే అసలు ఒప్పుకోరు దయచేసి మీరు రావొద్దు నేనే నాన్నగారిని ఒప్పిస్తాను అంది అవంతి

అన్నయ్య సరేనన్నాడు

రోజులు గడుస్తున్నాయి

అన్నయ్య హైదరాబాదు వెళ్ళాడు

అవంతి డిగ్రీ పూర్తయింది

ఆరోజు అప్పుడే వచ్చిన అన్నయ్య దగ్గరకు వచ్చింది అవంతి

ఇంట్లో జరుగుతున్న గొడవంతా చెప్పింది

ఎట్టి పరిస్థితులలోనూ వాళ్ళ నాన్నగారు ఒప్పుకోరని కూడా చెప్పింది

అన్నయ్య ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చాడు

అవంతిని నాతో హైదరాబాదు తీసుకెళతాను అక్కడే పెళ్ళి చేసుకుని వస్తాం అన్నాడు అన్నయ్య నాతో ముందు అవంతి కంగారు పడింది రానంది అయితే అన్నయ్యే అభ్యర్థనకు ప్రేమకు అవంతి మనసు కరిగి పోయింది అన్నయ్యతో వెళ్ళాలనే నిర్ణయించుకుంది వాళ్ళను నేనే ట్రైన్ ఎక్కించాను

వారం రోజుల తర్వాత నేను హైదరాబాదు వెళ్ళాను స్నేహితుల సమక్షంలో డాక్టర్ శ్యామలరావుగారి దంపతులు అన్నయ్య అవంతిల వివాహం జరిపించారు

మరో రెండు నెలలకు అన్నయ్య దగ్గర నుండి లెటరు వచ్చింది వదిన తల్లి కాబోతుందని ఆనందంతో ఎగిరి గంతేసినంత పని చేసాను వెంటనే వెళ్ళాను పది రోజులు ఉన్నాను అన్నయ్య వదినల దాంపత్య జీవితం చూసి సంతోషంతో పొంగి పోయాను వదినంటే అన్నయ్యకు ప్రాణం అన్నయ్యే వదిన లోకం వాళ్ళిద్దరూ నన్ను చిన్న పిల్లవాడిగా భావించి కబుర్లు చెప్పేవారు అందరం కలిసి భోజనాలు చెయ్యాలనే వాళ్ళు

ఒకరోజు వదినతో అన్నయ్య అన్నాడు

అవంతీ ఒకసారి మీ ఇంటికి వెళదాం

వదిన భయపడింది

అమ్మో నాన్నగారి కోపం ఇప్పుడిప్పుడే తగ్గదు రేపు మనకు అబ్బాయో అమ్మాయో పుట్టితే వెళదాం మన పిల్లను చూసి తాతయ్య హుదాలో మురిసి పోయి అప్పుడు మనం చేసిన తప్పును క్షమిస్తారు ఇన్నాళ్ళూ బాధ పడ్డాం మరో కొన్ని నెలలు ఆగి వెళదాం అప్పటికి నాన్నగారి కోపం తగ్గుతుంది అంది వదిన

అన్నయ్య సరేనన్నాడు

అన్నయ్య హాస్పిటలుకు వెళ్ళి వచ్చేవరకూ నా కాలక్షేపం అంతా వదినతోనే ఒక్కసారి వదిన ఒక ఫోటో చూపించింది వదిన ప్రక్కన ఒక అమ్మాయి ఎవరని అడిగేను

నా చెల్లెలు దేదీప్య ఎంత తెలివైనదో తెలుసా


రోజూ తన చెల్లెలు అంటే దేదీప్య గురించే చెప్పేది

(ఇంకా ఉంది)



శరీర సౌష్ఠవం వికసిస్తుంది-అన్నీ సమకూర్చుకున్నట్లు.

ఒయాసిస్ సోప్.
ఇది మీ జీవితంలో విశ్వాసాన్ని నింపుతుంది. పాల తెలుపు, స్వచ్ఛమైన ఆకుపచ్చ, లైట్ పింక్ రంగుల్లో



భారతదేశపు ఒకే ఒక ప్రసిద్ధి చెందిన సోప్ పాల తెలుపు రంగులో.

ఒయాసిస్
టాయ్‌లెట్ సబ్బు.

ప్రతి క్షణంలో జీవితాన్ని అనుభవిస్తున్నట్లు, మీలో విశ్వాసాన్ని రేకెత్తిస్తుంది.

ఓస్వాల్ అగ్రో మిల్స్ లిమిటెడ్,
న్యూ ఢిల్లీ వారి నాణ్యమైన ఉత్పాదన.

ముసలితనం రాకుండా అస్లాన్ మహిమ !

రోమానియా దేశంలో ప్రెసిడెంట్ సియాజ్‌సుకు ఎంత పేరు ఉందో అతి సామాన్యులైన డాక్టర్ అనా అస్లాన్‌కు కూడ అంత పేరు ఉంది. ఆమెకు మంచి రాజకీయ పరిజ్ఞానం ఉంది కాని రాజకీయాలతో నిమిత్తం లేదు. ఆమె ముసలితనం రాకుండా నిరోధించడంపై గట్టి కృషిని చేసింది. ఆ కృషి ఫలితంగా "జెరోవైటల్-హెచ్3" అనే మందు రూపొందింది. దీనిని ఇంజెక్షన్ చేయవచ్చు లేదా క్రీముల మాదిరి శరీరానికి రాసుకోవచ్చు. మధ్య వయస్కులుగా కలకాలం ఉండడానికి ఈ మందు ఉపయోగపడుతుంది. ఈ మందును నేడు దాదాపు వంద దేశాల వారు వాడుతున్నారు. ముఖ్యంగా నలభై సంవత్సరాలకు పైబడినవారు ఈ మందు పట్ల ఎక్కువ మక్కువ చూపుతున్నారు. ఈ మందు కొనుగోలుపై వస్తున్న ఆదాయం తక్కువ కాదు. రొమానియా దేశపు ఆర్థిక వ్యవస్థ కేవలం ఒక వ్యక్తి ద్వారా పుంజుకోవడమనేది విచిత్రమనిపిస్తుంది!

వృద్ధాప్యం రాకుండా ఆపడం ఎవరితరమూ కాదు. అది ప్రకృతి సిద్ధంగా జరిగే చర్య. వయసు ముదిరేకొద్దీ జీవరసాయనిక క్రియాశీలత పడిపోవడం మామూలే. తత్ఫలితంగా హార్మోన్‌ల స్రావక శక్తి, ఎంజైమ్‌ల చర్యాశీలత, శక్తిని అందించే మాధ్యమిక పదార్థాల ప్రేరణా సామర్థ్యం- స్పష్టంగా తగ్గిపోతాయి. క్రొవ్వు పదార్థాలు విశ్లేషించబడవు. ఆకలి మందగిస్తుంది. రక్త ప్రసారంలో లోటు ఏర్పడుతుంది. గుండె దడ పెరుగుతుంది. నీరసం, ఆయాసం తప్పనిసరిగా సంభవిస్తాయి. వీటన్నింటి సమిష్టి కలయిక వల్ల పండుటాకులా రాలిపోవడం జరుగుతుంది. అయితే అస్లాన్ పద్ధతి అయత్నకృతంగా జరిగే ఈ వృద్ధాప్యపు చర్యలను నియంత్రిస్తుంది. కండరాలకు, నరాలకు, శరీర అవయవాలకు (జన్యు పదార్థపు అణు స్థాయిలో!) తగిన శక్తిని అందించే "జెరోవైటల్" ప్రపంచ ప్రముఖుల ప్రశంసలు పొందినట్టిది. ఈ అంశానికి సంబంధించి బూచరెస్ట్‌లోని "జెరెన్‌టాలజి మరియు జీరియాట్రిక్స్ సంస్థ"లో ఇంకా పరిశోధన కొనసాగుతోంది. ఈ సంస్థకు మూలం అస్లాన్ అన్న సంగతి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు.



అస్లాన్

బూచరెస్ట్ పట్టణం పొలిమేరల్లో ఫ్లోరా అనే హోటల్ ఉంది. అందులో ముసలితనం రాకుండా నిరోధించుకోవడానికి చికిత్స జరిపే ప్రత్యేక సౌకర్యాలున్న అస్లాన్ క్లినిక్ ఉంది. ఇందులో "జెరోవైటల్" ఉపయోగించడమే కాక మర్దన, ప్రత్యేక శాస్త్రీయ స్నానాలు, వ్యాయామాలు, ముడతలు కనిపించకుండా చేసే "బ్యూటిఫికేషన్" ప్రక్రియలు అన్నీ ఉన్నాయి. అన్నింటికంటే ముఖ్యం మానసికోల్లాసం! కుర్చీలు ఎర్రటి రంగులో ఉంటాయి. ఎరుపు ప్రేమను చిగురింపజేస్తుందట! డోర్ కర్టన్‌లు ఊదారంగులో ఉంటాయి. ఊదా రంగు ప్రేమకు ప్రేరణను కలిగిస్తుందట! ఇలాగే డయినింగ్ హాలులోని ఆరంజ్ కలరు ఆకలిని పెంచుతుందని, పడక గదులలోని గోధుమ, తెలుపు రంగులు మనస్థిమితాన్ని కలిగించి మంచి నిద్రకు దారి చూపిస్తాయని అస్లాన్ అనుచరులు తెలుపుతున్నారు. మనసునుబట్టే వయస్సని మనవారు కూడ చెప్పే ఉన్నారు కదా!

డాక్టర్ అనా అస్లాన్ వయస్సు 87 సంవత్సరాలైనా 60 సంవత్సరాల వయస్సప్పటి ఉల్లాసం, చలాకీతనం ఆమెకున్నాయి. 27 సంవత్సరాల వయస్సును జయించడానికి "జెరోవైటల్ - హెచ్3" కారణమని చెప్పడానికి సందేహం లేదు. అస్లాన్ చికిత్సవల్ల ఎందరో వృద్ధులు మధ్య వయస్సును అనుభవించడం జరుగుతోంది. అందుకు అస్లాన్ ఎంతైనా అభినందనీయురాలు!

–డా. గుమ్మనూరు రమేష్‌బాబు

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆంధ్రప్రదేశ్ రిపర్టరీ థియేటర్‌వారు ఇటీవల శాసన మండలి సభ్యత్వాన్ని స్వీకరించిన శ్రీ రావుగోపాలరావును అభినందించిన సందర్భంగా నిర్మాత శ్రీమతి సీతా పద్మరాజు "బుద్ధుడి కంచు విగ్రహాన్ని" బహూకరిస్తున్నప్పటి చిత్రం. శ్రీ ఆర్. కృష్ణ, శ్రీ పి. ఐ. ఆర్. కె. ప్రసాద్‌గార్లని ఈ చిత్రంలో చూడవచ్చు.



ఇంతకీ ఇదే జాతి??

రామినేని ఫణి



"ఏవండీ ఈ వార్త విన్నారా" అంటూ మా శ్రీమతి వంట గదిలోనుంచి వచ్చింది

ఏమిటే అన్నాను పేపరు చదువుకుంటూ

మన ఎదురింటి రామనాదంగారి కూతురు లతకి మూడో నెలట

ఎవరు చెప్పారు అన్నాను పేపరు మడుస్తూ

ఎవరైతేనేవండీ వీధి వీధంతా కోడై కూస్తుంది

అహా అన్నాను పేపరు మళ్ళీ విప్పుతూ

ఇలాంటి విషయాలలో నాకు మహా చిరాకు పక్కింటి పంకజాక్షి లేచిపోయింది ఎదురింటి ఎల్లమ్మ మొగుడ్ని కొట్టింది అనే ఈ కబుర్లు అంటే నాకు మొదటినుంచి కోపం వాళ్ల పరిస్థితుల్లో వాళ్లు ఆ పని ఎందుకు చేసారో అని సమీక్ష చేయాల్సి వచ్చినపుడు ఒక్కోసారి మన అంచనా పొరపాటేనని కూడా అనిపిస్తుంది ఏ విషయమ్మైనా నిర్ధారణగా తెలియకుండా నమ్మే అలవాటు నాకు లేదు

మొన్నీ మధ్య చౌదరిగారబ్బాయితో తిరుగుతూ సినిమా హాలు దగ్గర కనిపించింది కడుపు రాదంటే ఎందుకురాదు అంది

సావిత్రి తొందరపడి మనం ఎవర్ని అనకూడదు నువ్వన్నదే అబద్ధం అయితే ఒకమ్మాయి జీవితంలో అనవసరంగా అపవాదు వేసిన వాళ్లమవుతాం ఇలాంటి మాటలు చెప్పేవాళ్లను కూడా మనం ప్రోత్సహించకూడదు అన్నాను మా శ్రీమతి ముఖం కొంచెం కోపంతో ముడుచుకుంది ఆమె ఉత్సాహం మీద నీళ్ళు చల్లినట్లు అన్పించింది మూతి ముడుచుకొని లోపలికి వెళ్లిపోయింది తరువాత కాఫీ తీసుకు వచ్చి నాముందు బల్లమీద పెట్టి మౌనంగా వెళ్లిపోయింది

నేను కాఫీ సిప్ చేస్తూ ఎదురింటి వంక చూసాను నాకు తెలిసినంతలో లత చాల ఒద్దికైన పిల్ల అమాయకురాలు తలవంచుకొని కాలేజికి వెళ్తుందే తప్ప తలఎత్తి వెలికివేషాలు వేసే గుణం ఆమెలో మచ్చుకు కూడా కన్పించదు ఆ కాలనీలో పదిహేను యిళ్ళు వున్నాయి అందులో రామనాథం యిల్లు ఒకటి

కాఫీ తాగటం పూర్తిచేసి కప్పు సాసరు బల్లమీద-పెట్టాను నా కిష్టమ్మైన పనామా సిగరెట్ వెలిగించాను పేపరు విప్పాను

ఇంతలో కాకులు గోలగోలగా అరవటం వినిపించింది తల ఎత్తి చూసాను కాకులు కరెంటు తీగెల మీదనుంచి ఎగురుతున్నాయి నేను గబగబ బయటికి వచ్చి చూసాను ఓ కాకిపిల్ల కరెంటు స్థంబం ప్రక్కనపడి వుంది అది చచ్చిపోయినట్లుంది పాపం కాకిపిల్ల తెలియక స్థంబం మీద వాలివుంటుంది స్థంబం ఎర్తై షాక్ కొట్టి చచ్చిపోయి వుంటుంది కాకులు గోల గోలగా అరుస్తున్నాయి వీధి వెంట వెళ్లే మనుష్యుల తల మీద కోపంగా తంతున్నాయి కాకి బాష వచ్చుంటే నాకు వాటి బాధ అర్ధమయ్యేది నేను మళ్లీ లోపలికివచ్చి కూర్చున్నాను

ఇంతలో మా శ్రీమతి స్నానానికి నీళ్ళు పెట్టాను అనేసరికి యిక లేవక తప్పిందికాదు అందులో ఆ రోజు ఆదివారం ఆఫీసులేదు

ఆ ఉదయం బజారుకు వెళ్లి వస్తున్నప్పుడు చౌదరిగారబ్బాయి సుదర్శనం మోటారుబైకు మీద దూసుకుంటూ వెళుతున్నాడు నాకు ఉదయం మా శ్రీమతి చెప్పిన విషయం జ్ఞాపకం వచ్చింది కుర్రాడు టక్ చేసుకుని నల్ల కళ్లద్దాలు పెట్టి మాంచి ఫోజులో బండి లాగిస్తున్నాడు కుర్రతనం వేగ-వంతంగానే వుంటుంది

ఇంతలో దారిలో నాకు ప్రకాశరావు కన్పించాడు ఆయన కాలేజీలో హిస్టరీ లెక్చరర్ రామనాదంగారి, యింటి ప్రక్కనే యిల్లు

మాష్టారు,మీకీ విషయం తెల్సా

ఏమిటి? అన్నాను

రామనాథం గారమ్మాయికి మూడోనెల పెళ్లి కాకుండానే ఈ కాలంలో ఆడపిల్లలు బరితెగించేస్తున్నారు

మీ కెవరు చెప్పారు అన్నాను

ఒకరు చెప్పాల్సిందేవిటండీ! కాలనీ కాలనీ అంతా అనుకుంటున్నారు

నేనేం మాట్లాడలేదు ప్రకాశం చెప్పుకు పోతున్నాడు

లత మా కాలేజీలోనే ఇంటర్మీడియట్ చదువుతుంది ఆ పిల్ల మగాళ్లతో మహా క్లోజ్‌గా వుంటుంది మన చౌదరి గారబ్బాయితో కలసి కాలేజి ఎగొట్టి సినిమాలు షికార్లు ఓహ్ వాళ్ల సరదాలకు అంతులేదు

ఒక లెక్చరర్ అట్లా మాట్లాడటం నాకు బాధ కలిగింది నేను ముందుకు కదిలాను

వస్తాను మేష్టారు అంటూ ఆ వార్తను మరెవరికో అంటించటానికన్నట్టు గబగబా వెళ్లి పోయాడు

నేను యింటికొచ్చాను రామనాదంగారి యింటి వంక చూసాను వరండాలో ఎవ్వరూ కనిపించలేదు రామనాదంగారు పరువుకు ప్రాణంపెట్టే వ్యక్తి ఆ కాలనీ అంతటిలో నిప్పునుకూడా కడిగేంత ఆచార వంతుడు వృత్తి పౌరోహిత్యం ఊర్లో పురోహితుడుగా ఆయనకు మాంచి డిమాండ్ వుంది శాస్త్రం తెల్సిన వ్యక్తిగా మంత్రాలు బాగా వచ్చిన వ్యక్తిగా ఆయనకు మంచి గుర్తింపు వుంది అలాంటి ఆయనకు ఎంత కష్ట మొచ్చిందో!

సాయంకాలం చిన్నాడు సంతోష్‌ను తీసుకొని పార్కుకు వెళ్లాను వాడు అక్కడున్న పిల్లలతో కలిసి ఆటల్లో పడిపోయాడు ప్రశాంతంగా వుండటం కోసం నేను ఎప్పుడూ కూర్చొనే చివర బెంచీ మీద కూర్చున్నాను అక్కడ గోల తక్కువ చెట్లు పూల మొక్కలు ఆ చక్కటి పచ్చిక అక్కడ అందంగా ప్రకృతి వుంటుంది అందుకే నేనెప్పుడు పార్కుకి వెళ్లినా ఆ బెంచీ మీద కూర్చుంటాను

యింతలో ఎవరో చిన్నగా ఎడుస్తున్నట్లు శబ్దం అయ్యింది నాకు కొంచెం దూరంలో పొదల్లో స్త్రీ పురుషులు కూర్చొని వున్నారు పాపం ఆ అమ్మాయి ఎడుస్తుంది

పీజ్ లతా ఎడవకు నేను చెప్పినట్లు చెయ్యి ఎవరిదో మగ కంఠ

నావల్లకాదు ఆ ఘోరం నేను చేయలేను

మరి ఎలా? మా నాన్న మన పెళ్లికి ఒప్పుకోడు

మనం ఎక్కడికైనా వెళ్లిపోదాం ఆడగొంతు

ఇంతకీ ఇదే జాతి ?

నా పరిస్థితి అర్థం చేసుకో కొంచెం కాలం ఓపిక పట్టు

మళ్లీ ఆమె వెక్కిళ్ల శబ్దం

ఈ రోజు నాన్న యింట్లోనుంచి బైట కదలొద్దు అన్నారు నాన్నకు నా విషయం పూర్తిగా తెలిసింగి నీతో నా పెళ్లి విషయం తేల్చుకోటానికే వచ్చాను

ఫీజ్ లతా నన్ను క్షమించు నాకు ఉద్యోగం కూడాలేదు

నన్ను అన్యాయం చేయకు నన్ను పెళ్లి చేసు కుంటానని మాట యిచ్చావ్

నిజమే

కొంచెం సేపు నిశబ్దం ఆమె బాదపడుతున్నట్లు వుంది

ఇదుగో ఈ డబ్బు తీసుకో!

చీ నీవింత నయవం ..చకుకోలేదు ఆఖరికి నన్ను నన్ను డబ్బుతో కొలుస్తున్నావన్నమాట

ఎదో విసిరికొట్టిన చప్పుడు ఆమె విసురుగా లేచి బయటికి వెళ్లింది ఆమె వెడుతుండగా చూసాను ఆమె రామనాదంగారి కూతురు లత ఉప్పెనలా వస్తున్న దు ఖాన్ని ఉగ్గబట్టుకొని వెళ్లిపోయింది

యింతలో సుదర్శనం బయటికి వచ్చాడు నాకు ఆ క్షణంలో అతన్ని చంపెయ్యాలన్నంత కోపం వచ్చింది కానీ నన్ను నేను కంట్రోలు చేసుకున్నాను

మనస్సు మహాబాదగా తయారైంది. యింటికి సంతోష్‌ను తీసుకొని వచ్చేశాను బోజనంచేసి పడక కుర్చీలో పడుకన్నాను రేడియోలో నుంచి ఏదో నాటకం ప్రసార మౌతుంది నా ఆలోచనలు లత

ఇటీవల విశాఖపట్నంలో శారదా ఫైన్ ఆర్ట్సు వార్షికోత్సవ సభకి ముఖ్య అతిదిగా వచ్చిన సూపర్ హారోయిన్ జయసుధకి మెమొంటో బహూకరిస్తున్న కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యుడు శ్రీ టి సుబ్బరామిరెడ్డి



చుట్టూ తిరుగుతున్నాయి

గడియారం తొమ్మిది గంటలు కొట్టి మౌనంగా వుండిపోయింది

ఇంతలో రామనాదంగారు ఆతృతగా వచ్చారు

మా అమ్మాయి లత మీ ఇంటికేమన్నా వచ్చిందా? అన్నారు

లేదు అన్నాను

కాలనీలో ఎక్కడాలేదు సాయంకాలం వాళ్ల స్నేహితురాలింటికి వెళతానని బయల్దేరింది యింత వరకూ యింటికి రాలేదు ఆయన గాబరాగా వున్నాడు

అంటే లత యింటికి యింకా రాలేదన్న మాట పార్కు నుంచి యింటికి చేరలేదన్నమాట అయితే లత ఎక్కడకు వెళ్లింది?

మీ చుట్టాలింటికి వెళ్లిందేమో అన్నాను

దానికి బంధువుల యింటికి వెళ్లే అలవాటులేదు దీనంగా అన్నాడు రామనాదం నిరాశతో బయటికి నడిచాడు కాలనీలో లైట్లు వేసి వున్నాయి

నేను వస్తున్నాను మాష్టారూ అన్నాను పాంట్ షర్ట్ వేసుకుని బయటికి నడిచాను మా శ్రీమతి వెళ్ల వద్దన్నట్లు కళ్లతో హెచ్చరించింది నేను లెక్క చేయలేదు

ఆ రాత్రి నేను రామనాదం ఊరంతా ఆటోలో తిరిగాం బస్టాండు రైల్వే స్టేషను పార్కులు అన్నీ తిరిగాం బంధువుల యిళ్లన్నింటిని తిరిగాం అందరికి లత కనిపించటం లేదనే హాట్ న్యూస్ తెలిసి పోయింది పన్నెండింటికి నీరసంగా యింటికి చేరు కున్నాం కాలనీ వాళ్లంతా మేలుకొని మాకోసం ఎదురు చూస్తున్నారు లత యింటికి రాలేదు ప్రకాశం లెక్చరర్ వచ్చి

లత దొరికిందా? అని అడిగాడు

రామనాదంగారు ముఖం వివర్ణమై పోయింది ఆయన బాదతో యింటిలోకి వెళ్లారు ఆయన బార్య చిన్న కొడుకు ఆతృతగా చూస్తున్నారు భర్త ముఖం చూడగానే ఆమెకు పరిస్థితి అర్థం అయింది ఆమె కళ్లల్లో కన్నీళ్లు తిరిగాయి


ఏమ్మై ఉంటుందో! చౌదరిగారబ్బాయి యింటికి వెళ్లక పోయారా?

ఓ ఆండాళమ్మగారి అవాకు

పార్కులూ రైల్వే స్టేషన్లు వెతికారా? మరో సుబ్బారావు అన్నాడు

వయసొచ్చిన ఆడపిల్ల అర్థరాత్రిదాకా యింటికి రాలేదంటే పెద్ద కదే వుంటుంది వనజాక్షి వాక్కు

నేను వెనక్కి తిరిగి నిప్పులు చెరిగే కళ్లతో చూసాను అందరూ మౌనంగా వాళ్ల వాళ్ల యిళ్లల్లోకి వెళ్లి పోయారు తలుపులు బిగించు కున్నారు కూతురు కనపడకుండా పోయేసరికి వీళ్లకు రామనాదం పట్ల సానుభూతి కూడాలేదు కాకుల్లా పొడుస్తున్నారు లోకం ఎంత విచిత్ర మ్మైనది



ధర్మపథం

హనుమంతునకాపేరెలావచ్చింది?

రామ భక్తుడైన వానరోత్తమునికి ఆంజనేయుడు మారుతి హనుమంతుడు అనే పేర్లు ప్రసిద్ధంగా ఉన్నవి అంజనా పుత్రుడైనందున ఆంజనేయుడైనాడు వాయుదేవుని అనుగ్రహం వల్ల కలిగినందున మారుతి అయినాడు హనుమంతుడనే పేరు ఎలా వచ్చిందని కొందరు ప్రశ్నించవచ్చును దానికి సమాదానంగా ఈ విషయాన్ని గ్రహించాలి

ఆంజనేయుడు పుట్టిన వెంటనే ఎర్రని పండని బ్రాంతిపడి సూర్యుణ్ణి పట్టుకున్నాడు అది సూర్య గ్రహణ సమయమైనందున సూర్యుణ్ణి పట్టుకొనుటకు రాహువక్కడికి వచ్చి తనకంటె ముందుగా మరొకడు వచ్చి సూర్యుణ్ణి పట్టినందుకు ఆశ్చర్య పడ్డాడు నోరు కాలినందున మారుతి సూర్యుని విడిచి నల్లని పండనుకొని రాహువును పట్టుకొన బోయాడు రాహువు బయపడి పారిపోయి ఇంద్రుణ్ణి సమీపించి నీవు చేసిన నియమాన్ననుసరించి నేను సూర్యుణ్ణి పట్టబోగా అక్కడ మరొక రాహు వున్నాడు ఇది ఎలా జరిగింది? అని అడిగాడు వెంటనే యింద్రుడువచ్చి కోపించి ఆంజనేయుని హనువుపై తన వజ్రాయుదాన్ని ప్రయోగించాడు కొండలను పిండి చెయ్య గల ఆ వజ్రాయుదపు దెబ్బకు ఆంజనేయుని హనువు – దౌడ – చెక్కు చెదరలేదు కాని మారుతి మూర్ఛపోయాడు అప్పుడు వాయుదేవుడు అతణ్ణి తీసుకొని ఒక పర్వతగుహ లోనికి పోయి లోకాలలోని వాయువును – ఇంద్రునిపై కోపంతో స్తంబింప జేశాడు ప్రజలంతా ఉక్కిరి బిక్కిరి అయి కొన ఊపిరితో ఉండవలసి వచ్చింది ఈ ప్రమాదాన్ని చూచి ఇంద్రుడు బ్రహ్మ వద్దకు పోయి మొర పెట్టుకున్నాడు బ్రహ్మ ఇంద్రాదులతో వాయు దేవుడున్న గృహ వద్దకు వెళ్లాడు అతడు బ్రహ్మను గౌరవించాడు ఏడీ ! నీ కొడుకును తీసుకొనిరా అని అడగగా అతడు ఆంజనేయుణ్ణి తెచ్చి బ్రహ్మకు అప్పగించాడు బ్రహ్మ అతణ్ణి తొడపై ఉంచుకొని శరీరం నిమురగా ఆంజనేయుడు మూర్ఛ నుండి తేరుకొన్నాడు వాయుదేవుడు పరమానంద బరితుడై లోకమంతటా వాయువు సంచరించేట్లు చేశాడు లోకోపద్రవం తప్పి పోయింది

బ్రహ్మదేవుడు ఆంజనేయునికి అపారమైన బలశక్తులూ చిరాయుస్సు వరాలుగా ఇచ్చాడు ఇంద్రుడు నీ హనువు వజ్రాయుదంవల్ల కూడా చెక్కు చెదరలేదు కావున నీకు హనుమంతుడనే పేరు ప్రసిద్ధమై ఉంటుంది ఇక మీద వజ్రాయుదం వల్ల ఎట్టి బాదా కలగదు అని ప్రశంశా పూర్వకంగా వరం ఇచ్చాడు అందువల్లనే ఆంజనేయునికి హనుమంతుడనే పేరు వచ్చింది అంతే కాదు అతనికి ఉన్న ఇతర నామములకంటె హనుమంతుడనే పేరే ఎక్కువగా వ్యాప్తి లోనికి వచ్చింది

–బులుసు వెంకటరమణయ్య

ఇంతకీ ఇదే జాతి ?

నేను ఇంట్లోకి వెళ్లాను మా శ్రీమతి ఏదో పత్రిక చదువు కుంటోంది

మీ కెందుకండీ ఆ శ్రమ వాళ్లు ఎప్పడో లేచిపోయి వుంటారు అని అన్నది

సావిత్రి గట్టిగా అరిచాను

బహుశా ఎప్పడు అలా అరిచి వుండనేమో! సావిత్రి బయపడింది

తొందపడి మాట్లాడకు ఆ తరువాత నువ్వే బాధ పడతావు

ఏం అలా అన్నారు అంది

లత లేచి వెళ్లి పోలేదు

మీ కెలా తెలుసు అంది

తెలుసు యింకేం అడక్కు అన్నాను బాధతో వెళ్లి పక్క మీద వాలిపోయాను

మరునాడు ఉదయం వీధిలో ఏదో గోల అవుతుంటే మెలుకువ వచ్చింది యింకా పూర్తిగా తెల్లవారలేదు మా శ్రీమతి తలుపు తెరిచి బయట నిలబడివుంది నేను ఏమిటి అన్నట్లు బైటకు వెళ్లాను కాలనీ అంతా లైట్లు వేసి వున్నాయి ప్రకాశ రావు సుబ్బారావు వనజాక్షి ఆండాళమ్మ అందరూ నిలబడి వున్నారు

ఏమిటి అన్నాను

లత శవం బావిలో దొరికిందట మా శ్రీమతి చెప్పింది నేను దిమ్మెర పోయాను కాలనీ చివర వున్న బావిలో నీళ్ళు తోడుకోటానికి వచ్చి చూస్తే శవం బావిలో తేలుతోందట నేను గబగబా బావి దగ్గరకు వెళ్లాను ఎవరో దిగి మంచం ద్వారా లత శవం బయటికి తీస్తున్నారు రామనాదంగారు ఏడుస్తూ ఒక వైపు నిలబడి పోయి వున్నారు ఆయన బార్య బాధను దిగమ్రింగుకుంటుంది

శవాన్ని బయటకు తీసారు నీరు తాగేసి ఉబ్బి వుంది అంటే పార్కు నుంచి సరాసరివచ్చి బావిలో పడింది అన్నమాట యింట్లో వాళ్లకు వీదిలో వాళ్లకు మొహం చూపించలేక ఈ దారుణాన్ని పాల్పడిందన్నమాట లత నా కళ్లల్లో కన్నీరు తిరిగింది

నేను కాలనీలో వాళ్లందరి వంక చూసాను వాళ్ల సిగ్గుతో తలవంచుకున్నారు అందరూ మౌనంగా వున్నారు

మమ్మల్ని అన్యాయం చేసావామ్మా లోకానికి మాకు ముఖం చూపించలేక నిన్ను నీవు శిక్షించుకున్నావామ్మా రామనాదం బార్య ఏడుస్తుంది నేను మౌనంగా అక్కడ నుంచి వచ్చేసాను తెల్లారిపోయింది మా శ్రీమతి కూడా ఎం మాట్లాడలేదు నాకు హటాత్తుగా ఉదయం జరిగిన సంగతి జ్ఞాపం వచ్చింది

తమ జాతిలో ఒక కాకి పిల్ల కరెంటు షాకువల్ల చచ్చిపోతే ఆ కరెంటు కనిపెట్టిన మనుష్యుల్ని కాళ్లతో తన్నాయి కాకులు అదే మన సమాజంలో ఓ అమాయకురాలు ఓ మోసగాడి మోసానికి బలై పోతే ఆ పిల్లనే కాకుల్లా పొడుస్తారు ఆ కుటుంబాన్ని చిత్రవద చేస్తారు అదే సమాజం మోసం చేసిన మగవాడ్ని ఒక్క మాట కూడా అనదు వీళ్లందరు కలసి వాడ్ని నిలేసి అన్యాయం జరిగిన అమ్మాయికి న్యాయం జరిగేట్లు చెయ్యొచ్చు కాని మనుషులు కాకులు కూడాకాదు కాకులైతే కనీసం అన్యాయం చేసిన వాడిమీద కలిసి కట్టుగా తిరగ బడతై ఇంతకీ యిదే జాతి! □

ఫాల్గుణి చైత్ర

బెంచీ ఎక్కిన పంతులమ్మ!


పాట్నాకు చెందిన గుర్జారీ హైస్కూలులో హిందీ టీచరుగా పని చేస్తున్న అనురాగ్ పాండే అనే పంతులమ్మ రోజూ స్కూలుకు ఆలస్యంగా వచ్చేదట కుర్రాళ్ళెవరైనా (ఆడపిల్లలైనా సరే) లేటుగా వస్తే ఆమెవారిని బెంచి ఎక్కించేదట విద్యార్థులంతా ఒకనాడు ఏకమై లేటుగా వచ్చిన ఆమెను బెంచీ ఎక్కి 15 నిముషాలు నిలబడాలని పంతం పట్టారట ప్రిన్సిపాలు కలుగజేసుకున్నా కుదరక చివరి కా అనురాగ్‌పాండే బెంచీ ఎక్కి నిల బడాల్సి వచ్చిందట

చేతికి దెబ్బ తగిలితే కు ని శస్త్రచికిత్స!

మహారాష్ట్ర కాందర్ అనే గ్రామంలో వో యువకుడు తన చేతికి దెబ్బ తగిలేసరికి మందుకు ఆసుపత్రికి వెళ్ళేసరికి ఆసుపత్రి సిబ్బంది అతన్ని సమర్యాదగా అతి అర్జంటుగా దియేటరులోకి తీసుకు పోయి కుటుంబ నియంత్రణ ఆపరేషను చేసి హాహా అని ఆనందించారట ఆ యువకుడు బాబోయ్ నేను చేతికి మందుకొచ్చిన బ్రహ్మచారిని నాయనోయ్ అని అంటున్నా వినిపించుకో లేదట వారు

కుక్క కాటుకి టీకామందు!

అలనాటి నుంచి నేటివరకూ కుక్క కాటుకు లూయీ పాశ్చర్ కనిపెట్టిన మందే శరణ్యమవుతోంది ఇటీవల ఫిలడల్ఫియా విస్టార్ సంస్థకు చెందిన వో శాస్త్రజ్ఞుడు తాను కొత్తగా వో మందు కుక్కకాటుకు కనుగొన్నానని ప్రకటించాడట ఈ మందు టీకావలె జబ్బుకు కూడా వేయవచ్చుని కుక్క కరవకపోయినా అంటీ డోట్‌గా కూడా దీనిని వేయించుకో వచ్చుని పశువుల క్కూడా యీ టీకా వేయవచ్చునని అన్నారట ప్రపంచంలో ఏటా వాతిక వేల మంది కుక్క కాటుకు చనిపోతున్నారట ఇందులో 10 వేలకు పైగా మన దేశపు సంఖ్యేనట □






సినిమా

కృష్ణ, ఎ కోదండరామిరెడ్డితో ఎం ఎస్ రెడ్డి భారీ చిత్రం "పల్నాటి సింహం"

మా కౌముదీ పిక్చర్స్ యూనిట్‌లో కోదండరామి రెడ్డి పరుచూరి సోదరులు చక్రవర్తి వేటూరి వి ఎస్ ఆర్ స్వామి కృషి చేయడం ఇదే తొలిసారి మారుతున్న ప్రేక్షకుల అబిరుచి దృష్ట్యా ఇప్పుడు అవసరమ్మైన కమర్షియల్ సక్సస్‌ను దృష్టిలో ఉంచు

కొని ఈ ఆరితేరిన సాంకేతిక నిపుణులకోసం ఆర్టిస్టులకోసం రెండేళ్ళుగా వేచి ఉన్నాను వీరి సమిష్టి కృషితో ఈ చిత్రం ఘన విజయాన్ని సాధించి తీరుతుందని ప్రత్యేకంగా నేను చెప్పవలసిన అవసరం లేదు పల్నాటి యుద్ధ చరిత్ర ప్రేరణతో చక్కని సాంఘిక విప్లవగాథని సాంఘిక విప్లవ-గాథను రూపొందించారు పరుచూరి సోదరులు సహృదయుడు హీరో కృష్ణ స్థాయిని మరింత పెంచే పాత్ర అన్నారు ఎం ఎస్ రెడ్డి ఈయన నిర్మించే పల్నాటి సింహం చిత్రానికి నవంబర్ 10న పాటల రికార్డింగ్‌తో పాటు షూటింగ్ కూడా ప్రారంబమ్మైంది జయసుధ రాధ శారద రాజ్యలక్ష్మి అన్నపూర్ణ సూర్యకాంతం సత్యనారాయణ జగ్గయ్య శ్రీధర్

శోభన్‌బాబు, సుహాసిని





మోహన్‌బాబు, మాదవి సంచలనం

చిరంజీవితో ఎ గోపాల క్రృష్ణారెడ్డి చిత్రం 'పులి"కి రాజ్ భరత్ దర్శకుడు

మా హీరోకి ఇది చాలా వెరైటీ అయిన పాత్ర నవరస బరితమ్మైన ఇతివృత్తం అన్నారు శ్రీ వెంకట కృష్ణా పిలిమ్స్ అదినేత ఎ గోపాలకృష్ణారెడ్డి నవంబర్ 15న ఈయన నిర్మించే పులి చిత్రానికి కె రాఘవేంద్రరావు తొలి క్లాప్ ఎ కోదండరామిరెడ్డి కెమెరా స్విచ్ ఆన్‌తో ప్రారంబోత్సవం జరిగింది చిరంజీవి రాధ రావు గోపాలరావు సత్యనారాయణ అల్లు రామలింగయ్య నూతన్ ప్రసాద్ శుబలేక సుదాకర్ మాలి అన్నపూర్ణ సంయుక్త పాత్ర ధారులు సత్యానంద్ వేటూరి చక్రవర్తి లోక్‌సింగ్ సాయికుమార్ వెళ్లస్వామి తార సాంకేతిక వర్గం-సి ఎ రమణ సహదర్శకుడు మోహన్ ప్రొడక్షన్ కంట్రోలర్ కె ఎ నరసయ్య ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ రాజ బరత్ దర్శకుడు

విశేషాలు

-జి. వి. జి.

శివకృష్ణ నూతన్‌ప్రసాద్ చలపతిరావు రమణారెడ్డి ప్రభృత తారాగణం భాస్కరరాజు శిల్పం మార్తాండ కూర్పు కృష్ణమోహన్‌రెడ్డి సహ దర్శకత్వం ఏ శివకుమార్‌రెడ్డి సహకార దర్శకత్వంతో కె ఎల్ ఎన్ శాస్త్రి ప్రొడక్షన్ ఇన్‌ఛార్జ్

'కొంగుముడి" మూడవ షెడ్యూల్

నవంబర్ 1 నుంచి 10 వరకు రెండవ షెడ్యూల్ ముగిసింది కేరళ ప్రాంతంలో డిసెంబర్ మొదటి వారంలో జరిగే మూడో షెడ్యూల్‌లో మూడు పాటలు పిక్చరైజ్ చేస్తాం అన్నారు విజయ బాపినీడు ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో ఆనం గోపాల కృష్ణారెడ్డి కందేపి సత్యనారాయణ నిర్మించే రాఘవేంద్ర సినీ క్రియేషన్స్ కొంగుముడి చిత్రంలో శోభన్‌బాబు సుహాసిని దీప చంద్రమోహన్ శ్రీధర్ రావుగోపాలరావు నూతన్‌ప్రసాద్ రమాప్రభ నిర్మల ఆదిగా గల వారు పాల్గొంటున్నారు కాశీవిశ్వనాద్ సంభాషణలకర్త వేటూరి గీతాలకు ఎస్ పి బాల-సుబ్రహ్మణ్యం స్వరకర్త ఎం వి రఘు ఛాయ కళాదర్ శిల్పం కె సత్యం కూర్పు రఘురాం ప్రొడక్షన్స్‌తో కె పి పి సత్యనారాయణ సమర్పిస్తారీ చిత్రాన్ని

కొంగు ముడి





భలే తమ్ముడు లో అశ్వని



కృష్ణ, అందరికంటే మొనగాడు'

శ్రీవారి శోభనం" లో ఎవరి ఒళ్ళు హూనం ?

సినిమా.

భైరవయ్య (రావి కొండలరావు) చివాలున పాపా రావు (వేలు) రెండు చేతులూ పట్టుకున్నాడు ఉభయ ఖర్చులూ పెట్టుకుని అయిదు రోజుల పెళ్లి జరిపిస్తా నల్లుడుగారూ! పాతిక వేల కట్న మిచ్చుకుంటా ఒక్కగా నొక్క పిల్ల దానికి అన్యాయం చేయకండి !

పాపారావు చేతులు విదిలించుకుని మీ పాతిక వేలూ తీసుకెళ్లి పాతరెయ్యండి ఆ మాట మా ఆవిడ వింటంటే- నన్ను రైలు కింద తోసేసి అది సైకిల్ కింద పడ్తుంది వెళ్లండి బాబూ! మీకూ మీ పెద్దలకి వెయ్యి వేల నమస్కారాలు అన్నాడు

పక్కనే ఉన్న రౌడీ (భీమరాజు) మాట యినట ల్లేదు యెయ్యనాండి ఓ పనయిపోద్ది? అన్నాడు

వేసెయ్యరా! అన్నాడు భైరవయ్య

కానివ్వండయ్యా! ఎలాగూ ఎదురు తిరగలేను ఈ బాడీ మీ క్కిచ్చేశాను బాదుకోండి అన్నాడు పాపా రావు అతన్ని రౌడీ పట్టుకున్నాడు

ఇంతలో భద్రాచలం (రాళ్లపల్లి) పరుగున వచ్చి ఆగండి! ఎవరయ్యా మీరు? మావాడి మీద దౌర్జన్యం చేస్తున్నారేమిటి? అన్నాడు

భద్రాచలం! వీళ్ళు నన్ను చంపేస్తున్నార్రా! నువ్వెప్పుడొచ్చావ్? అడిగాడు పాపారావు

ఇప్పుడే వస్తున్నారా! అవునూ- టిక్కెట్లు కొన్నావా?

అరే! టిక్కెట్లేమిటి?

మానవుడే మహనీయుడు లో ఎ ఎన్.ఆర్ , రాద





నేరస్థుడు లో అనూరాధ, సత్యనారాయణ

ఆదేమిట్రా! మా ఆఫీసర్ గారికి ఆయన భార్యకి బెంగళూరుకి రెండు టిక్కెట్లు కొనమని నీకు డబ్బు పంపించాను కదా?

నాకా? డబ్బు పంపించావా! ఎప్పుడ్రా?

రౌడీ ఇద్దరి వంకా చూసి ఆయన ఏదో వాగు తున్నాడు పోనీ అయన్ని యేసెయ్యనాండి- ఓ పని అయిపోద్ది? అన్నాడు

భైరవయ్య తన ధోరణిలో తాను ఇప్పుడు కాక పోయినా- వచ్చే నెలలో నైనా చేసుకుంటాననండి నా ఏర్పాట్లలో నేనుంటాను? అన్నాడు మళ్లీ పాపా రావు చేతులు పట్టుకుని

రౌడీ అయోమయంగా చూశాడు అయ్యా! నే నెవర్నెయ్యాల్? అడిగాడు

పాపారావు సమాదానమిచ్చాడు నిన్ను నువ్వే వేసుకో నాయనా! తనను తాను తెలుసుకోవడం తన చెంపలు తానే వేసుకోవడం వివేకం అదే బ్రహ్మ సాక్షాత్కారం జీవాత్మ పరమాత్మ వేరువేరు కాదు నరుడిలో దేవుడున్నాడు చావన్నది శరీరానికే తప్ప ఆత్మకులేదు ఆత్మ చిరంజీవి

రౌడీ తన చేతిలోని కర్రవంక దీనంగా చూసు కున్నాడు

నరేష్ అనితారెడ్డి నాయకా నాయికలుగా కృష్ణ సమర్పించే రవి కళామందిర్ శ్రీవారి శోబనం చిత్రాన్ని జంద్యాల దర్శకత్వంలో ఎం ఎస్ ప్రసాద్ ఆదుర్తి బాస్కర్ నిర్మించారు

జగపతివారి చిటపట చినుకులు–2' సంక్రాంతి విడుదల


మా వినూత్న ప్రయోగం చిటపట చినుకులు పట్ల ప్రేక్షక మహాశయులు విశేషంగా చూపిన ఆదరణ ప్రోత్సాహమే చిటపట చినుకులు–2 ఈ చిత్రంలో విశేషముంది ఇందులో ఓ హీరో హీరో యిన్ ఉంటారు వారి నవరస భరితమైన జీవిత గమనాన్ని చిత్రీకరిస్తూ మద్య మద్య మా చిత్రా-ల్లోని ఇతర హిట్ సాంగ్స్‌ను రంజింప జేసే సన్ని వేశాలను జలదరింపజేసే ఫైట్స్‌ను ఎర్చి కూర్చి రూపొందిస్తాం ప్రేక్షకులకు ఒక చక్కని కథా చిత్రాన్ని చూస్తున్నంతటి సంతృప్తి కల్గుతుంది ఈ చిత్రాన్ని సంక్రాంతికి విడుదల చేస్తాం అని తెలియ జేశారు జగపతి ఆర్ట్స్ వి బి రాజేంద్ర ప్రసాద్

దాసరి, కృష్ణంరాజు కాంబినేషన్‌లో 70 ఎం ఎం స్టీరియో ఫోనిక్ సౌండ్‌లో 'ఉగ్ర నరసింహం"

ఫిబ్రవరి కల్లా షూటింగ్ పూర్తవుతుంది 70 ఎం ఎం స్టీరియో ఫోనిక్ సౌండ్‌లో నిర్మిస్తున్నాను అన్నారు దాసరి నారాయణరావు ఈయన కథ స్క్రీన్‌ప్లే మాటలు పాటలు దర్శకత్వం వహించే తారక ప్రబు ఫిలిమ్స్ ఉగ్ర నరసింహం చిత్రం షూటింగ్ నవంబర్ 12 న మొదలైంది కృష్ణంరాజు జయప్రద జగ్గయ్య ప్రబాకరరెడ్డి జె వి సోమ యాజులు గొల్లపూడి రమణమూర్తి అల్లు రామలింగయ్య మాడా చిట్టిబాబు గోకిన రామా రావు చలపతిరావు రమాప్రబ అన్నపూర్ణ పాత్ర దారులు గెస్టులుగా మాదాల రంగారావు ప్రబ నటిస్తున్నారు దాసరి కూడా ఒక విశిష్టమైన పాత్రలో కనిపిస్తారు సత్యం సంగీతం కె ఎస్ మణి ఛాయ కృష్ణంరాజు కూర్పు సి వి రమణబాబు సహ దర్శకత్వం వియత్నాంవీడు సుందరం సహ స్క్రీన్‌ప్లే రచన కె బసవయ్య నిర్వహణతో శ్రీనివాస్ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ దాసరి పద్మ సమర్పిస్తారీ చిత్రాన్ని



బందీ లో కృష్ణంరాజు, రాధ



సుమన్, జయసుధ, రజనీకాంత్‌తో అట్లూరి పూర్ణచంద్రరావు సమర్పించే చిత్రం

తొలిసారిగా జయసుధ సుమన్ నాయికా నాయకులుగా నటిస్తున్నారు తన కుటుంబంలో అల్లకల్లోలం అశాంతిని సృష్టించిన విద్రోహ వర్గంపై ప్రతిజ్ఞలు ప్రగల్భాలు ప్రకటించకుండా చాలా కూల్‌గా కామ్‌గా తన ప్రతీకారాన్ని మూడో కంటికి తెలియకుండా తీర్చుకునే ప్రొఫెసర్ కమ్ రాబిన్‌హుడ్‌గా సుమన్ న్యాయ విచారణ సమయంలో సాక్ష్యం చెప్పాల్సివచ్చినప్పుడు – ఎంత వారలైనా బోను ఎక్కి జవాబులు చెప్పాల్సిందే అని నిలదీస్తూ ధర్మపోరాటం సాగించే న్యాయవాదినిగా జయసుధ ఒకవైపు తమాషాగా జోక్‌లు వేస్తూనే మరొకవైపు మనసులో దుండగుల పథకాల్ని పసిగడుతూ వాటిని ప్రతిఘటిస్తూ ముందుకు సాగే గూఢచారి పాత్రలో రజనీకాంత్ నటిస్తున్నారు అన్నారు అట్లూరి పూర్ణచంద్రరావు ఈయన సమర్పణలో చట్టానికి కళ్ళులేవు అనంతరం వంకినేని సత్యనారాయణ నిర్మించే శ్రీకర్ ప్రొడక్షన్స్

సినిమాలు మానేసి రాజకీయాల్లో చేరదామనుకున్నాను– కానీ సినిమా రంగంలోనే రాజకీయాలు నడపవచ్చుని ఆగిపోయాను



పి సి రెడ్డి దర్శకత్వంలో సుబ్బరాజు సమర్పించే సిల్క్ స్మితతో మాయలాడి

సిల్క్ స్మిత సెక్సీ డాన్సర్‌గానే కాకుండా చక్కని నటిగా మన్నన లందుకునే రీతిలో నటిస్తోంది కరాటే గ్రూప్ స్వారీ డాన్స్‌లో ప్రావీణ్యం పొందిన ఆరడుగుల అందగాడు కపిల్‌దేవ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నాం అన్నారు ఎన్ వి సుబ్బరాజు ఈయన కద సమర్పణలో వి ఎస్ రంగనాదవర్మ నిర్మించే శ్రీ వాణి సినీ ఆర్ట్స్ మాయలాడి చిత్రంలో రాజసులోచన త్యాగరాజు రాళ్ళపల్లి జీవాతో పాటు గొల్లపూడి మారుతీరావు ఒక అపూర్వమైన గెటప్‌లో కనిపిస్తారు మరుధ సంభాషణలు రాజ్–కోటి సంగీతం ఎస్ ఎస్ రాజు ఛాయ వెంకటేశ్ సహకార దర్శకత్వం మోహన్‌రెడ్డి– రత్నారావు ప్రొడక్షన్ గౌతంరాజు కూర్పుతో ఎన్ బంగారురాజు నిర్మాణసారధి నవంబర్ 15కు ఫస్ట్ షెడ్యూల్‌ను పూర్తి చేశాం డిసెంబర్‌లో 22 రోజుల పాటు షూటింగ్ ఉంటుంది జనవరిలో విడుదలకు సిద్ధమవుతుంది అన్నారు స్క్రీన్‌ప్లే దర్శకత్వ బాధ్యతలు వహించే పి చంద్రశేఖరరెడ్డి



జయమాలిని, అనూరాద 24 గంటలు

వివాహం

ప్రముఖ నిర్మాత కిషోర్ వివాహము చి సౌ పద్మజా వాణితో 29 11 1984 గురువారం రాత్రి గం 8–30 లకు విజయవాడ కాందారి హోటల్‌లో యిడ్పుగంటి లక్ష్మణరావు ఆచార్యత్వంతో ఆదునికంగా వైభవో పేతముగా జరిగినది వివాహమునకు మద్రాసు నుంచి ప్రముఖ నటుడు మురళీమోహన్ నిర్మాత మాగంటి వెంకటేశ్వరరావు శ్రీ ప్రసాద్ లేబరేటరీస్ రమేష్ దర్శకుడు రామినీడు, చాయాగ్రాహుడు కె ఎస్ హరి రచయిత్రి హజరా మరియు స్థానిక లక్ష్మీ పిలింస్ కె లింగమూర్తి డి వి సుబ్బారావు లక్ష్మీ చిత్ర నుండి కె రామమోహనరావు కె ప్రసాద్ పరుచూరి కుటుంబరావు యిబ్రహింపట్నం సర్పంచి మల్లెల పద్మనాబరావు యింకెందరో వివిద రంగాల పెద్దలు విచ్చేసి వదూవరులను ఆశీర్వదించారు

'24 గంటలు"

ఈమద్య మన రాష్ట్రంలో ఉదయం ఆటలుగా విడుదలైన చిత్రాలలో నూరవరోజు గొప్ప సంచల నం కలిగించింది ఆ చిత్ర దర్శకుడు మణివణ్ణన్ దర్శకత్వంలో తయారైన మరో సర్వజనాకర్షణీయ మైన చిత్రం లక్ష్మీబవానీ పిలిమ్స్‌వారి 24 గంటలు సమాజంలో పెద్ద మనిషిగా చెలామణీ అవుతూన్న నర రూప రాక్షసుడు సత్యరాజ్ రోజుకో మానబంగం ఒక హత్య కంటే ఎక్కువ చేయరాదని అతని సిద్ధాం తం నర రూప రాక్షసుడిలాంటి అతని కోరల్లో చిక్కు కుని బయట పడిన వారెవ్వరూ లేరు మందీ మార్బ లంతో సమాజంలో అత్యన్నతమైన స్థానంలో ఉన్న సత్యరాజ్‌ను హీరో మోహన్ 24 గంటలలో ఎలా ఎదుర్కొన్నదీ ఈ చిత్ర ముఖ్యాంశం జ్యోతిలక్ష్మి జయమాలిని అనూరాద కలిసి చేసిన ఆరు నిమిషాల శృంగార నృత్యం ఈ చిత్రంలో విశేషాకర్షణ అని తెలియజేశారు నిర్మాతలు వై ఖాన్ ఎం పురు షోత్తం నళిని స్వప్న మంజు ఇతర ముఖ్య భూమి కలు నిర్వహించారు రాజశ్రీ రచన ఇళయరాజా సంగీతం సబాపతి ఛాయ కందస్వామి కూర్పు తెర వెనుక హంగులు అతి త్వరలో విడుదలవబోతోంది


షూటింగ్ పూర్తి కావొస్తూన్న బాపు, జయకృష్ణల జాకి'

శోబన్‌బాబు పాత్ర పేరు జానకి రాముడు అతన్ని అందరూ ముద్దుగా జాకీ అని పిలుస్తారు ఆ పేరుకు తగ్గట్టే పొగరుబోతు గుర్రాలను అదుపులోకి తీసుకో గలిగిన సామర్థ్యం ఉన్నవాడు కాస్త పొగరుగల నాయిక (సుహాసిని)కీ జాకీకి మద్య జరిగే సంఘర్షణ రిటైర్డ్ మేజర్‌గా రావు గోపాలరావు ఒక ప్రత్యేక

సినిమా

ఓటు వేసేంత తీరిక దొరికితే మీకే వేస్తాను- కానీ 1990 డిసెంబర్ వరకు నాకు క్షణం తీరిక లేదే!





మరో మొనగాడు చలపతిరావు మోహన్‌బాబు

సినిమా

తరహా పాత్రలో సుహాసిని నటిస్తున్నారు కొన్ని పతాక సన్నివేశాలను యుగళ గీతాలను ఊటీలో చిత్రీకరించాం డైరెక్టర్ బాపు రైటర్ ముళ్ళపూడి చాలా ఆకర్షణీయంగా రూపొందిస్తున్నారీ చిత్రాన్ని అన్నారు జయకృష్ణ ఈయన నిర్మించే ముద్దు ఆర్ట్ మూవీస్ జాకీ చిత్రంలో గుమ్మడి గిరిబాబు రాళ్ళపల్లి న్రాతక్కిన పాత్రధారులు ఎస్ పి బాల సుబ్రహ్మణ్యం సంగీతం లోక్‌సింగ్ ఛాయ అనిల్ మల్నాడ్ కూర్పు ఎం ఎల్ కె వి రావు సహకార దర్శకత్వం రామారావు ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు

కోదండరామిరెడ్డి, సుమన్ కాంబినేషన్‌లో "మత్తు మత్తు మత్తు"

వినోదాత్మకంగా ఉండే సెంటిమెంటల్ చిత్రం నా దర్శకత్వంలో సుమన్ నటించే తొలి చిత్రం అన్నారు ఎ కోదండరామిరెడ్డి ఎస్ ఎం ఆర్ట్ క్రియేషన్స్ వారి పై చిత్రానికి సత్యమూర్తి కద మాటలు పాటలు సమకూర్చారు చక్రవర్తి సంగీతం లోక్‌సింగ్ చాయ బాస్కరరాజు శిల్పం మోహన్‌గాంధీ నిర్వహణతో ఎస్ వి మోహన్‌రెడ్డి బాస్కరరాజా సహ నిర్మాతలు డిసెంబర్ మొదటి వారంలో షూటింగ్ ప్రారంబించి ఫిబ్రరికి పూర్తి చేస్తాం అన్నారు నిర్మాత వంక రామకృష్ణ □

సినీతార

సినీతార సీరియల్ నెం 2

(జరిగిన కథ కాంతమ్మను సినిమాల్లో చేర్చేందుకు ఆమె తలిదండ్రులు మద్రాసుచేరారు ఓ నిర్మాత అవకాశంలేదు పొమ్మన్నాడు)

ఇంటిదగ్గర్నుంచి తెచ్చుకున్న డబ్బు అయిపోయింది ఇంటిగలాయన "అద్దె అడిగాడు మంగళ సూత్రాలు అమ్మి డబ్బు తీసుకురమ్మని పంపించి శుభ భర్తను

ఆ రోజు ఇంకో నిర్మాత దగ్గరకు కూతురు కాంతను తీసుకు వెళ్ళింది అతడు కొత్తవారిని పెట్టి సినిమాలు తీస్తాడట

కాంతను చూడగానే అచ్చం మా కథలో హీరోయిన్‌కి ఈమె సరిగ్గా సరిపోయిందన్నాడు.



"మీకు కావలసింది మీకిస్తాను నాకు కావలసింది నాకివ్వండి" అన్నాడా నిర్మాత కాంతనుచూస్తూ నోరు చప్పరిస్తూ

'అంటే' అర్థంకానట్టు ప్రశ్నించింది కాంతమ్మ తల్లి

"ఇందులో అర్థంకాకపోవడానికేముందీ అమ్మాయిక్కడుంటుంది. మీరు కాసేపు బయటికి వెళ్ళండి.

ఇవా" అన్నాడా నిర్మాత వికిలిగా నవ్వుతూ

శుభకు విషయం విపులంగా అర్థమయ్యింది మౌనంగా లేచినిలబడింది ఆమెతోబాటు కాంతమ్మ కూడా లేచినిలబడింది ఇద్దరూ మౌనంగా బయటికి నడిచారు

(ఇంకా వుంది)

పూలపాన్పుగా పొందనుకున్న తారల జీవితాల్లో కూడా ఎన్నో బాధలు, కథలూ వున్నాయి. సినీ జీవితాలకు అద్దం పట్టే చిత్రం లావణ్య ఆర్ట్ పిక్చర్స్ వారి "సినీతార" కె.జి.జార్జ్ దర్శకత్వంలో పర్వతరెడ్డి శివకుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి గోపి రచన చేయగా, వి.ఎస్.వి. నరసింహారావు సమర్పిస్తున్నారు.

పిల్లలు
వారి మానసిక ప్రవృత్తులు



పిల్లలు - లైంగిక విజ్ఞానం

డాక్టర్ (శ్రీమతి) జయానాగరాజ
మానసిక వేత్త


"అమ్మా అమ్మా అంటూ హడావిడిగా పరుగెత్తుకు వచ్చి మూడేండ్ల బాబు అమ్మా నేనెలాగ పుట్టేనే ? అని ప్రశ్న వేసిననాడు చాలా మంది తల్లులు బెంబేలుపడి ఎలా జవాబు చెప్పాలో తెలియక చీ పో వెదవ వెదవ ప్రశ్న లున్ను నీవును అని గసరి కొట్టుతారు దానితో తానడిగింది ఎందుకు తప్పో తన జన్మ రహస్యం ఏదో తెలియక తికమక చెంది తన ప్రశ్నకు జవాబు వెదక్కుంటూ పోతాడు లేదా కొంత మంది తల్లులు మిడి మిడి జ్ఞానంతో మరే నేను వంట్లో బాగోక ఆసుపత్రికి వెళ్లాను అక్కడినుంచి తెచ్చుకున్నా ననో లేక దేవుడిచ్చా డనో దొరలవ్వుతే ఓ పెద్ద దొంగ బిడ్డను తెచ్చి తమ కిచ్చిందనే సాకులు చెప్పి పిల్లవాడిని తాత్కా లికంగా వదలించుకుంటారు గాని వారి మాటలు ఆ చంటాడి మీద ఎలా పరిణమిస్తాయో ఆలో చించరు ఇలాంటి జవాబులు అందిన పిల్లలు అధైర్యంతో తాము ఈ తల్లి దండ్రులకు చెందమనే బావనతో కృంగిపోతారు

ముఖ్యంగా తల్లులు గర్భం దాల్చిననాడు ఎడబిడ్డ వచ్చి అమ్మ నీ కడుపులో ఏ ముందే అని అడగడమో లేక వాడు గబాలున వచ్చి మీద పడ్డప్పుడు అబ్బా ఆగరా లోపల పాపకు దెబ్బ తగులుతుందనో అని తల్లి వారించడంతో దినదినాబివృద్ధి చెందుతున్న తల్లి గర్భాన్ని చూస్తూ పాప తల్లి కడుపులో వుంది మరి తనో తనని దేవుడిస్తే తెచ్చుకున్నారా? అయితే తానీ యింటి బిడ్డకాదా? అనే అనుమానం చాలా తెలివైన చిన్న పిల్లలకు కలుగుతుంది లేదా బిడ్డ ఎలాగుండేది ఎలా బయటకు వచ్చేది అనే ఆలోచనలు ఆ చిన్నారిలో కలుగుతాయి పొర పాటున గనక అమ్మ పొట్ట పగిలి బిడ్డ వస్తుంది అని ఎక్కడనుంచి అయినా వింటే అమ్మ గురించిన బయాలతో కృంగిపోతారు తల్లి నంటుకొని వుంటాయి తల్లిని బాధపెట్టి పుట్టే బిడ్డ మీద ద్వేషాన్ని పెంచుకుంటారు

చాలా చిన్న తనంలో తమ గురించి తమ పుట్టుక గురించి తమ వెనుక పుట్టే పిల్లల గురించి ఆసక్తి వుండడం సహజం ఆ వయస్సుకు తగినట్లు తెలివిగా వారడిగే ప్రశ్నలకు జవాబు గనుక యిస్తే విపరీత లైంగిక పరిజ్ఞానాన్ని పొందరు ఇతరులను అడిగి తెలుసుకోరు తప్పుడు దారులు పట్టరు

చాలామంది యిండ్లలో ఎనిమిది తొమ్మిదేండ్లు వచ్చేవరకూ పిల్లలల్ని తమతో పాటే తల్లి దండ్రులు పడుకో బెట్టడం జరుగుతుంది ఎనాడో ఓనాడు తల్లిదండ్రుల ప్రేమ కలాపాన్ని చూడడం జరుగు తుంది (ప్రైమల్ సీన్) దానితో బయాన్ని చెందడం తల్లికేదో అన్యాయం జరుగుతుందనుకొని తండ్రి మీద ద్వేషాన్ని పెంచుకోవడం లేదా ఏదో కొద్దో గొప్పో వైవాహిక సమాచారం తెలిసిన పిల్లలు గనుక వుంటే యిక లైంగిక విషయాలమీద విరక్తిని కూడా పెంచుకుంటారు లేదా ప్రయోగాత్మకంగా తెలుసుకోడానికి ప్రయత్నిస్తారు తమ అవయవాల యందు అదిక ఆసక్తి చూపుతూ వాటితో ఆడు కుంటూ (మాస్ట్రుబేషన్) ఓ విదమైన లైంగిక ఆనందాన్ని (ఇరోజెనిక్ ప్లెజర్) పొందుతారు దానికి అలవాటైపోతారు కూడా అందుకే మూడేండ్ల తరువాత బిడ్డలను తమతోపాటు పడుకోరాదని తల్లి దండ్రులకు హెచ్చరిక చేస్తూ వుంటారు

ఏ మాత్రం కొంచం వయస్సు వచ్చిన ఆడపిల్లలైతే సాదారణంగా పల్లెటూర్లలోను అలగా జనాలలోను ఆ పిల్లలను తల్లి బిడ్డను కంటు న్నప్పుడు సపర్యలకోసం వుపయోగిస్తారు మరి వీరికి వేరుగా లైంగిక విషయాలను చెప్పకుండానే తెలిసిపోతాయి విపరీత పరిణామాలకు దారి తీస్తాయి




పశువులు ఈనడం మొదలైన దృశ్యాలు పల్లె సీమలో కొకొల్లలు వూటిని అతి సాదారణంగా పిల్లలు చూస్తూ వుంటారు అది వారి జీవితంలో ఓ మామూలు విషయం అయినా కొంత మంది పిల్లలు జంతు కేళీ విశేషాలను చూచి తాము కూడా అలానే చేస్తే ఎలాగుంటుందన్న బావన కలిగి జంతువులతో సంపర్కాని చేస్తూ వుంటారు (జూఫిలా) తెలియక తమ అంగాలతో ఆడు కోవడము యితరులచేత విన్నూత అనుబవాలను కలిగించుకోవడం స్వజాతీకేళీ క్రీడలు జరపడం (హోమో సెక్సువాలిటీ) జరుగుతుంది యివన్నీ ఎదుగుతున్న పిల్లల మనస్సులో తెలిసీ తెలియని సంఘటనల ద్వారా కలిగే పరిణామం

ఈనాటి సినిమాలలో నగ్న దృశ్యాలు విపరీత కేళీ సందర్భాలు మానబంగాలు కొల్లలు ఇవి చూడ డానికి వెళ్లే పెద్దలు తమ పిల్లలను కూడా వెంట తీసుకొని వెళుతారు దానితో ఈ చలన చిత్రాలలోని ఎ సందర్భం లేకుండా వుండే నగ్న నృత్యాలు మానబంగం లేకపోతే కథ రక్తి కట్టదని ఆ సందర్భా- లను చూపించే విదానాలను చిన్న వయస్సు పిల్లల్లో బయాన్ని కలుగ జేస్తాయి దొంగలు దోపిళ్లు వున్న చిత్రాలను చూచి బెంబేలు పడ్డట్లు ఈ లైంగిక కేళీ దృశ్యాలను చూచి కూడా బయపడే పిల్లలు లేదా అదేదో బాగుందని ఆనందిస్తూ దాని గురించే ఆలోచించే పిన్నలు అందరూ మనస్సు పాడు చేసుకుంటారు అసబ్యకరమైన వ్యవహారాలను వెండి తెరపై తేట తెల్లగా చూచి లైంగిక విపరీత పరిశోద నకు (సెక్స్ ఎక్స్ ప్లోరేషన్) పాల్పడిన చిన్న వారెందరో

ఇంక చదువుకునే వయస్సులో చూచి చదివి ఆనందించడానికి అసబ్యకరమైన పుస్తకాలు కొల్లలు (పోర్నో గ్రాఫిక్ లిటరేచర్) గోడమీద ప్రచార సమీక్షాపత్రాలు చిత్రాలు ఎక్కువగా తాపీగా చూచేది బడినుంచి తిరిగి వస్తూవుండే చిన్న పిల్లలే వారిలో వారు దీని గురించి తర్జన బర్జన చేసుకుంటూ ఆలోచించుకుంటూ వాటి గురించి తెలుసుకోవాలనే తపనతో తప్పుదారులు పట్ట వచ్చు తెలియని సంగతులు తెలుసుకోవాలనే ఆసక్తి వుత్కంఠ చిన్న పిల్లల్లో వుండడం సహజం

ఏకరూపులైన ఏకోదరులు



విశ్వమే విచిత్ర మయిందంటే ప్రకృతి చిత్రాతి చిత్రముయింది అందులో సృష్టి రహస్యాలు సులభంగా అందరకు అర్థమయ్యేవికావు ప్రకృతిలో యే రెండు జీవులు ఒకలా వుండవు కోటానుకోట్ల జీవులు పుట్టి జీవించి మరణిస్తూ వుంటాయి కానీ ఒక జీవికి మరో జీవికి దగ్గర పోలిక లుండవచ్చు కానీ అచ్చం అదేలా వుండడము అరుదు ఇలాంటి అరుదైన వింతలు అక్కడక్కడ అప్పుడప్పుడు కనిపిస్తే మనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి జన్యు సిద్ధాంతము కూడ ఈరకమైన పోలికల విషయంలో సరైన సమాధానం చెప్పలేక పోతూంది

ఒకతల్లి తండ్రికి పుట్టిన ఇద్దరు పిల్లలకు కొద్దిపాటి పోలిక లుంటాయి కానీ నూటికి నూరు పాళ్ళు పోలిక లుండడము అరుదు కవలల విషయము పరిశీలిస్తే పోలికల విషయం కొంచెము దగ్గరగా వుంటాయి రూపములో అతి దగ్గర పోలిక లుంటే వింతగా చెప్పుకుంటారు ఏకరూపులైన కవలలు సృష్టిలో అరుదుగా కనిపిస్తారు

1976 సంవత్సరము గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్సులో ఏకరూపులైన కవలల గూర్చి ప్రచురించారు నారిస్ రాస్ అనే కవలలు లండన్ నగరములో 1925 ఆగస్టు 12 వ తేదీన జన్మించారు వారి రూపు రేఖలు బింబ ప్రతి బింబాల్లా వుంటాయి అక్స్‌ఫర్డ్ లోని ట్రినిటీ కాలేజీలో ఎం ఎ చదివారిద్దరు ఆ తరువాత యిరువురు బ్రిటిష్ నౌకా దళములో చేరారు అక్కడ అధికార్లకు నారిస్ ఎవరో రాస్ ఎవరో తికమకగా వుండేది 1964 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఇరువురూ కన్సర్వేటివ్ పార్టీ తరఫున పోటీ చేశారు విజయం సాదించారు ఆ తరువాత యిద్దరు బి బి సి లో పని చేశారు

నారిస్‌కు భార్య యిద్దరు పిల్లలున్నారు రాస్‌కు కూడ భార్య పిల్లలున్నారు అయితే రాస్ తీవ్ర వాదులనబడేవారిచే హత్య చేయబడ్డాడు వారేకాక అక్కడక్కడ అపురూప కవలలు మనకగుపిస్తారు

కడపజిల్లా రాయచోటిలో కో ఆర్డినేటర్‌గా పని చేసే శ్రీ రాఘవేంద్రరావుగారి కిద్దరు కవలలున్నారు వారిప్పుడు తొమ్మిదేండ్లవారు ప్రొద్దుటూరు బ్లూబెల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్నారు వీరిద్దరికి పుట్టుకలో తేడా ఒక నిముషమే పెద్దవాడు అశోక్ రెండవవాడు కిశోర్ వీరిద్దరు రూపములో బింబ ప్రతిబింబాల్లా వుంటారు తెలివి తేటల విషయములో ఇద్దరు సమానులే


అల్లరి చెయ్యడములోను అబిమానము చూపడములోను ఇద్దరూ ఒకే పంథాలో నడుస్తారు ఆహారపు అలవాట్లు హాబీలు ఆవేశాలు యిద్దరికి సమానంగా వున్నాయి వీరిద్దర్నీ గుర్తించడము టీచర్లకు సమస్యగా వుందని వారి స్కూల్ హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి విజయలక్ష్మిరెడ్డి తెలియజేశారు అపురూపమయిన ఏకరూపాన్ని సంతరించుకున్న ఈ కవలలు పెరిగి పెద్దవారయి ఏ చరిత్ర సృష్టిస్తారో ఎవరికి తెలుసు!

—వి వీరారెడ్డి

పిల్లలు- లైంగిక విజ్ఞానం

ఈ సహజ గుణాన్ని సరియైన మార్గాన్న వుంచుతూ వారి అనుమానాలను తగుపాళ్ళలో తీరుస్తూ తెలిసి తెలియని వారివద్ద విషయాలను చర్చించనివ్వకుండా వుంచి వారి ఆసక్తికి దోహదం చేస్తే అసభ్య అసందర్భ కలాపాలు నేర్చుకోకుండా వుంటారు పిల్లలకు లైంగిక విషయాలు తెలియజెప్పాలి అంటే వారి ముందు కామ శాస్త్రాన్నంతా ఒలకబోయమని కాదు వారి వయస్సు వాతావరణం తెలివి తేటలు అవగాహనాశక్తిని బట్టి వారికి పరిజ్ఞానం కలిగించాలి ఇతరేతరంగా ఈ పరిజ్ఞానం కలిగే అవకాశాలను అరికట్టాలి శాస్త్రయుక్తంగా ఈ విషయాల్ని తెలియజేసే పుస్తకాలను వారు చదివేటట్టు చేయడం శ్రేయస్కరం □

నవంబరు 14 న బాలల దినోత్సవ సందర్భంగా చిత్తూరు జిల్లా స్థాయిలో జరిగిన జూనియర్ల భరత నాట్యం కూచిపూడి నృత్యం పోటీలలో ప్రదమ బహుమతులు గెలుచుకొన్న చిరంజీవి రాణీ సరోజ (11) ఈమె బాలల అకాడమీ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే నృత్య పోటీలలో పాల్గొనడానికి చిత్తూరు జిల్లా నుండి ఎన్నికైంది



ఎదవీణ మ్రోగిన వేళ

సీరియల్

"కృష్ణజ"

ఏడుస్తూనే కళ్ళు తెరిచి చూసింది సాకేత – అంతటి మత్తులోనూ ఆమెకు అది స్వామీజీ అభ్యంతర మందిరం అనే విషయం గుర్తుకు వచ్చి అతి ప్రయత్నం మీద లేచింది మూతలు పడుతున్న కను రెప్పలను బలవంతంగా తెరచి నెమ్మదిగా అడుగులువేస్తూ అభ్యంతర మందిరాన్ని దాటింది

ఛీ ఛీ పాడునిద్ర వస్తోందేం తనకు విసుక్కుంటూ మరో రెండు గదులు దాటింది మరి శక్తిలేనట్లుగా నేలమీద జారిపోబోయే సమయంలో ముఖ్య శిష్యురాండ్రిద్దరూ ఆమె పడిపోకుండా పట్టుకుని కాటేజ్ చేర్చారు జానకమ్మ హరికథా కాలక్షేపానికి వెళ్ళింది

తను కాటేజ్‌లో మంచంమీద పడుకునే వరకూ గుర్తుంది ఆపైన గాఢమైన నిద్రలో కూరుకు పోయింది సాకేత

తను ఎందుకో ఏడుస్తోంది ఎందుకు ఏడుస్తోందో తెలీదు – కానీ గుండెలు ఎగసి పడేలా వెక్కి వెక్కి ఏడుస్తోంది ఏడుస్తున్న తన తలను ఎవరో ఆప్యాయంగా నిమురుతున్నారు కళ్ళు తెరిచి చూసింది కంటికి ఎవరూ కనిపించలేదు కానీ ఆ స్పర్శ ఆప్యాయత లాలన అనుభూతమవుతూనే ఉంది స్పష్టంగాని ఆ ఆకారాన్ని అడిగింది గొంతు పెగుల్చుకుని ఎవరు ?

నేనెవరో నీకు తెలీదా ?

లేదు

నేను సాకేతరాముడిని

అంటే ?

శ్రీరాముడివా ? దేవుడివా!

అవును

సాకేతకు నవ్వు వచ్చింది కిల కిల నవ్వింది

> జరిగిన కథ 8 : సాకేత అత్తగారి గురించి వేసుకొన్న అచనాలన్నీ తారుమారయ్యాయి. అల్లుణ్ణీ, కూతురుని దీపావళి పండుగకు పంపించమని రాజారావుగారు వచ్చి అడిగితే జానకమ్మ అంగీకరించదు. జానకమ్మకు కూతురంటే ప్రాణం. భర్త ఆదరణకు నోచుకోని సాకేత మనస్సు నిరాశ చెందింది. కూతురు గర్భవతి అని తెలుసుకొన్న జానకమ్మ ఆనందానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. స్వామీజీ ఆహ్వానం మీద ఆయన అభ్యంతర మందిరానికి తనకిష్టం లేకపోయినా అత్తగారి పోరువల్ల వెళ్ళింది సాకేత. అక్కడ స్వామీజీ దేవీ ప్రసాదం, తీర్థం ఇచ్చాడు.

ఎందుకు నవ్వుతావ్ ? గుసగుసగా అడిగిందా గొంతు చెవి దగ్గర

చిత్రంగా ఆ గొంతు స్వామీజీ స్వరంలా అనిపించింది

ఎందుకొచ్చావ్ ? అడిగింది తను

నీకోసం

నేను పిలవ లేదుగా ?

భక్తులు పిలవక పోయినా వస్తాను

నేను భక్తురాలిని కాను

ఆ పైన మరి మాట్లాడేందుకు వీల్లేకుండా పెదవులకు ఏదో అడ్డం పడినట్లయింది తను తను చచ్చిపోతోందా ? ఈ బాధ ఏవిటి ? ఈ హాయి ఏమిటి ?

సాకేతకు ఆ స్పర్శ హాయిగా ఉంది గాలిలో తేలిపోతున్నట్లుంది, కానీ కళ్ళు తెరుచుకుని అలాగే చూస్తోంది రెక్కలు కట్టుకుని ఆకాశం లోకి ఎగిరిపోతున్న అనుభూతి హృద్యమైన సంగీతం రంగుల ప్రపంచం మంచి గంధం మల్లెల జాజుల సంపెంగల అగరు వత్తుల పరిమళం శరీరాన్నంతటినీ చుట్టబెడుతోన్న హాయి ఏదో తీపి మరింకేదో బాధ తన్మయత స్వర్గం నరాలు చిట్లిపోతున్న బాధ ఊపిరి సలపని ఉక్కిరి బిక్కిరియైన హాలు తియ్యని బాధ

అంతా తెలుస్తూనే ఏమీ తెలీనితనం మత్తు మగత ఈ మత్తు ఈ మగత ఎంత గమ్మత్తుగా ఉందీ ?

ఎప్పటికీ ఈ మత్తులో ఇలాగే ఉండిపోతే ?

ఈ శరీరం ఎందుకింత తేలికైపోతుందీ ?

మోయలేని ఈ హాయి ఎంత బరువుగా ఉంది

ఆనందపుటుయ్యలలో ఊగిపోతూ సోలిపోతూ మత్తులోనే ఒక స్వర్గాన్ని దర్శించింది సాకేత

మత్తు విచ్చి కళ్ళు తెరిచేప్పటికి కాటేజ్‌లో తన బెడ్‌మీద ఉంది

బారెడు ప్రొద్దెక్కింది

సాకేతకు చటుక్కున తన కల గుర్తుకు వచ్చింది కలకు అర్థం అర్థంకాలేదు సాకేతకు

ఇదీ అని చెప్పలేని కల

మరీ మరీ మననం చేసుకోవాలనిపించే కల

తన శరీరం తనకే క్రొత్తగా అనిపించింది

నెమ్మదిగా లేచి వెళ్ళి కాలకృత్యాలు తీర్చుకుంది ఒళ్ళంతా మత్తుగా అనిపించింది మగతలోనే బ్రేక్‌ఫాస్ట్ చేసి మళ్ళా మంచం ఎక్కి కొట్టిపడేసినట్లు అలా సాయంత్రం వరకూ నిద్రపోతోనే ఉంది

సాయంత్రం అత్తగారు లేపే వరకూ అలా పడుకునే ఉండిపోయింది స్నానం చేసి బట్టలు మార్చుకుని తల దువ్వుకుంటుండగా ఆశ్రమంనుండి భోజనం వచ్చింది

నువ్వు భోంచెయ్ సత్యా నాకివాళ ఉపోషం రెండు పళ్ళు తిని పాలు త్రాగుతాను అంది జానకమ్మ

సాకేత భోజనం వడ్డించుకుంది

సాత్త్విక భోజనం రెండూ కూరలూ పప్పూ సాంబారూ పెరుగూ

ఆశ్రమ వాసులకు మాంసాహారం నిషిద్ధం ఆవురావురుమంటూ భోంచేసింది సాకేత

భోజనం చాలా రుచిగా అనిపించడంతో కడుపునిండుగా తినేసి మళ్ళా నిద్రవస్తున్నట్లనిపించడంతో పక్క ఎక్కేసింది సాకేత పగలూ – రాత్రీ నిద్ర – మైకంతో ప్రపంచం తెలీకుండా పోయింది పగలు నిద్రా రాత్రి – కలలూ – కలవరింతలతో వారం రోజులు గడిచిపోయాయి

కోడల్ని తీసుకుని ఇంటికి ప్రయాణమైంది జానకమ్మ చిరునవ్వుతో దీవిస్తున్న స్వామీజీని చూస్తూ ఏదో గుర్తు తెచ్చుకోడానికి ప్రయత్నించి విఫలమైంది సాకేత

* * * *

స్టౌమీద అన్నం కళపెళ ఉడుకుతూంది కూరలు తరుగుతూ అక్కడే కూర్చున్న సాకేతకు కడుపులో తిప్పినట్లయింది

వెంటనే వాష్ బేసిన్ దగ్గరకు వెళ్ళి భళ్ళున వాంతి చేసుకుంది అక్కడే కూర్చుని కాఫీ తాగుతున్న అత్తగారు సత్యా అన్నం నేను వారుస్తాలే వెళ్ళి కాసేపు రెస్టు తీసుకో అంది నోరు పుక్కిలించి ముఖం మీద నీళ్ళు చల్లుకుంది

కొంచెం వికారం తగ్గినట్లనిపించింది

వెళ్ళి గదిలో పడుకుంది

కొన్నాళ్ళుగా కడుపులో తనకీ వికారం ఏమిటీ ?

ఏ వాసన వచ్చినా కడుపులో తిప్పడం వాంతి కావడం భోజనం సహించదు ఏవేవో తినాలనే వెధవ కోరికలు కనీసం కాఫీ అయినా



ఎదవీణ మ్రోగిన వేళ

త్రాగాలనిపించదు ఎందుకు ? ఎందుకు ?

తన కెప్పుడూ ఇలా లేదే

నిద్ర నిద్ర మాయదారి నిద్ర మత్తు మగత తనకు పూర్వం ఏమున్నా లేకపోయినా మంచి ఆరోగ్యం ఉండేది

ఇప్పుడేమిటిలా ?

ఇరవై సంవత్సరాలుగా కన్ను చెవి కలిగించిన జ్ఞానంతో ఊహకు ఏదో అందుతున్నా అదెలా సాధ్యమో సంభవమో అర్థం కాలేదు సాకేతకు

ఏదో అర్థం అవుతూన్నట్టుండీ అర్థం కావడంలేదు

ఏమిటి ? ఏమిటి ? ఏమిటి ?

ఆలోచిస్తూనే మగతలోకి జారిపోయింది

అమ్మాయ్ సత్యా లే కాస్త అన్నం తిందువు గాని

అత్తగారి పిలుపుతో కళ్ళు తెరిచింది సాకేత

మధ్యాహ్నం పన్నెండు గంటలైనట్టుంది

తను పట్టపగలు మంచం ఎక్కి పడుకున్నందుకు అత్తగారు ముఖం ముట ముటలాడించు కోకండా ఆపాయంగా భోజనానికి ఆహ్వా నిస్తున్నందుకు ఆనందపడిపోయింది సాకేత

లేచి అత్తగారి వెంట డైనింగ్ రూంలోకి నడిచింది

ఛీ ఛీ వెధవ నిద్ర ఇంకా వస్తున్నట్లే ఉంది డైనింగ్ టేబిల్ మీద తలపెట్టుకుని నిద్రపోవాలనిపిస్తోంది అబ్బ ఈ మగతనుండి తేరుకునేదెలా ?

అత్తగారు భోజనం వడ్డిస్తుంటే కూడా అంతే ఆశ్చర్యపోయింది సాకేత

అత్తగారికి ఇతరులతో చేయించుకోడమేగానీ చేయడం తెలీదు అత్తగారు వేడి వేడి అన్నం వడ్డించి ఇంత నిమ్మకాయ పచ్చడి నెయ్యీ వేసింది


సాకేతకు నిమ్మకాయ పచ్చడి చూస్తుంటే ప్రాణం లేచి వచ్చింది అవును ఆ పచ్చడి తినాలని తన ప్రాణం కొట్టుకుపోతోంది కానీ ఇంట్లో లేదు మరి ఇప్పుడెక్కడిదీ ?

మరి ప్రక్కింటి పిన్నిగారేమయినా పంపారా ?

నిద్ర నిద్ర ఆవురావురుమంటూ భోంచేస్తూనే ఆలోచిస్తుంది తనకు నిమ్మకాయ పచ్చడి తినాలని ఉందని అత్తగారికిలా తెల్సింది ?

తన అనుమానానికి బలం ఇచ్చే విషయమేదో స్ట్రైక్ అయినట్టుగా భోంచేస్తున్న సాకేత చేతులు ఆగిపోయాయి

కానీ ఇదేమిటి ? ఇదేలా సంభవం ?



ఎత్తా! మరి కాస్త పచ్చడి వడ్డించనా?

వద్దు అత్తయ్యా సహించడలా

అంతే లేమ్మా

సాకేత తల ఎత్తి అత్తగారి వంక చూసింది

ఆమె వంట పాత్రల వంక చూస్తోంది

సాకేత చెయ్యి కడుక్కుని కంచం కడిగి పాత్రలు సర్ది నెమ్మదిగా బెడ్ రూంలోకి వెళ్ళింది

ఇలా నడుం వాల్చిందో లేదో అలా నిద్ర పట్టింది

మగత నిద్ర కళ్ళు మాత్రం తెరిపిడి పడవు నిద్రలో అన్నీ తెలుస్తూనే ఉంటాయి అన్నీ వినిపిస్తూనే ఉంటాయి

శాస్త్రజ్ఞులు ఇలాంటి నిద్ర నేమంటారో

ప్రక్కింటి పిన్నిగారు వచ్చినట్టుంది అత్తగారు ఆమెతో పిచ్చాపాటి మాట్లాడుతూంది

జానకమ్మ ఒదినా ఇది విన్నావా మన శాంతమ్మ కూతురికిక పిల్లలు పుట్టరట

అహఁ అలాగా డాక్టరుకు చూపించారా ?

మొగుడూ పెళ్ళాలిద్దరూ పరీక్ష చేయించుకున్నారట ఆ పిల్లకే గర్భసంచికే ఏదో లోపం ఉందిట అన్నట్టు వదినా! ఏవిటి ఉదయం నిమ్మకాయ అడిగావ్ ?

ఆఁ మా కోడలు ఏదో వికారంగా ఉంది అన్నం సయించడం లేదంటేను

చాలా మామూలుగా చెబుతున్నా ఆమె గొంతులో ఆనందం గర్వం తెలుస్తూనే ఉన్నాయి

ఏవిటి ? ఏదైనా విశేషమా ?

అలాగే ఉంది ఒదినా ! ఈ మధ్య పదిరోజులుగా నలతగా ఉంటోంది నేనూ నీలాగే అనుకుంటున్నాను మరి

ఆఁ ఏముంది ? డాక్టరుకు చూపిస్తే సరి ఔనో కాదో తేల్చే స్తుంది అయినా ఇలాంటి మాయదారి జబ్బులు కూడా వస్తున్నాయని మొన్న పేపర్లో చదివాను

నిన్ను తగలియ్యా శుభమాంటూ చెబితే ఎంత మాటన్నావే వెధవ కానా మనస్సులోనే పళ్ళు నూరుకుంది జానకమ్మ దాచినా దాగని అసూయ వినిపిస్తుంది విమలమ్మ గొంతులో కోడలికి ఏదైనా విశేషం వుంటే ఇక జానకమ్మను పట్టలేం ఆ వంక ఉండబట్టిగానీ లేకపోతే లోకంలో ఇదే తనంతవారు లేరంటుంది నేలమీద ఆగే ఘటమేనా

ఇదీ విమలమ్మ అభిప్రాయం

పోనీలే వదినా ఇంతకాలానికి నీ యిల్లు నిలిపే పసికందు పుడితే అంతకన్నా ఏం కావాలి ?

ఏదోలే వదినా అంతా దేవుడి దయ

అన్నట్టు జానకమ్మొదినా ఈ మధ్య కోడల్ని స్వామీజీ ఆశ్రమానికి తీసుకెళ్ళావట గదా నిజమేనా ?

అదిరి పడింది జానకమ్మ

ఈ విషయం ఎవరికీ తెలీకుండా ఆమె జాగ్రత్త పడింది మరి–

ఎలా పుడతాయమ్మా ఈ పనికిమాలిన పుకార్లు అంది కోపంగా

ఆ బింకం చూస్తే విమలమ్మకు మండిపోయింది

ఏమో నాకేం తెలుసమ్మా వదినా అందరూ అనుకుంటుంటే నిజమే కామోసు అనుకున్నాను ఈ మధ్య వారం రోజులు కోడలూ నువ్వూ వెళ్ళారుగా అక్కడికేకామోసనుకున్నాను

ఓ అదటమ్మా ఒదినా ఆశ్రమానికి కాదమ్మా బంధువులింటికి వెళ్ళాం ఏంలోకమో ఇదిగో తోక అంటే అదిగో పులి అంటుంది

అంతేలేమ్మా వదినా ఇదిలోకమా ? మరొకటా? లోకం కళ్ళు కప్ప గలమా ? నిప్పులేందే పొగ రాదంటారు ఏమైనా లోకులు కాకులు వదినా "

దీని తెలివి మండిపోనూ గిల్లుతూనే ఉంది జోలపాట పాడుతూనే ఉంది

మనస్సులో నే తిట్టుకుంది జానకమ్మ

'అన్నట్టు వదినా ఎవరో కాలేజీ కుర్రాడితో లేచి పోయిందన్నారే మీ రెండో చెల్లెలి మూడో కూతురు ఆ అమ్మాయి సంగతులేమైనా తెలుస్తున్నాయటమ్మా

ఆరా అడిగింది జానకమ్మ

అప్పటి వరకూ విజయ గర్వంతో పువ్వులా వికసించి ఉన్న పొరుగింటి విమలమ్మ ముఖం నల్లగా మాడి పోయింది. మరగ కాచిన నూనెలో తాళింపు గింజలా

క్షణంలో సర్దుకుంటూ అంది.' అదా ఎవరో కిట్టని వాళ్ళు అలా వాగుతుంటారు గానీ దానికేం లక్షణంగా గుళ్ళో పెళ్ళి చేసుకుందటమ్మా వదినా "

"అలాగటమ్మా నాకేం తెలుసూ అందరూ అనుకుంటుంటే నేనూ నిజమే కాబోలు అనుకున్నాను ఏమైనా మాయ కాలాలులే ఒదినా '

"అమ్మ జానకమ్మా ఎంత దెబ్బకొట్టావే' అనుకుంది విమలమ్మ అక్కసుగా

విమలమ్మ, జానకమ్మల మధ్య కాలక్షేపం ఇద్దరు సమ ఉజ్జీలైన, జగజెట్టీలైన మల్ల యోధుల మధ్య జరిగే ద్వంద్వ యుద్ధంలా వుంటుంది

అనుక్షణం ఒకరి నొకరు లొంగతీసుకునే ప్రయత్నంలో ఉంటారిద్దరూ ఎదుటి వారి బలం ఎక్కువని గ్రహించిన క్షణంలో అకస్మాత్తుగా రాజీ వైఖరి ప్రదర్శిస్తుంటారు తిరిగి సమయం చూసి దెబ్బ కొట్టేందుకు తమ తమ శక్తి యుక్తులనూ, తమ తమ ఆయుధాలనూ సిద్ధపరచుకొంటారు

వాళ్ళిద్దరూ ఎవరిని ఎవరూ ఇంత వరకూ గెలవలేదు అయితే ఒకరిని ఒకరు పడగొట్టి తమ ఆధిక్యతను నిరూపించుకునే ప్రయత్నం ఇద్దరిలో ఏ ఒక్కరూ మానలేదు

ప్రచ్ఛన్నంగా సాగే ఆ యుద్ధం లేనిదే వాళ్ళకు తోచదు మరి కాసేపటి పిచ్చాపాటి తరువాత విమలమ్మను సాగనంపి, "వెధవబుద్ధి ఎవరైనా పచ్చగా ఉన్నారంటే ఓర్వలేని తనం దాని బుద్ధికి తగ్గట్టే చేశాడు ఆ దేవుడు కూడా ఒక్క బిడ్డ తల్లి గొడ్డుబోతుతో సమానమని మరో బిడ్డకు నోచుకోలేదు "

సణుగుతూ లోపలికి వచ్చింది జానకమ్మ

చీర మార్చుకుని తల దువ్వుకుంటూంది సాకేత

కోడలు ఎక్కడికో వెళ్ళేందుకు తయారవుతూన్నట్టుగా గ్రహించిన జానకమ్మ విస్మయంగా అడిగింది . ఎక్కడికే ?'

ఏదో ఆలోచిస్తూ మౌనంగా ఉండిపోయింది సాకేత

కోడలితో మాట్లాడాలంటే జానకమ్మకు ఈ మధ్య కాస్త బెరుకుగానే ఉంది అయినా,"ఎక్కడికీ అంటే మాట్లాడవేమే " అంది బింకంగా

ఉలిక్కి పడింది సాకేత

"డాక్టరు దగ్గర కత్తయ్యా ఏమిటో ఈ మధ్య ఒంట్లో నలతగా ఉంటుంది ఒక్కసారి వెళ్ళివస్తే మంచిదనీ "

నీదంతా చోద్యమే సత్యా అయిన దానికీ, కాని దానికీ ఆ మందులు మింగితే మాత్రం మంచిదనుకున్నావా. ? పైత్యం చేసినట్టుంది . కాస్త అల్లం రసం తాగితే అదే సర్దుకుంటుంది ఈ మాత్రం దానికి డాక్టరు దాకా ఎందుకూ ?"


తల దువ్వుకుంటున్న సత్య దువ్వుకోడం ఆపి అత్తగారి వంక విస్మయంగా చూసింది


అత్తగారు ఇలా అంటుందేం ,?

భయం!... భయం!!

మతం మత్తు వేటగాళ్ళు
విసిరే విద్వేషపు బాణాల్ని చూచి
ప్రాంతీయ తత్త్వపు చేటుగాళ్ళు
రగిలించే అగ్ని జ్వాలల విస్ఫు లింగాల్ని చూచి
కులాభిమాన కుష్టురోగులు
ఉమ్మేస్తున్న ఉచ్ఛిష్టాన్ని చూచి
ఆకాశపు వేయి కన్నుల ఏంతశక్తి
విస్తుపోయి చూస్తుంటే భయపడి చస్తున్నాను!
అటు చూస్తే జయచంద్రుడు యిటుచూస్తే అరిబి
వెనుదిరిగి చూస్తే విజయసింహులు, క్రిట్టప్పలు
దేశమాతను తాకట్టు పెట్టడానికి సమకట్టిన స్తోత్రపులు
పాడుతున్న జయఘోషల పల్లవికి
పెదవి కదపకనే చరణాలను ఆలపించే
పదవి రుచి మరిగిన రాజకీయ రాబందులు
రమ్యంగా స్వార్థమే గమ్యంగా
రగిలిస్తున్న రభసను చూచి భయపడుతున్నాను!
శ్వాస శ్వాసలో మత విద్వేషం
చూపు చూపులో కులాభిమానం
అడుగడుగున ప్రాంతీయ తత్త్వం
గుండె గుండెలో సంకుచి తత్త్వం
మహమ్మారిలా మోహరిస్తుంటే
శ్రామిక శక్తికి సమతా రక్తికి సంకేతాలు
చీమలు తేనెటీగలు –
సంఘీ భావానికి సాక్ష్యాలు
కాకులు కోతి మూకలు–
ఆదిమజాతి సంస్కృతిని మళ్ళీ అలవరచుకొంటున్న
ఈ జాతి సంస్కారాన్ని అవహేళన చేస్తూ
విరగబడి నవ్వుతూంటే –
తలెత్తలేక భయపడి చస్తున్నాను!
అయినా బతుకుతున్నాను తలెత్తుకొని
ఏనాటికైనా రాం రహీమ్ రాబర్ట్ చేతులు కలుపుతారని!
ఆ సుమూహూర్తాన పాడిచే కొత్త పొద్దు
కోటి కాంతుల్ని విరజిమ్ముతుందని!

–పులికంటి కృష్ణారెడ్డి





ఎదవీణ మ్రోగిన వేళ

పక్కింటి పిన్నిగారు చెప్పినట్లు ఇది నిజంగా జబ్బే అయి ఉంటుంది అత్తగారు తెలీక అలా అనుకుని ఉన్నా మళ్ళీ తనతో ఇలా చెబుతుందేం

ఇది జబ్బుకాదు ఇది జబ్బుకాదు అని మనస్సు లోపలి పొరల్లో నుండి ఏదో గొంతు వినిపిస్తోంది సన్నగా

కానీ కానీ కాదు అనుకునేందుకు అవకాశంలేదు అవును అను కునేందుకు ఆధారాలు కనిపిస్తున్నాయి

సాకేతకు తలలో సన్నగా పోటు ప్రారంభమైంది శరీరంలో ఆయాసం, నిస్సత్తువచోటు చేసుకున్నాయి ఏమైనా విషయమేదో డాక్టరునుండి తెల్సుకునేవరకూ తనకు శాంతి లేదు

తిరిగి గబ గబా జడ అల్లుకోడం ప్రారంభించింది కోడలు తన ప్రయాణం ఆపుకుందో, లేదో అర్థం కాలేదు జానకమ్మకు

కానీ, ముఖం గంటు పెట్టుకు కూర్చుంది

గబ గబా తయారయి చెప్పులు తొడుక్కుని, వెళ్ళొస్తానత్తయ్యా " అని చెప్పి గుమ్మం దాటుతూన్న కోడలి వంక ముభావంగా చూసి, మౌనంగా ఉండిపోయింది జానకమ్మ

* * * * *

సుడిగాలిగా గదిలోకి దూసుకుపోతున్న సాకేతను ప్రధాన ద్వారం వగ్గర ఉన్న ఇద్దరు ముఖ్య శిష్యురాండ్రూ ఆపేశారు

నేను లోపలికి వెళ్ళాలి .

'ఇప్పుడు వీల్లేదు

నేను వెళ్ళాలి

వీల్లేదు స్వామీజీ ధ్యాన ముద్రలో ఉంటారు

అయినా సరే నేను వెళ్ళాలి

బుస కొడుతున్న పాములా ఉన్న ఆ పిల్లవంక చిత్రంగా చూశారు వాళ్ళు, ఇదిగో అమ్మాయ్ చెబుతూంటే నీక్కాదూ ? స్వామి వారు ఈ సమయంలో ధ్యానంలో ఉంటారని

"ఆ ధ్యానం సంగతే నేను తెల్సుకోవాలను కుంటున్నాను విసురుగా లోపలికి పోబోయింది సాకేత

"శిష్యురాండ్రిద్దరూ చెరోరెక్కా పట్టుకుని ఆపేశారామెను

'స్వామీజీ గట్టి మందే వేసుంటారే కుర్రది తాళ లేకపోతోంది ఒకామె మరో ఆమెతో చిన్నగా అంది

షటప్ ! సిగ్గులేదూ ఆడవాళ్ళు కారూ మీరు ఆశ్రమం పేరుతో వచ్చి వ్యభిచారం సాగించే మిమ్మల్ని ఏం చేసినా పాపమ్ లేదు నాదారి వదలండి లేకపోతే మిమ్మల్ని ఏం చేస్తానో నాకే తెలీదు

ఆవేశంతో ఊగిపోతోంది సాకేత

ఆ క్షణంలో ఆమెను చూసిన వాళ్ళకు మనస్సులో కాస్త జంకే కలిగింది గదిలో నుండి చిన్న గంట వినిపించడంతో శిష్యురాండ్రిద్దరూ ఒకరి మొహం ఒకరు చూసుకుంటూ గదిలోకి తీసుకెళ్ళారు

స్వామీజీ కనుసైగతో వాళ్ళు వెళ్ళిపోయారు

ఉద్రేకంతో ఊగిపోతూ, కోపంతో బుసకొడుతూ స్వామీజీ వంక తీక్షణంగా చూసింది సాకేత

తన చేతుల్లోనే శక్తి ఉంటే మీద పడి గొంతు పిసికేయాలనీ తన గోళ్ళకూ పళ్ళకీ శక్తి ఉంటే చిరుతలా మీద పడి అతని పొట్ట చీల్చేయాలనీ, గొంతు కొరికి రక్తం త్రాగాలీ అన్నంత ఆవేశంగా ఉంది సాకేత

చల్లగా నవ్వారు స్వామీజీ

ఆయన కళ్ళు ప్రశాంతంగా, చిరునవ్వు చల్లగా వెన్నెలలా ఉంది

థాంక్స్ చెప్పి పోవడానికి వచ్చావా సత్యా ?

కాదు నిన్ను మర్డర్ చేసేందుకు వచ్చాను

ఆహా అయితే ఆలస్యం ఎందుకు రా "

ఈమె ఆడది నన్ను ఏమీ చేయలేదనుకుంటున్నావేమో ఇదిగో ఈ కత్తితో నీ గుండెల్లో పొడుస్తాను నీ రక్తం త్రాగుతాను " సాకేత జాకెట్‌లో దాచుకున్న చాకు తీసుకుని ఒక్కో అడుగే ముందుకు వేసింది ఆవేశంగా

ఊ ఆ తరువాత ?"

ఆ ప్రశ్నకు సమాధానంలేదు ఆమె దగ్గర

నిజమే ఆ తరువాత తనేం చెయ్యడం ఇంత వరకూ ఆ విషయం తన ఆలోచనా పరిధిలోకే రాలేదు

అవును తరువాత తనేం చేస్తుంది

ఈ పాపాన్ని భరిస్తూ జీవిస్తుందా ?

"ఇంతకూ నేను చేసిన నేరం ఏమిటి సాకేతా ?"

"దుర్మార్గుడా ఇంకా నీ నేరం ఏమిటని అడుగుతున్నావా ? మత్తులో ముంచి నా దేహాన్ని కలుషితం చేశావ్ నన్ను నన్ను పతితను చేశావ్ "

"కాదు . వంధ్యగా, గొడ్రాలుగా ముద్రపడిన నిన్ను తల్లిని చేశాను

సాకేత తీక్షణంగా అతని వంకే చూస్తోంది

"ఇతని ప్రతి రూపం తనలో ఊపిరి పోసుకుంటుంది " ఈ ఆలోచన అప్పుడే క్రొత్తగా వచ్చినట్లు గుండెల్లో ఏదోలా అయి శరీరం అంతా తేలిపోతున్నట్లుగా నిస్సత్తువ ఆవరించింది. మరి నిలబడే శక్తి లేనట్లుగా నేల మీద కూలబడి పోయింది

(ఇంకా ఉంది)


మాటలకు మౌనానికి
మధ్య మధురక్షణాలు
ఏదియేమయినా ఫరవాలేదనుకొనే మధుర క్షణాలు మీ జీవితంలో ఎన్నో. మౌనసామ్రాజ్యం వొడిలో ఉద్వేగపూరితమైన నవ్వుతో—ఏకమైన వేళ. ఇంకెవ్వరూ. కాదు ఈ ప్రపంచమే ఏమైనా ఫరవా లేదు నిజమే. మీకు ఈ మధుర క్షణాలకు మధ్య ఏదీ అడ్డురాకుండా ఉండేందుకు అవసరమైనది కోహినూర్ లేత ఎఱుపు మీ మృదువైన ఆలోచనలకు సున్నితత్వానికి రక్షణనిస్తుంది శ్రేష్ఠమైన లేటెక్స్‌తో తయారుచేయబడినది పూర్తి రక్షణ నివ్వడానికి ఎలెక్ట్రానిక్ సాధనాలతో పరీక్ష చేయబడినది. మృదువుగా ఉండేందుకు ల్యూబ్రికేట్ చేయబడింది
KOHINOOR
సరిక్రొత్త ప్యాకింగ్‌లో ముచ్చటగా మూడు
KOHINOOR
లేత ఎఱుపు సుకుమారమైన కండోం
tk తయారీ.

కొత్తసైకిల్

—ఆకుండి సాయిరామ్

నేనుంటున్న గదికి కాస్త దూరంలో వున్న ఫ్యాక్టరీ వేసిన సైరన్‌కి ఉలిక్కిపడి లేచాను అప్పుడే తూరుపు తెలవారుతోంది కాకులు గోలగా అరుస్తున్నాయి! – బహుశా ఐదున్నరయి వుంటుంది! –

తలతిప్పి గదిలో ఓ మూల వున్న సైకిల్‌కేసి చూశాను కొత్త సైకిల్! నిన్ననే కొన్నాను! – దాన్ని చూసిన నా కళ్ళు ఆనందంతో తడి అయ్యాయి - తృప్తితో నా కడుపు నిండింది! – నా ఒళ్ళు పులకరించింది! –

పక్కమీంచి లేచి సైకిల్ దగ్గరకెళ్ళి ఆప్యాయంగా స్పృశించాను! –

వెంటనే తత్ కర్తవ్యం గుర్తొచ్చి గబగబా బొంత మడతపెట్టి ఓ మూలనున్న పెట్టిపై నుంచాను! – గూటిలోనున్న పందుంపుల్ల నోట్లో పెట్టుకొని, తువ్వాలు భుజంపై వేసుకొని గది తలుపులు దగ్గరగావేసి కాస్త దూరంలో వున్న నూతి దగ్గరకు నడిచాను! –

అరగంటలో కాలకృత్యాలు తీర్చుకున్నా! – నాకున్న మూడు జతల బట్టల్లో కాస్త బాగున్నది వేసుకున్నాను

వినాయకుడి కేలండరుకు అగరొత్తొకటి వెలిగించి నమస్కరించాను! –

సైకిల్ నొకసారి ఆప్యాయంగా చూసి దాని స్టాండును సున్నితంగా వెనక్కితోసి బయటకు తీసుకొచ్చాను

ముందురోజే రకరకాల రంగు కాగితాలు అంటించడంతో నా కంటికి ఎంతో సుందరంగా కన్పిస్తోందది! –

ముందురోజే సుబ్బయ్యశెట్టి కొట్లో అరువుకి తీసుకున్న రెండు కొబ్బరి కాయల్లో ఒకదాన్ని సైకిల్ కారేజికి తగిల్చి రెండో కొబ్బరికాయను సైకిల్ ముందుకెళ్ళి నెలకేసి కొట్టాను ముక్కలు ముక్కలుగా విరిగిందది! –

హేండిల్‌బార్‌ను రెండు చేతుల్తో పట్టుకున్నాను పెడల్‌పై కాలువేశాను మరుక్షణం రివ్వున దూసుకుపోసాగింది! –

పైడిమాంబ గుడి రాగానే సైకిల్ స్టాండువేసి కేరేజీకున్న కొబ్బరికాయను తీసికొని గుడిలోని కడుగేశాను. ఐదు నిముషాల్లో ప్రసాదంతో బయట పడ్డాను!....

అప్పటికి ఆరుంపావయ్యుంటుంది! –

న్యూస్ ఏజెంట్ అప్పల్రాజు దగ్గరకెళ్ళి ఆ రోజు దినపత్రికలు అతనిదగ్గర తీసుకొని సైకిల్ కారేజీకి తగిలించాను! –

అప్పుడు మొదలయ్యింది నా డ్యూటీ! –

ఏడుగంటలకల్లా పేపర్లు పంచడం పూర్తయ్యింది ఇంకా ఒక్క ఇంగ్లీషు పేపరు మాత్రం వుంది! అది రంగారావుగారిది! –

సైకిల్‌ను స్పీడుగా తొక్కుకుంటూ వెళ్ళి రంగారావుగారి ఇంటి ముందాపాను! – కేరేజీకి వున్న పేపరు తీసి ఇంట్లోని కడుగేశాను! –

నమస్తే సార్!

"రావోయ్ రాము! నీ పేపర్ కోసమే చూస్తున్నా ' అన్నారు సోఫాలో కూర్చుంటూ! –

పేపరు ఆయన కందించాను! –

"పేపర్‌బోయ్ ' అంటూ చెంగున వచ్చింది పాప, ఇవాళ కొత్త సైకిల్ తీసుకొచ్చావా! ఏదీ!

అంటూ బయటికొచ్చింది

హాయ్! ఎంత బాగుందో బాగా డెకరేట్ చేశావు రాము! అంటూ నావేపు మెచ్చుకోలుగా చూసింది నా హృది ఆనందంతో ఉప్పొంగింది! చిర్నవ్వు నవ్వాను

పుస్తకాల సంచిని హేండిల్‌బార్‌కు తగిల్చి, ఉండు! ఇప్పుడే వస్తా! అంటూ ఇంట్లోనికి పరుగెత్తింది! –

ఎందుకెళ్ళింది చెప్మా అనుకుంటూండగానే రివ్వున వచ్చింది పాప చేతిలో రంగు కాగితాలతో చేసిన పెద్దపువ్వు! – ఆ పువ్వును హేండిల్‌బార్ మధ్యలో అమర్చింది! –

అబ్బ! ఎంత బాగుందో సైకిల్ కదూ! అంటూ నావేపు చూసి నవ్వింది! –

ఆ చిన్నారి పాప చిర్నవ్వు నా గుండెల్లో ఆనందాన్ని రేపింది! అసలు ఆ ఆరేళ్ల పసిపాప సహాయంతో నే నేనో సైకిల్ కొనగలిగేను!

ఉద్వేగంతో ఆ పాప బుగ్గలు చిదిమాను! –

పేపరుబోయ్! టైం అయిపోయింది త్వరగా పద! అంటూ బేబీ సీట్‌పై కూర్చుంది! –

రంగారావుగారి దగ్గర సెలవు తీసుకొని సైకిలెక్కాను! – గతం నా మదిలో మెదలసాగింది! – నా మనసు పరధ్యానంగా వున్నా నా చేతులూ, కళ్ళూ సైకిల్ నడపడంలో అప్రమత్తంగా వున్నాయి! –

★ ★ ★

ఇక్కడకి వంద కిలోమీటర్ల దూరాన వున్న 'మక్కువ' అనే పల్లెటూరు నా జన్మస్థలం! – నా తల్లిదండ్రులకు నేనొక్కణ్నే సంతానం దిన వారీ కూలీగా పనిచేసే నా తండ్రి సంపాదన ఒక్కపూట తినడానికే మాకు చాలేదికాదు!.. ఎలాగోలా ఎనిమిదో తరగతివరకూ చదివిన నన్ను ఇంక చదివించలేకపోయాడు నా తండ్రి!.. ఐదేళ్లపాటు ఖాళీగా మా వూళ్ళోనే తిరిగాను!....

ఎలాగైనా బ్రతుకు తెరువు చూసుకోవాలన్న తలంపుతో ఈ విశాఖపట్నం వచ్చిచేరాను! – ఎటు చూసినా అయోమయంగా, అట్టహాసంగా వుండే ఈ విశాఖలో నాకు కనీసం కూలిపనైనా దొరికే అవకాశం లేకపోవడంతో నిరాశగా వెనక్కి వెళ్ళిపోదామనుకుంటున్నంతలో ఆపదలో ఆపద్బాంధవుడిలా కన్పించాడా పేపరుబోయ్! –

నిరాశగా పోతున్న నన్ను యధాలాపంగా పలకరించిన ఆ పేపరుబోయ్ సొంతవూరు మా వూరి ప్రక్కనే వున్న సాలూరు కావడంతో అతడు నన్ను మర్రిపాలెంలో తనుంటున్న గదికి తీసుకెళ్ళాడు! –

నేను చెప్పిందంతా విన్నాడు అతని వివరాలు తెల్సుకున్నా అతని పేరు చంద్రంట! –

నేను చెప్పింది విన్నాక అన్నాడు – నాకు ఇక్కడే బీటీ ఐస్ ఫ్యాక్టరీలో ఉద్యోగం దొరికింది అంచేత ఈ పేపరు బోయ్ పని మానేద్దామనుకుంటున్నాను న్యూస్ ఏజెంట్ అప్పల్రాజుతో చెప్పి నీకి పనప్పిస్తాను చేస్తావా!

నా చెవులను నేనే నమ్మలేకపోయాను కలా నిజమా అనుకున్నాను చంద్రం నాకు దేవుడిలా అగుపించాడు! – నా గుండె ఆనందంతో ఉప్పొంగింది! –

కాని ' సొంత సైకిలొకటుండేగానీ అప్పల్రాజు ఈ పని ఇవ్వడు! – ఎందుకంటే చాలా దూరం వరకూ - చాలా ఎక్కువ పేపర్లు పంచాలి సైకిలు లేకపోతే కష్టం అన్నాడు చంద్రం! –

నా ఉత్సాహమంతా నీరుగారిపోయింది! మళ్ళీ నిరాశా, నిస్పృహలలో మునిగిపోయాను

వాడిపోయిన నా మొహాన్ని చూసి పోనీ! ఇప్పుడు నేను బీటీ ఐస్ పాక్టరీలో చెయ్యబోయే ఉద్యోగానికి సైకిల్ అవసరంలేదు అంచేత నువ్వు నా సైకిల్‌ని వాడుకో అన్నాడు

చంద్రం నా కళ్లకు దేవుణ్ణి మించిన వాడిగా కన్పించాడు! –

చంద్రంతోనే కలసి ఉండసాగేను వారంరోజుల్లో చంద్రం బీటీ ఐస్ ఫ్యాక్టరీలో జాయిన్ అయిపోయాడు! – నేను పేపర్‌బోయ్‌గా అప్పల్రాజు దగ్గర కుదిరాను

రోజూ ఉదయాన్నే ఆరుగంటలకల్లా అప్పల్రాజు దగ్గర పేపర్లు తీసుకొని పంచడం మొదలెట్టాలి! – గోపాలపట్నంలో వుండే సూపర్‌వైజర్ రంగారావు-

గారిది చివరి ఇల్లు!- ఆయన ఇంగ్లీషు పేపరు తీసుకుంటారు!-

రంగారావుగారు చాలా మంచాయన! సాదరంగా మాట్లాడతారు ఆయనకో చిన్నారి ఆరేళ్ల కూతురుంది ఆ పాప పేరు వసంత!- పుత్తడి బొమ్మలా వుంటుంది!- నేను వారింటి కెళ్లగానే ఆ పాపే పేపరందుకొని వాళ్ల నాన్నగారి కందిస్తుంది!-

చక్రాల్లాంటి కళ్లను త్రిప్పుతూ ఎన్నెన్నో కబుర్లు చెబుతుంది పేపర్‌బోయ్ అంటూ ముద్దు ముద్దుగా నన్ను పిలుస్తుంది!-

పేపర్లు పంచడంలో అదే చివరిల్లు కావడంతో అక్కడో పావుగంటసేపు పాపతో ఊసులాడి తిరిగి వచ్చేస్తుంటాను!-

ఆ రోజు పేపరివ్వడానికి వెళ్లగానే రంగారావుగారు చెప్పారు, పాప కాలికి దెబ్బ తగిలిందట!- స్కూలి కెళ్లడాన్కి సిటీ బస్సెక్కుతూండగా జారిపడిపోవడంతో కాలు రాసుకు పోయిందట!-

నాకెంతో బాధ వేసింది!-

కాసేపు మౌనంగా వున్నాక నోరు పెగిల్చి ఆయనతో ఇలా అన్నాను సార్!- నేను రోజూ పంచే పేపర్లలో మీదే చివరిది- నేను ఎలాగూ వెనక్కి తిరిగి వెళ్లిపోవాలి!- పాప స్కూలు ఆ రూటులోనే కాబట్టి రోజూ నేను పాపను స్కూలుకి నా సైకిలుపై డ్రాప్ చేస్తాను సాయంత్రం కూడా ఇంటికి దిగబెట్టేస్తాను!-

కాసేపు ఆలోచించేక ఆయన సరేనన్నారు!-

ఆ రోజెంతో ఆనందించాను!- ఆ మర్నాటినుంచీ పాపను ఇండస్ట్రియల్ ఎస్టేటు దగ్గరున్న స్కూలికి దిగబెట్టే బాధ్యత నేను తీసుకున్నాను!-

నెలరోజులు గడిచాయి-పాపకీ నాకూ మధ్య స్నేహం బాగా పెరిగింది!- స్కూలికి చేరేంతవరకూ ఏవేవో కబుర్లు చెబుతూనే వుంటుంది!- పేపర్లు పంచడంకన్నా పాపను స్కూలికి దిగబెట్టడంలోనే నాకు ఎక్కువ ఆనందం వుంటోంది!-

ఓ రోజు హటాత్తుగా చంద్రం అన్నాడు ఓరేయ్! రామూ!- ఈ రోజు మా నాన్న దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది!- నాకు సాలూరులోనే ఓ ఉద్యోగం చూశాట్ట వెంటనే వచ్చెయ్యమన్నాడు ఉద్యోగం వివరాలు కూడా రాశాడు! అంటూ ఉత్తరం చూపెట్టాడు!-

నా గుండెల్లో రాయిపడింది చంద్రానికి సాలూరులో దొరికిన ఉద్యోగానికి సైకిల్ కూడా అవసరమేనని వాళ్లనాన్న ఉత్తరంలో వ్రాశాడు

సైకిల్ లేకపోతే నా ఉద్యోగం పోతుంది భవిష్యత్తు నాకు అంధకారంగా కన్పించింది!-

చంద్రం నావేపు చూడకుండానే అన్నాడు ఎల్లుండి సాయంత్రం వెళ్లిపోతాను

సైకిల్ లేకపోతే ఉద్యోగం పోవడమేకాదు పాపని రోజూ స్కూలుకీ, ఇంటికీ తీసుకెళ్లే అదృష్టపు అవకాశాన్ని కూడా కోల్పోతాను మనసంతా వ్యధతో నిండింది!- ఆ రోజు రాత్రి నిద్రపట్టలేదు!

మర్నాడు ఉదయం స్కూలుకి తీసుకెళుతున్నప్పుడు పాప నాతో అంది, ఏం పేపరుబోయ్! అలా ఉన్నావ్ ఒంట్లో బాగులేదా!?

పాపతో చెప్పాను రేపటితో నా ఉద్యోగం పోతుంది ఎల్లుండినుంచి ఏం చేయాలో

పాప ముఖం కూడా మ్లానమయినట్లు గ్రహించాను!-

స్కూలుకి పోతున్నంతసేపూ ఏవేవో మాట్లాడే పాప మరి మాట్లాడలేదు

ముడుచుకుపోయిన పాపముఖం చూసి బాధపడ్డాను!- మరోసైకిల్ కొనాలంటే డబ్బులేదు నా దగ్గర ఒక్క వంద రూపాయలు మాత్రమే వుంది ఆ డబ్బుకి సైకిల్ రాదు ఆలోచనలతో మెదడు మొద్దుబారి పోయింది!-

ఈ రోజు ఈ ఉద్యోగంలో చివరిరోజు అనుకుంటూ ఆ రోజు పేపర్లు పంచుతూ రంగారావు గారింటికి చేరాను!-

పేపర్‌బోయ్ వచ్చేశావా! అంటూ పాప ఇంట్లోకి పరుగెత్తి అరనిముషంలో తిరిగొచ్చింది పాప చేతిలో చిన్న పిల్లలు డబ్బులు వేసుకొనే కిడ్డీ బ్యాంక్ బొమ్మ వుంది!-

డాడీ రోజూ ఇచ్చే డబ్బులు ఇందులో దాచేను....- ఇప్పటికి మూడు వందల రూపాయలయ్యాయి ఈ డబ్బులతో నువ్వు సైకిల్ కొనుక్కో ఏం! అంటూ కిడ్డీ బ్యాంకులోని డబ్బులు తీసి అందుకొమ్మన్నట్లుగా నాకేసి చాచింది!-

అమాయకంగా వున్న పాప ముఖంకేసి నవ్వుతూ చూశానే తప్ప అందుకోలేదు

చూడు డాడీ! పేపరుబోయ్ డబ్బులు తీసుకోవట్లేడు ఫిర్యాదు చేస్తున్నట్లుగా వాళ్ల నాన్నగారితో అంది పాప!-

తీసుకోవయ్యా రామూ! అన్నారు రంగారావుగారు పేపరులోంచి తల ఎత్తకుండానే!-

సార్! అన్నాను విస్మయంగా!-

అవునయ్యా!- పాప చెప్పినట్లు విను అన్నారు నవ్వుతూ!

ఆశ్చర్యం ఆనందం, కృతజ్ఞత నిండిన కళ్లతో పాపకేసిచూశాను

పాప డబ్బును నాచేతిలో పెట్టింది!- ఒక్క ఉదుటన పాపను ఎత్తుకొని ముద్దులాడాను!-

కృతజ్ఞత వ్యక్త పరచడానికి నా నోట మాటరాలేదు ఆనందం గొంతుకి అడ్డుపడింది!-


★ ★ ★

బుచ్చిరాజుపాలెం ఎన్ ఎ డి కొత్తరోడ్ మర్రిపాలెందాటి పాప స్కూలును చేరుకుంది నా సైకిల్!

నెమ్మదిగా పాపను దింపాను!-

"అన్నట్టు....పాపా!.... మరచిపోయాను.... దేవుడి ప్రసాదం...." అంటూ జేబులోంచి కొబ్బరి ముక్క తీసి పాప కిచ్చాను.

కొబ్బరి ముక్క తింటూ ఓ చేత్తో టా టా చెప్తూ స్కూలులోని కెళుతున్న పాపను చూస్తున్న నా కళ్లు ఆనందంతో తడి అయ్యాయి!- □



ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎన్. ఎస్. ఆర్– విజయనగరం

మీ సమాధానాలు నేటి సమాజానికి మంచి సందేశంగా ఉపయోగ పడుతున్నాయి అనే చెప్పాలి మీ జవాబు లిలాగే ఇస్తూ గర్వంతో కళ్ళు మూసుకు పోయినవాళ్ల కళ్ళు తెరిపిస్తూ వుండండి అక్కయ్య ఇది పొగడ్త కాదు

★ మీరిలాగే ధూపం వేస్తే నాకీ గర్వంతో కళ్ళు మూసుకు పోయే ప్రమాదం వుంది స్వామీ– చదవండి సంతోషం కల్గితే సరే లేదా– తిట్టుకోండి మీరు తిట్టినా పొగిడినా నాకు బాధగా వుండదు దూషణ భూషణ రచనా రంగంలో – ఒకేలాగే స్వీకరించకల వయస్సొచ్చేసింది నాకు

రమణమూర్తి – చెంకిలి

ఎటెన్షన్ ప్లీజ్ మద్రాసు నుండి హౌరా పోయే మెయిలు అరగంట ముందుగా నడుస్తుంది?

★ దానికే మొచ్చిందయ్యా? డ్రయివరుగాని తాగి నడపటం లేదు కదా!!

బి.ఎస్.ఆర్.– హైదరాబాదు

ఆ నాడు దేశం కోసం త్యాగం చేశారు ఈ నాడు పదవి కోసం పోట్లాడుకుంటున్నారు

★ కాని వాళ్ళు వీళ్ళు ఒక్కరే కాదు! త్యాగధనులు– చేసినది చెప్పుకోలేదు కాని ఈ నాటి నాయకులకు సిగ్గు లేదు– పదవి కోసం దానిని త్యాగం చేస్తారు

ఎస్. ఎస్. – కాశిబుగ్గ

మేం ఇద్దరం పెళ్ళి చేసుకో పోతున్నాం మా పెళ్ళికి మీరు రారా?

★ ఏ రకం పెళ్ళి – దేవుడు సాక్షిగా అగ్ని సాక్షిగా సంతకాల సాక్షిగా? చెప్పందే ఎలా?!

యు. టి. – తుని

మా అమ్మకి ఏ జబ్బు లేదు గాని మా వదిన మా అమ్మకోసం పళ్ళు తోముకుందుకు నీళ్ళు పెట్టడం, పుట్టి పుణ్యానికి కాళ్ళకు నూనె రాయడం తల దువ్వడం లాంటి సకల పనులూ చేస్తూ మా అమ్మను ఉట్టి సోమరిపోతును చేస్తుంది ఎందుకిలా అంటే నామీద కోపం మా అన్నయ్య ఏం అనలేని స్థితిలో బాధ పడతాడు నాకు బాధగా వుంటుంది ఏం చేయడం?

★ ఓ వారం రోజులు మీ వదినని మంచం ఎక్కించండి – అప్పుడేం జరుగుతుందో చూస్తే – మీకే తెలుస్తుంది దారి!

జె. ఎస్. ఆర్. – పొద్దుటూరు

మెడికల్ షాపు వారు కంపెనీల వారిచ్చే శాంపిల్స్ మందులు అమ్ముతున్నారు ఎవరికి చెప్పాలి

★ న్యాయానికి డ్రగ్ ఇనస్పెక్టరుతో మొరపెట్టుకోవాలి లేదా– దొంగకి తాళం యిచ్చినట్టు కంప్లయింట్స్ పుస్తకం కొట్టువాడి దగ్గరే వుంటుంది! దాన్లో రాయండి- ఉపయోగం వుంటుందని కాదు మన మనస్సు తృప్తికి

ఇటీవల వస్తున్న సినిమాల పేర్లకి కథలకి సంబంధం వుండడం లేదు ఏం సినిమాలు బాబూ

★ ఉండాలా అని?!

వి. ఎ. ఆర్. – చింతాడ

రచయిత్రులలో కొంతమంది భార్య పోయిన సంపన్నుడు హీరోగా కథానాయికతో కథనం సాగిస్తున్నారు వారి రచనలలో మరీ అంత నిస్పృహ వారిని ఆవరించడం బాగుందా?

★ అలాంటి నిస్పృహలు ఆవరించేనా రచయితగార్లు ఒకరి వెనుక ఒకరుగా అమ్మాయిల క్యూలతో సరస సల్లాపాలు నడిపించడం? కాల్పనిక కథకి కాళ్ళూ చేతులూ వెతకకండి- కథ చదివిస్తోందా అని చూడండి రచయిత్రి రాసినంత మాత్రాన కథకీ ఆమె జీవితానికీ ముడివేయడానికి ప్రయత్నించడం- హిట్టింగ్ బిలో ది బెల్టు

జి. డి. ఎస్. – రేణిగుంట


మనసు లేని వానికి భార్యగా వుండడం కంటే మనుసున్నవాడికి ఉంపుడుకత్తెగా వుండడం నయమని ఒకరన్నారు ఇది ఎంత వరకు సమంజసం?

★ సమాజంలో మీ స్టేటస్ గురించిన బెంగ మీకు, మీ పిల్లలకి లేకపోతే- ఆ ఒకరన్నది- నిజమేమో! కాని ఉంపుడుకత్తె మీద మాత్రం మనసెన్నాళ్ళుంటుంది?!

ఎ. వి. పి. – బరంపురం

మీరు ఛస్తే ప్రశ్నావళి ఎవరికిస్తారు?

★ నే చచ్చాక ఎవరు రాస్తే నాకేం?! మీ కర్మ!




ఇప్పుడు లభిస్తూన్న

డీలక్స్

నిరోధ్

మరింత నునుపైనది



సున్నిత మనస్కులైన దంపతులకు

అయిదింటికి
రూ. 1/-

★ ఉత్తమ మైన నాణ్యత గలది.
★ ఎలక్ట్రానిక్ సాదనాలతో పరీక్షింపబడినది.

అన్ని పెద్ద పట్టణాలలో
విక్రయింపబడుచున్నది

davp 84/28

సీరియల్

కాగితప్పు పడవలు

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

(గత సంచిక తరువాయి)

జగ్గారావు అసలు విషయం బయటపెట్టి తన పరువు, మర్యాదలు గంగలో కలపకుండ, దోషమంత తనపైనే వేసుకుని చక్కని అబద్ధమాడి తనని కాపాడేడు తను ఇన్నాళ్ళు జగ్గారావు జులాయి మనిషనుకుందిగాని జగ్గారావు చాలా మంచివాడు తనను చాల రోజులైంది ప్రేమిస్తున్నానని ధైర్యంగ అందరి ముందర అన్నాడు నిజంగ తనని జగ్గారావు అంతగ ప్రేమిస్తున్నాడా? అందుకేనా అంత గౌరవంగ తనతో ప్రవర్తించేడు సుమతి వెనుకటి దినాలు తలచుకుంటే అది నిజమని తోచింది జగ్గారావు తనతో ఎప్పుడు సరసంగ ప్రవర్తించలేదు ప్రేమగ చూసేవాడు, మర్యాదగ ప్రవర్తించేవాడు తను ఎంత అంధురాలు ఆ చొక్కారావు వట్టి పిరికివాడు జగ్గారావుని చూడగానే భయంతో వణికిపోయి పారిపోయేడు తను ఏమయిపోవాలనుకున్నాడు?

ఇంతకీ తను గుడ్డిది కాకపోతే చొక్కారావులో ఏం ఘనత చూసి తను ప్రేమించింది ఇంతకీ తను ప్రేమించిందా? హృదయాన్ని పరిశోధించి చూస్తే సుమతికే సంశయంగా ఉంది అజ్ఞానంలో కల్గిన ఆవేశంలో చేసిన వెధవ పని అది ఈ దుస్సంఘటనే జరిగినప్పటినుండీ, సుమతి దృక్పధం విశాలమైంది ఆలోచనశక్తి కల్గింది తను చేసిన పొరబాటు గురించి, జగ్గారావు చేసిన మేలు గురించి తలచుకుంటూ ఏదో మగత నిద్రపోయింది సుమతి

కుటుంబరావు శరీరం కోపంతో ఉడికి పోతూంది గదిలోకి వెళ్ళి సుమతిని బాదుదామని ఉంది గాని జయలక్ష్మి అతడ్ని వారించింది రామారావు ఆ రాత్రి ఇంట్లో ఉండడంవల్ల ఎవ్వరు స్వేచ్ఛగ ప్రవర్తించి ఘాటుపదజాలంతో తిట్టడంకాని కొట్టడం చేయలేకపోయేరు రామారావు వెళ్ళిపోనీ దీనిపని చూద్దాం అన్న కోపంతో ఉన్నారు. కుటుంబరావు, కమలమ్మ, కృష్ణుడు

జయలక్ష్మి ధోరణి వేరే విధంగానుంది తల్లిలేకపోవడం, తండ్రికోపమేగాని ఆ ఇంటి బాధ్యత సరిగా స్వీకరించలేకపోవడం, తమ్ముడు పై ఊరిలో చదువు, తను పై ఊరిలో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించడం సుమతి విచ్చల విడిగ తిరిగి ఇట్లాంటి దుస్సాహసం చేయడం – ఇవన్ని ఆమె మనస్సును కలచివేసేశాయి దుఃఖం పొంగుతుంది ఆమెకు మనసార తనవాడనుకున్న రామారావు గుండె మీద తలపెట్టుకుని ఏడవాలనుంది అప్పుడే అతడి ఊరడింపువల్ల తనకు ప్రశాంతత చేకూరుతుంది కాని ఏ బంధం లేకుండ తను ఆ పని ఎలా చేయగలదు ఆ ఇంట్లో! అలా చేసినా రామారావు తన గురించి ఏమనుకుంటాడో!

కమలమ్మ వసారాలో పడుకుంది తన మురళిమీద చెయ్యివేసుకుని కొడుకు ఏ గొడవలు తెలియక హాయిగా నిద్రపోతున్న, ఆమెకు నిద్ర పట్టడంలేదు ఏం బ్రతుకులు అన్న చీదరింపు కల్గింది తండ్రి ఏదో సంబంధం చూసి పెండ్లి చేసేడు తనకు తన భర్త మనస్సు చాల గొప్పది తనని ఎంతో గౌరవంగ, ప్రేమగ చూసుకునేవాడు కాని తనకా మంగళశోభ ఎక్కువకాలం నిలవలేదు భర్తను పోగొట్టుకుని చిన్న కొడుకును వెంటబెట్టుకుని, మళ్ళీ ఏ ఇంటినుండి బయలుదేరి వెళ్ళిందో ఆ ఇంటికే చేరింది ఇప్పుడు ఆ ఇంటి బాధ్యతను తల్లిలా స్వీకరించవలసి వచ్చింది తన అదుపులో పెరిగిన పిల్లే సుమతి – ఇది ఇలా తయారయింది ఇప్పుడేమిటి చెయ్యడం? వాళ్ళు సినిమాకి పోలేదు – ఏ లాడ్జికో పోయేరు పైపెచ్చు రౌడీ వెధవ ధైర్యంగ దానిని తిరిగి ఇంటివరకు దిగబెట్టేడు – ఎంత ధైర్యం! ఇలా కమలమ్మ ఆలోచనలు అల్లుకుపోతున్నాయి

ఇంట్లో ఎవ్వరూ జగ్గారావు చెప్పిన సినిమా సాకుని నమ్మలేదు అందరు ఒక నిర్ధారణ చేసుకున్నారు. జగ్గారావు సుమతిని పాడుచేసేడని పైపెచ్చు రేపు వచ్చి మాట్లాడుతాడట – వాడి బొంద ఏం మాట్లాడుతాడు!

"ఎక్కడికి తగలడ్డావురా?" తల్లి వేసిన ఈ ప్రశ్నకు జగ్గారావు చాల ఆశ్చర్యపోయేడు. తల్లి తనని గదమాయించి అడగడం చాల కాలమైంది మానుకుంది.

"అదేమిటి అమ్మా కొత్తగా ఇలా ప్రశ్నిస్తున్నావు?" ఆశ్చర్యపోతూ అన్నాడు తల్లి ఇంకా చిరాకుగానే ఉంది. కొడుకు వైపు తిన్నగా చూచింది

"సుమతి తండ్రి దానికోసం వెతుక్కుంటూ మనింటికి మధ్యాహ్నం వచ్చేడు చాల కోపంగ నన్ను దాని గురించి అడిగేడు – నాకేమి తెలియదన్నాను – వెళ్ళిపోయేడు జగ్గూ – ఏమిటి జరిగింది?"

జగ్గారావు నవ్వేశాడు

"ఏమి లేదులేవే అమ్మా సుమతి నేను విశాఖపట్నం వెళ్ళి ఓ మాంచి సినిమా చూసి వచ్చేం కాస్త ఆలస్యమైంది – అంతే దానికంత రాద్ధాంతం దేనికో

"అయితే కుటుంబరావుగారికి చెప్పి తీసుకుని వెళ్ళలేక పోయేవు?"

"అతడికి తెలుస్తే సుమతిని బయటకు పోనిస్తాడా – పైగా నాతో వెళ్ళనిస్తాడు?"

కొడుకు తనని తను తక్కువ చేసుకుని మాట్లాడడం తల్లికి బాధగానే ఉంది

[illegible]

నికేమిటిరా లోటు – ఆస్తి లేదా, చదువులేదా రూపం లేదా?

తల్లి మెత్తబడగానే జగ్గారావు ఆదరంగా తల్లికి చేరువుగ వచ్చి అమ్మా! నువ్వు కోపగించుకోనంటే నే నొకటి చెబ్దామనుకుంటున్నానే అన్నాడు మురిపెంగా

చెప్పురా జగ్గు, నా కెందుకురా కోపం

అది కాదమ్మా – సుమతి చక్కనిది సుమతిని పెండ్లాడుదామని ఉంది మామయ్యను నువ్వోసారి అడిగి చూస్తావా?

శకుంతలమ్మ ఆలోచనలో పడింది అంతకుముందు గత సంవత్సరం ఏదో మాట వరసకి సుమతి తన కోడలంటే కుటుంబరావు చ(రుమని లేచేడు

ఏం చూసుకుని పిల్ల నివ్వాలమ్మా ఛదువు స్కూలు ఫైనల్‌తో ఆపేసేడు ఏం ఉద్యోగం చేస్తాడు చెప్పు? ఇంతకీ వాడికి ఉద్యోగం చెయ్యాలని ఉందా? జులాయిగా తిరిగే వాడికి నా కూతుర్నివ్వలేనమ్మా అని ఖచ్చితంగా చెప్పేసేడు

ఏమంటాడో అతడు? జంకుతు అంది

'ఇప్పటి పరిస్థితి వేరు – నువ్వోసారి అడిగి చూడమ్మా "

సరేలేరా – అలాగే వీలు చూసుకుని అడుగుతా

(13)

కాఫీ త్రాగిం తరువాత కుటుంబరావు పెద్ద కూతురు కమలను రెండో కూతురు జయను పిలచి సుమతి గురించి అడిగేడు

కమలా! సుమతి ఈ కుటుంబ గౌరవాన్ని గంగలో కలిపింది సినీమా కెళ్ళి వచ్చామన్న కధను నేను నమ్మలేను ఇప్పుడు దీన్ని మనం యేమి చెయ్యాలి అన్నదే నాకు తోచకున్నది

నాన్నా! నువ్వు తొందరపడకు నేను నింపాదిగ సుమతిని జరిగిందేమిటో చెప్పమంటాను నిజం తెలిసేక మనం ముగ్గురం కూర్చుని ఏమి చెయ్యాలో అప్పుడు నిర్ణయించుకుందాం

పోనీ జయా నువ్వే అడగరాదు?

దానికి నేనంటే భయం – నాతో ఏమి చెప్పదు సరికదా, మరిన్ని అబద్ధాలాడుతుంది అక్కయ్యే అడగని నా ఉద్దేశంలో అది సినిమాకే పోయుంటుంది వాడితో

నీకు తెలియదే జగ్గారావు మంచివాడు కాడు ఈ ఊర్లో అందరికి తెల్సు వాడు అమ్మాయిలతో విశాఖలో తిరుగుతుంటాడని వాడ్ని వాడి తల్లి మురిపెంచేసి అలాతయారు చేసింది అందుకే వాడిలా అచ్చు వేసి వదలిన ఆంబోతులా ఊరిమీద పడ్డాడు" అన్నాడు కుటుంబరావు

'పోనీ నాన్న నేను, రామారావు వాళ్ళింటికి వెళ్ళి జగ్గారావుతో మాట్లాడితే

ఆ రౌడీ వెధవ మీతో సరిగా చెప్తాడా మీ వెర్రిగాని వాడు, అది ఎన్నాళ్ళనుంచో వేసుకునుంటాడు ఈ ప్లాను ఇంకా కొన్ని రోజులు గడపడానికి డబ్బు చాలకో, లేక లాడ్జీలనుండి పోలీసులు తరుమడంవల్లో మళ్ళీ ఇంటికి చేరేరు చెడిపోయిన వెదవలు

కుటుంబరావు క్రమ క్రమంగా ఉద్రేక పడుతున్నాడు ఆ సమయంలో శకుంతలమ్మ, ఆమె కొడుకు జగ్గారావు ఇంటికి వచ్చేరు వాళ్ళని చూసి అందరు గతుక్కుమని ఊరుకున్నారు తండ్రికి కాస్త దూరంగ జరిగి నించున్నారు శకుంతలమ్మను వచ్చి కూర్చోమని ఎవ్వరు అనలేదు శకుంతలమ్మే ఓ స్టూలు లాగుకుని కుటుంబరావు కూర్చున్న వాలు కుర్చీకి చేరువలో వేసుకుని కూర్చుంది జగ్గారావు హాలు కిటికీ వద్దకు వెళ్ళి నించున్నాడు పరిస్థితి గమనిస్తే ఆ ఇంట్లో ఏదో గొడవ జరిగిందనే జగ్గారావు అనుకున్నాడు

అన్నయ్య! నేను నీకు క్షమాపణ చెప్పుకుందుకు వచ్చేను '

దేనికని? కోపంగానే ప్రశ్నించేడు కుటుంబరావు

చూడన్నయ్యా – కోపగించుకోకు – ఏదో తెలిసీ తెలియని జ్ఞానం నిన్నను మా జగ్గు మీ అమ్మాయిని తీసుకుని విశాఖపట్నం వెళ్ళి సినిమా చూసుకుని వచ్చాడుట – మరోలాగనుకోకు

ఆ పిల్ల తండ్రినికదా – ఇంకా బ్రతికి ఉన్నానుకదా! నన్ను అడగాలని నా అనుమతి తీసుకోవాలని తెలియదు?

"అదే పొరబాటు జరిగి పోయింది – అదే వాడ్ని క్షమించమంటున్నా

ఇంతకీ మా బంగారం మంచిది కానప్పుడు కంసాల్ని అని ప్రయోజన మేమిటిలే!

ఏదో చిన్న వాళ్ళు ఏది తప్పో, ఏది ఒప్పో తెలియదు '

అవునమ్మా తెలియదు – వాడికి పాతికేళ్ళు పైనబడ్డా ఇంకా నీకు చంటివాడే వాడికి ఒక్కడే తెల్సు కంటికి నదరుగా ఉన్న అమ్మాయిల్ని తీసుకుని లాడ్జీలకు పోవడం ఈ దిక్కుమాలిన లాడ్జీ లొకటి కుక్క గొడుగుల్లా విశాఖపట్నమంతా వెలిశాయి పడుపు వృత్తి నిర్విఘ్నంగా



సాగిపోతుంది నీ కొడుకులాంటి రాజపోషకులుండబట్టే అవి అలా వర్ధిల్లుతున్నాయి వాటి గురించి ఎవ్వరూ పట్టించుకోరు ఈ పోలీసులు మామూళ్ళు వసూళ్ళు చేసుకోవడమే గాని నీతి గురించి ఏమి చేయరు

ఈ మాటలకు శకుంతలకు, జగ్గారావుకు కోపం వచ్చింది రత్నం లాంటి తన కొడుకు గురించి అలా నీచంగ అన్నందుకు ఆమెకు చాల కోపం వచ్చింది

"ఏమిటన్నయ్యా – నువ్వు నాకు బంధువని ఇలా చనువుగ వచ్చి క్షమాపణ చేప్పుకుంటుంటే మరీ పెచ్చురేగి పోతున్నావు నా కొడుకు లాడ్జీలక

కాగితపు పడవలు

పోవడం నువ్వు చూచేవా చెప్పు? లేక వాడీ ఊర్లో ఎంతమంది అమ్మాయిలను చెరపడం నీకు తెల్సు చెప్పు వాడికి ఉద్యోగం లేక ఆ ప్రయత్నంలో విశాఖపట్నం తరచు వెళ్ళడం చేతకదూ నువ్విలా నోటి కొచ్చినట్లు అంటున్నావు?

'ఊర్లో అమ్మాయిల గురించి నా కెందుకు – నా కూతురు సంగతే చెప్పు వాడితో విశాఖపట్నంలో ఓ రోజంతా గడిపి అర్ధ రాత్రి ఇంటికి చేరిందని ఈ పాటికి ఊరంత తెల్సిపోయుంటుంది – మరి దానికి పెళ్ళి పెడాకులు ఎలా జరుగుతాయో చెప్పు?"

అదే నేను మాట్లాడడానికి వచ్చేను

వాడు చేసిన ఈ వెధవ పనికి ఇంకా మాట్లాడథానికి ఏముంది?

మామయ్యా ఆగు – ఏమిటో మాటలు మీరుతున్నారు? ఇంతకు-ముందు నన్ను ఓ రేకుగా చిత్రించేవు – ఇప్పుడు తిట్లు లంకించుకుంటు-న్నావు జాగ్రత్త! నేనంత మర్యాదస్తుణ్ని కాను నాకు చాల తిట్లు వచ్చు ఇంతకీ అసలు సంగతి తెల్సుకోకుండ నోటి కొచ్చినట్లు మాట్లాడుతున్నావు నీ కూతురు . ఆ క్షణంలో అంత కోపంలోను ఎదురుగ గది గుమ్మం వద్ద నిలుచున్న సుమతిని చూచేడు జగ్గారావు వెంటనే ఆగిపోయేడు

సుమతి కంటి వెంట నీరు ఏక ధారగా నుండగ, ఆమె చేతులు జోడించి నమస్కరించి ప్రాధేయపడడం జగ్గారావుతో బాటు జయలక్ష్మి, కమలమ్మ చూచేరు వాళ్ళకేమీ అర్థం కాలేదు బహుశా రెచ్చిపోకు అంటున్నాది అనుకున్నారు

ఆ ఆగిపోయేవేమి? నా కూతురు ఏం చేసింది?

'మీ కూతురికి నా తప్పులో వంతుంది కద

చూడబ్బాయి – అది చిన్న వయస్సుది – అజ్ఞానం మరి నీ వివేకమే-మైంది? అని కమలమ్మ కలుగజేసుకుంది

ఇంతకీ ఏం జరిగి పోయిందని మీరంతా ఇలా కేకలువేసి గొడవ చేస్తున్నారు సినీమాకి వెళ్ళేం అంతకన్నా మరేమి ఘోరం చేసేయలేదు "

"అవునయ్యా – సినిమాకే వెళ్ళేరు మధ్యాహ్నం రెండు నుంచి రాత్రి పది గంటల వరకు! కుటుంబరావు కోపంగా అన్నాడు

నమ్మితే నమ్మండి – లేక మీకు తో చినట్లు అనుకోండి

ఏం చెబ్దామని వచ్చేవు శకుంతలత్తా? అని కమలమ్మ అడిగింది ఆమె మనస్సులో చిన్న ఆశ కల్గింది

"మరేమి లేదమ్మా – మీ నాన్న చెప్పనిస్తేగా మా జగ్గుకు మీ అమ్మాయంటే వల్లమాలిన అభిమానం అదంటే వాడికి ప్రాణం సుమతినే పెండ్లి చేసుకుంటానని భీష్మించుకుని కూర్చున్నాడు నీ ఉద్దేశం యేమిటి అన్నయ్యా?


అయితే అలా బీష్మడిలా బ్రహ్మచారిగా యేడవని నా కూతుర్ని మాత్రం వాడి కిచ్చి పెండ్లి చేయను అని కోపంగా నిఖచ్చిగా చెప్పేసేడు కటుంబరావు


ఆ జవాబుతో శకుంతలకు. జగ్గారావుకు కోపం కల్గింది

ఏం నా కొడుక్కు ఏం లోపమని? వయస్సు లేదా రూపం లేదా. ఆస్తి లేదా? ఉద్యోగానికేం ఇవాళ కాకపోతే రేపు వస్తుంది అంతవరకు రోడ్ను మీద నిలబడక్కరలేదు మాకు బోలెడంత ఆస్తి పాస్తులున్నాయి పాతికేళ్ళవరకు కూర్చొ తిన్నా ఫరవాలేదు

"ఉన్నాయమ్మా – అన్నీ ఉన్నాయి గాని మనిషికి ముఖ్యంగా కావల్సిన ఆ గుణం మాత్రం లేదు అందుకే నేను వాడ్ని అల్లుడిగా చేసుకోలేను

సరే మామయ్యా – సరే నీ మొండితనమే కానియ్యి నీ కూతురు నాతో చెడిపోయింది కదా – దీన్ని ఈ ఊరులో కాదుకద, ఈ చుట్టు పట్ల ఎవడు చేసుకుంటాడో నేను చూస్తా ఈపాటికి నీ కూతురు సంగతి ఈ జిల్లా అంతా





తెల్సిపోయుంటుంది నువ్వే ఆఖరికి గతిలేక నా కాళ్ళ దగ్గరకు వస్తావు పదమ్మా ఈ మొండి వాళ్లతో మనకేమిటి కోపంగా గుమ్మం వరకు నడచేడు

శకుంతలమ్మ లేచి మౌనంగ కొడుకునునుసరించింది కుటుంబరావు లేచి నించుని ఆవేశంతో ఊగిపోయేడు

ఒరే జగ్గారావు! నా కూతుర్ని తీసుకునిపోయి చెఱచి, తరువాత దాన్నిచ్చి పెండ్లి చేయమని బ్లాక్‌మెయిల్ చేస్తావురా? నీలాంటి నీచుడికి నా బొందిలో ప్రాణం ఉండగ, నా పిల్ల నిచ్చి పెండ్లి చేయను తెల్సుకో!' అని ఉద్రేకంతో కేకలు వేయడంలో అతడికి రక్తపుపోటు వచ్చి నేలమీద పడిపోయేడు

అందరూ ఆశ్చర్యంతో చుట్టు చేరేరు ఆ సరికే తొందరగ నడుచుకుంటు శకుంతల, ఆమె కొడుకు వెళ్ళిపోయేరు వాళ్ళకీ సంఘటన తెలియదు

రామారావు వెంటనే వీధిలోకి పరుగెత్తేడు డాక్టరును పిలుచుకుని రావడానికి గది ద్వారం వద్దే అత్యంత దుఃఖంతో సుమతి కుప్పలా కూలిపోయింది తెలివి తప్పి పడిపోయిన తండ్రి చుట్టు ఎంతో ఆందళన చెందుతు కమలమ్మ, జయలక్ష్మి, కృష్ణ కూర్చున్నారు

డాక్టరువచ్చి కటుంబరావుని పరీక్షించి ఓ ఇంజక్షను ఇచ్చేడు ఏవో కొన్ని మందులు చీటీమీద వ్రాసిచ్చి, బజారునుండి తెప్పించి ఉంచమన్నాడు కుటుంబరావుకి తెలివి వచ్చిం తరువాత ఆ మందుల్నివ్వమన్నాడు తను సాయంత్రం వచ్చి మరో ఇంజక్షను ఇస్తానన్నాడు

డాక్టరుగారు! మరే భయం లేదు కదా?' అని జయలక్ష్మి అడిగింది, డాక్టరుగారి చేతిలో రెండు పది రూపాయల నోట్లను ఉంచుతు

డాక్టరు కాస్త తటపటాయించేడు అతడి మౌనాన్ని గమనించి అందరు మరింత అందోళన చెందేరు డాక్టరు మరి చెప్పక తప్పలేదు

చూడమ్మా! మీరు పెద్దగ భయపడవలసిన పరిస్థితి ఏమీలేదు ఇంతకీ అతనికి ఈ రక్తపుపోటు కొద్ది సంవత్సరాలుగ ఉంది అడప తడప నావద్దకు వచ్చి మందు పుచ్చుకోవడం తప్ప తగు జాగ్రత్తలు తీసుకున్నట్టులేదు ఇప్పుడు అదే రోగం ఉధృతమ్మై ఈ స్ట్రోకు వచ్చింది అతనికి తెలివి వచ్చేకె మనకి పరిణామం సంగతి తెలుస్తుంది '

"అంటే ఏమైన ప్రమాదముందా?"

"ప్రాణానికేం భయంలేదుగాని పక్షవాతం కాస్త రావచ్చు అది ఏయే అవయవ భాగంకి పరిమితమౌతుందో ఇప్పుడు చెప్పలేం, పక్షవాతం రాకపోను వచ్చు అంతా ఆ భగవంతుని దయ మీరేం భయపడిపోకండి నేను సాయంత్రం వస్తాను, అని డాక్టరు వెళ్లిపోయేడు

రామారావు, మిగతా పిల్లలు కలసి కుటుంబరావుని గదిలోకి తీసుకుని వెళ్లి మంచంమీద పడుకో బెట్టేరు రామారావు ట్రైయినులో తన ఊరు కంటకాపల్లి వెళ్లి స్నానంచేసి, బట్టలు మార్చుకుని బోజనంచేసి మధ్యాహ్నం వస్తానని చెప్పి స్టేషనుకు బయలుదేరేడు జయలక్ష్మి తను స్టేషనువరకు వస్తానని చెప్పి రామారావుతో బయలుదేరింది

ఫ్లాట్‌ఫారం మీద జనం అంతగలేరు ఫ్లాట్‌ఫారమ్ చివరకు వెళ్దామని జయలక్ష్మి చెప్పగ రామారావు ఆ కొనకి చేరేడు అక్కడ ఓ చెట్టు ఉంది దాని ప్రక్కగ రామారావు నించున్నాడు

"ఏమిటి జయా – అనవసరంగ భయపడకు మీ నాన్నగార్కి ఫరవా-లేదులే తేరుకుంటారని నాకు నమ్మకంగ ఉంది


జయలక్ష్మి జవాబు చెప్పలేదు హఠాత్తుగ రామారావు నడుం చుట్టు చేతులు పోనిచ్చి తలని రామారావు గుండెకు ఆన్చి అంతవరకు అణచి పెట్టు-కున్న దుఃఖాన్ని వదిలింది గట్టుతెగిన వాహినిలా ఆ దుఃఖం సాగిపోయింది వెక్కి వెక్కి యేడుస్తున్న జయలక్ష్మిని అతడు ప్రేమతో దగ్గరగ తీసుకుని ఆమె తల నిమురుతూ – "జయా! ఏమిటి చంటిపిల్లలా ఈ యేడుపు ఊరుకో నేను నీకు ధైర్యంగ ఉంటానుగ మీ నాన్నగారు రేపీపాటికి లేచి తిరుగుతారుగ మరేం భయపడకు," అని ఓదార్చనారంభించేడు

"రామారావు! నేను చాల కష్టాలు పడ్డాను ఆఖరికి నన్ను ఓదార్చే దిక్కు లేకుండా పోయింది నన్ను వివాహం చెసుకో అప్పుడు ధైర్యంగా నేను నీ గుండెమీద తలపెట్టుకుని విశ్రాంతి తీసుకుంటాను నా బాధ్యతలు నీవిగా చేస్తాను నువ్వు పురుషుడివి నీవు బరువుని మోయగలవు నేను నిజంగ అబలను నాకు నీ అండ దండలు యెంతో అవుసరం నన్ను నీదాన్ని చేసుకో నాకు శాంతిని కల్గించు," అని వేడుకుంది

"వెర్రిదానా! ఏ నాడో నువ్వు నాదానివయ్యేవు నీ అనుమతి కోసమే నేనిన్నాళ్ళు వేచివున్నా నాకు జీవితంలో నువ్వు నా భార్యవి కావడం కన్న కావల్సింది మరేమిలేదు మీ నాన్నగార్కి నయం కాగానే ఇద్దరం సింహాచలం వెళ్లి దైవ సన్నిధిలో మన రెండు కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహం చేసుకుందాం, నువ్వు ధైర్యంగా ఉండు అదిగోబండీ వస్తుంది నేను మధ్యాహ్నం వస్తానులే

ఆ రాత్రి సుమతి తండ్రి మంచంవద్ద కూర్చుంది కుటుంబరావు కింకా తెలివి రాలేదు ఆ సాయంత్రం డాక్టరు వచ్చి మరో ఇంజక్షను ఇచ్చి వెళ్లేడు

(ఇంకా ఉంది)



కె. వి. యస్. యల్. యన్. పి. – గజపతి నగరం

నా వయస్సు 16 సంవత్సరములు నేను ఎక్కువగా నవ్వినప్పుడు లేదా పరిగెట్టినప్పుడు నాకు గుండెలో ఎడమ ప్రక్క నెప్పి వస్తున్నది ఈ నెప్పి 15 నిముషములు వుంటుంది మరల తగ్గిపోతుంది ఈవిధముగా నెప్పి అప్పుడప్పుడూ మాత్రమే కనిపిస్తున్నది

★ ఛాతీ భాగంలోని కండరాల బలహీనత వల్ల ఇలా జరుగుతుంది బాగా ఊపిరి పీల్చే ఎక్సర్‌సైజులు చేయటం మంచిది. 'బుల్ వర్కర్' మొదలయిన వాటితో ప్రయత్నించండి

ఎం.జి. – దుబాయి

నా వయస్సు 30 సంవత్సరములు నాకు ప్రస్తుతం ఇద్దరు పిల్లలు కాని నా భార్య ప్రస్తుతము నన్ను ఒక్క కూలీగా చూస్తోంది ఎందుకంటే నా మొదటి సంతానం మరణించినది రెండవ సంతానం 5వ నెలలో పోయినది మూడవది డాక్టరు చలువ వలన చక్కగా జరిగినది నాలుగవది బాగానే వుంది కాని ఇప్పుడు నా భార్య మూడు నెలల గర్భం పోయింది అప్పటి నుండి నీవు చాల తిరుగుడు మనిషివి. అందుకే ఇలా అయినది అని అనుమానం నేను నిజంగా ఒక స్త్రీని ఉంచుకొన్నాను కానీ ఈ లోపం నా వల్ల జరిగిందా?

★ మీరు, మీ శ్రీమతి నెత్తురు పరీక్ష (వి డి ఆర్ ఎల్) చేయించుకోవటం అవసరం ఫలితాన్నిబట్టి చికిత్స చేయించుకోవలసి ఉంటుంది ఎవరివల్ల జరిగినా లోపం లోపమే!

సి.కె. – కువాయిట్

నాకు ప్రతి దినము తలనొప్పి వస్తుంది మాత్ర తింటే తగ్గిపోతుంది ప్రతి దినము మాత్ర తింటే శరీరమునకు హాని కలుగునని భయముగా వున్నది

★ తలనెప్పి రావటానికి చాలా కారణాలున్నాయి కారణం తెలుసుకోకుండా ప్రతి దినము మాత్రలు వాడటం వల్ల లాభం ఏమీ ఉండదు. కళ్ళు, ముక్కు, చెవులు, గొంతు, మెదడు నరాల నిపుణులకి చూపించి రోగ నిర్ధారణ చేసిన తర్వాత మందులు వాడాలి అరుదుగా సైకియాట్రిస్టుల సలహా కూడా పొందవలసి వస్తుంది □




ప్రవేశపెడుతున్నాం
జై కిసాన్
సామ్రాట్
18:46:0
JAI KISAAN
SAMRAT
18 : 46 : 0
GRS 40.4 KG
NET 40 KG
ZUARI AGRO CHEMICALS LTD
GOA
JAI KISAAN
మీ పంటలను ఉవ్వెత్తున పెరిగేటట్లు
చేసేందుకు అత్యధిక ఫాస్ఫేట్ గలది.
* 18% నత్రజని, 46% ఫాస్ఫేట్ (డీఏపీ)
జోరుగా, తొందరగా పెంచగల బలవర్ధకమైన
సంకీర్ణ రసాయనిక ఎరువు.
* వరి, చెరకు, ప్రత్తి, నూనె గింజలు,
పప్పు ధాన్యాల్లాంటి పంటలు బాగా ఏపుగా పెరగటంకోసం,
అధికంగావున్న ఫాస్ఫేట్ తోడ్పడుతుంది.
* నీటిలో పూర్తిగా కరుగుతుంది—దాని పూర్తి లాభం మీ పంటలకు అందుతుంది.
* అత్యధిక పోషక పదార్థాలు అతి తక్కువ ఖర్చులో!
* నత్రజని పూర్తిగా అమ్మోనియా రూపంలో ఉండటంవల్ల, నష్టపోవడం అంటూ ఏమీ ఉండదు.
జై కిసాన్ ఎరువులు
అత్యధిక దిగుబడుల కోసం అత్యధిక పోషణ.
జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా.
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు : సికింద్రాబాద్, విజయవాడ, బెంగుళూరు, హుబ్లి, నాగ్‌పూర్, పుణె, ఇండోర్, ఆగ్రా, జువారినగర్
UNTAS ZUA 112 2315 TL (R)

కనిపించని దృశ్యం

రాకేష్‌కి ఫొటోగ్రఫీమీద మహామోజు అది అల్లాటప్పామోజు ఎంత మాత్రమూ కాదు అది ఎలాంటిదంటే ఎమ్ ఎల్ ఎ కి మంత్రి పదవి మీద ఎంత మోజో రాకేష్‌కి ఫొటోగ్రఫీమీద కూడా అంతే మోజు

అసలు అతనిలో ఆ అభిరుచి ఇంటర్ మీడియెట్ చదివే రోజుల్లో కలిగింది



అంతే. వెంటనే తండ్రి నడిగి ఒక ఫస్ట్ క్లాసైన కెమెరా కొనేశాడు కనపడ్డ వాళ్లనల్లా ఫొటో తీస్తే వాళ్ళు బడితె పూజచేసే అవకాశముంది కదా. అందుకే అతన్లో పొంగి పొరలే ఉత్సాహాన్ని ఆవేశాన్ని కాస్త తగ్గించుకున్నాడు ఇంట్లో కొన్ని మాత్రం చుట్టాల్ని. కాలేజీ కెళ్తే స్నేహితుల్ని ఫొటోలు తీసేసి వాళ్లని ముప్పతిప్పలు పెట్టేవాడు ఫొటోలు తీస్తే ముప్పుతిప్పలేమిటబ్బా! అని మీరు ఆశ్చర్యపోవచ్చు కాని ఆ తీసిన ఫొటోలు సరిగ్గా ఉంటే ఎవడికి నష్టం? లేని అవకరం ఉన్నట్టుగా చూపించగల నేర్పు అతనికే ఉంది ఇంక ముప్పు తిప్పలు కాక మరేమిటి చెప్పండి అఫ్ కోర్స్ డిగ్రీలో కొచ్చాక ఈ నేర్పు కొంచెం తగ్గిందిలెండి

మామూలప్పుడే కెమెరా వెంటేసుకుని స్టైల్‌గా తిరిగేవాడు. అలాంటిది వాళ్ల కాలేజీ వాళ్ళు టూర్స్ ఏవైనా కండక్ట్ చేస్తే ఇంక ప్రత్యేకంగా వేరే చెప్పక్కర్లేదు

కెమెరాతో పాటు ఉత్సాహంగా ముందు కురుకుతాడు బాంబే, బెంగుళూర్, మద్రాస్ వగైరా ఊళ్లకి వెళ్లినప్పుడు రాకేష్ తీసిన ఫొటోలకు అంతేలేదు

చేసిన ఖర్చులకి లెక్కేలేదు

నెహ్రూ జూలాజికల్ పార్క్ కెళ్లినప్పుడు వద్దన్నా చాటుమాటుగా ఫొటోలు తియ్యనే తీశాడు

ఒకసారి హిప్పొపొటమస్‌ని ఫొటో తియ్యటానికి ప్రయత్నిస్తుంటే రాకేష్ ఫ్రెండ్ సుధీర్ గట్టిగా కేకలేశాడు

'ఏంరా ఫూల్ ఒరిజినల్ చూడవలె కానీ హిప్పొపొటమస్‌లా కన్పిస్తుందా ఏంటి అది పెట్టిన పోజ్‌కి నీకు ఫోటోలు తీయాలనే ఆవేశమే తప్ప ఆలోచన తక్కువ ' ఉని అరిచాడు

'అయామ్ సారీ' అంటూ అప్పుడు సైడ్ కెళ్లి మంచి యాంగిల్ చూసి ఫొటో తీశాడు

ఆ స్టేజస్ అన్నీ ఇప్పుడు దాటి పొయ్యాయనుకోండి

కాకపోతే ఏంటంటే అధిక జనాభాను చూస్తే మాత్రం కంగారు పడిపోయే వీక్‌నెస్ అతన్లో ఉంది

అప్పుడేం చేస్తాడో అతనికి అర్థం కాదు అంతే ఫొటోగ్రఫీ సాగిస్తూనే డిగ్రీ పరీక్షలు రాసేశాడు రాకేష్ రాకేష్ సుధీర్ లిద్దరూ ఫస్టు క్లాసులో

ఇసుకపల్లి సుజాత

పాసయ్యారు ఫస్టు క్లాస్‌లో పాసవటమే కాదు సుధీర్‌కి గోల్డ్ మెడల్ కూడా వచ్చింది

స్నేహితులిద్దరి సంతోషానికి అవదుల్లేకుండా పోయాయి. హోటళ్లని, సినిమాలని షికార్లని ఊరంతా తెగ తిరిగేశారు కాన్వకేషన్ రోజు రానే వచ్చింది

డిగ్రీ కాబట్టి ఖినీ కాన్వకేషన్ కాలేజిలో నే అరేంజ్ చేశారు గోల్డ్ మెడల్ ఇచ్చేటప్పుడు తనే ఫొటో తీస్తానని చెప్పి ఎంతో కష్టపడి సుదీర్‌ని ఒప్పించాడు రాకేష

సరే కానీ అప్పటి హిప్పో పొట్టమస్‌లా తీస్తావా ఏంటి? అని నవ్వాడు సుదీర్

'చ అదేంట్రా అలా అంటావు అని చిరు కోపం నటించాడు రాకేష్

అది కాదురా నాకు జీవితంలో అత్యంత విలువైన, సంతోషమైన సన్నివేశ మిది అందుకే దాన్ని ఫోటోలో బిగించి కలకాలం చూస్కుంటూ ఉండాలనేదే నా కోరిక నేను ఊర్కెనే అన్నాను, అదేం మనసులో పెట్టుకోకు కంగారు తగ్గించుకుని బయపడకుండా ఫోటో తియ్యి తెల్సిందా అంటూ రాకేష్ బుజం తట్టాడు సుదీర్

ఫంక్షన్ అంతా రెడీ అయింది

కాలేజీ మొత్తంలో సుదీర్ కొక్కడికే గోల్డ్ మెడల్ వచ్చింది కాబట్టి ముందు అదిచ్చే ఏర్పాటే చేశారు

మైక్‌లో సుదీర్ పేరు చదవగానే పెద్ద పెట్టున హార్ష ద్వానాలు మార్మోగుతుండగా గర్వంగా రివిగా స్టేజి ఎక్కి చిప్ గెస్ట్ చేతిలోంచి డిగ్రీ సర్టిపికెట్‌తో పాటు గోల్డ్ మెడల్ అందుకున్నాడు సుదీర్ కాలేజీ ఫోటో గ్రాపర్ లేట్‌గా వచ్చి ఇంకా కెమేరాను సద్దుకుంటున్నాడు ముందే పర్మిషన్ తీస్కుని కెమెరాతో సహా స్టేజిపై నిలబడ్డ రాకేష్ సుదీర్ గోల్డ్ మెడల్ అందు కుంటుండగా యాంగిల్ అడ్జెస్ట్ చేస్కుని సరిగ్గా టైమ్‌కి క్లిక్ మనిపించాడు

ఆ ఫ్లాష్ చూడగానే సుధీర్ కళ్ళు ఆనందంతో మెరిశాయి రాకేష్‌కి మొహమంతా చెమటలు పట్టేశాయి

తన ఫోటో చూస్కోవాలన్న **ఆతృతతో**, ఆనందంతో రెండ్రోజులయ్యాక సుధీర్ పరిగెత్తుకుంటూ రాకేష్ దగ్గరికెళ్ళి 'ఏదిరా ఫోటో, ఏదీ చూపించవూ నువ్వే వచ్చి చూపిస్తావనుకున్నాను కానీ నువ్వెంతకీ రాకపోతే నేనే వచ్చేశాను ఏదీ ఆ ఫోటో ఇలా ఇవ్వు అంటూ రాకేష్ చేతిలో ఉన్న చిన్న కవర్‌ని లాక్కుని తెరిచి చూశాడు

సుధీర్‌కి ఏమీ అర్థం కాలేదు

'నా ఫోటో ఇమ్మంటే నా చేతిలో ఇదేంటో పెట్టావేంటి?' ప్రశ్నించాడు అయోమయంగా సుధీర్

సారీ సుధీర్ అయామ్ ఎక్స్‌ట్రీమ్‌లీ సారీ అంత మంది జనాన్ని చూసేసరికి ఆ కంగారులో హడావిడిలో కొత్త నంబర్ మార్చకుండానే క్లిక్ మనిపించాను అందుకే ఫ్లాష్ అయితే వెలిగింది గానీ నీ ఫోటో మాత్రం రాలేదురా' అన్నాడు రాకేష్ నెమ్మదిగా తలవంచుకుని


ఆ మాట విన్న సుధీర్‌కి మతి పోయింది

విద్యుద్ఘాతం తగిలిన వాడిలా అయి పొయ్యాడు సుధీర్

కాస్సేపటికి తేరుకొని –

సారీ అని ఎంత తేలిగ్గా అన గలిగావురా నేనెంతో శ్రమించి కష్ట సాధ్యమైన గోల్డ్ మెడల్‌ని తెప్పించుకో గలిగాను కానీ ఆఫ్టరాల్ నీ చేత ఒక్క ఫోటో తీయించుకో లేక పోయాన్రా చవటా నిన్ను నమ్ముకోవటమే నేను చేసిన పెద్ద పొరపాటు అందుకు నిన్ను ఏమన్నా ఏం లాభంలేదు యువతరానికి ఆవేశమే తప్ప ఆలోచన తక్కువ అన్న మాటను నీలాంటి వాళ్లే నిజం చేస్తున్నారు అంటూ మళ్లీ రాకేష్ మొహం చూడకుండా చర చరా గేట్‌దాటి వెళ్లి పొయ్యాడు సుధీర్ □

ఇవేమన పద్యాలు



తన్నుజూచి యొరులు తగ మెచ్చవలెనని
సొమ్ము లెలమిబెట్టు నెమ్మితోడ
నొరుల కొఱకు తానె యుబ్బుచు నుండును
తన్ను తెలియలేదు ధరణి వేమ.

వ్యక్తిగతం



28 సంవత్సరాల నరేంద్ర కర్మార్కర్ మహా రాష్ట్రకి చెందినవాడు అతని తండ్రీ మాతా మహుడూ కూడా గణిత శాస్త్రవేత్తలే నరేంద్ర కర్మార్కర్ ప్రస్తుతం అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని బెల్‌లాబొరెటరీస్ సంస్థలో పరిశోధకుడుగా పని చేస్తున్నాడు గణిత శాస్త్రంలో ఈ యువకుడు కనిపెట్టిన ఒక కొత్త పద్ధతి ఆధునిక జీవనంలో కొత్త ఎదురు చూడని పరిణామాలు తీసుకు రాగలదని అనుకుంటున్నారు విమానం కంపెనీలు టెలిఫోన్ సంస్థలు, ఇతర వాణిజ్య సంస్థలు కర్మార్కర్ పద్ధతిని వాడి ఊహకి అందని విధంగా పని తగ్గించుకోగలవని చెప్పబడుతోంది

నరేంద్ర కర్మార్కర్ లతామంగేష్కర్ పాట లంటే ఇష్టం అతను కిశోర్ వీర్ దామోదర్ సావర్కార్ అభిమాని

అమెరికన్ ఎయిర్ లయిన్స్, అమెరికన్ టెలిఫోన్స్, ఎక్సాన్ పెట్రోలు కంపెనీ మొదలయినవి అప్పుడే నరేంద్ర కర్మార్కర్ గణిత పద్ధతిని వినియోగించుకోవటానికి సంసిద్ధం అవుతున్నాయిట.



బొంబాయిలోని బ్రిటిష్ డెప్యూటీ హై కమిషనర్ పెర్సీ నోరిస్ (56)ని నవంబరు 27న కొందరు గుర్తు తెలియని దుండగలు తుపాకితో కాల్చి చంపారు అరబ్ తీవ్రవాదుల కుట్రే ఈ దారుణ హత్యకి కారణం అని అంటున్నారు 1956 నించీ దౌత్యవేత్తగా ఉన్న శ్రీ నోరిస్ అనేక దేశాలలో పని చేశారు భారత దేశానికి రాక ముందు ఆయన దుబాయ్‌లో దౌత్యవేత్తగా ఉన్నారు అక్కడే ఈ కుట్రకి అంకురార్పణ జరిగి ఉండవచ్చని అనుకుంటున్నారు.

వారఫలం

21-12-1984 శుక్రవారం మొదలు 27-12-1984 గురువారం వరకు

★ **మేషం** గ్రహ గతులందు చెప్పదగిన మార్పులుంటాయి అన్ని విధాలా అనుకూలత చెప్ప దగిన అంశం పెద్దల వలనో, భాగ్య వంతుల వలనన్ అనుకూలత చెప్ప దగిన అంశం, రాజ్యాంగ రీత్యా మేలుంటుంది స్త్రీలకు అనుకూల వార్తా శ్రవణం దూర ప్రయాణాలు చేయవలసిన అవకాశం ఏర్పడుతుంది

★ **వృషభం :** నూతనాంశాలు గ్రహిస్తారు వ్యాపారరీత్యా మేలున్న సమయం ఎంతో కాలంగా పరిష్కారం కాని విషయం నెరవేరగల సమయం ఆర్థికంగా మేలుంటుంది రచనా విధానం రాణింపునకు రాగలదు స్త్రీలకు వ్యవహార విజయం, ఉద్యోగ లాభం, అభిమానుల ఆదరణకు అనుకూలం

★ **మిధునం :** నూతనాంశాలు గ్రహిస్తారు అధికారుల మన్నన చూరగొంటారు కొందరకు బంధు ప్రీతి వాహన సౌఖ్యం చేకూరుతుంది పదిమందిలో పేరు ప్రతిష్టలు రాగల అవకాశమున్నది స్త్రీలకు నూతనాభరణాలు అమరే అవకాశమున్నది చేసే ఉద్యోగంలో అభివృద్ధి కనిపిస్తుంది

★ **కర్కాటకం :** వ్యాపారరీత్యా యిది అనుకూల సమయం క్రయ విక్రయాలకై ప్రయాణం చేయవలసిన అగత్య మున్నది శుభ కార్య తత్పరతకు అవకాశం, రాజకీయంగా కొందరకు మేలు చేకూర గలవారం స్త్రీలకు నూతన మిత్ర సందర్శన, నూతనాంశాలు గ్రహింపునకు రాగల అవకాశాలున్నాయి

★ **సింహం :** సులభంగా ఒకా నొక వ్యవహారం పరిష్కరింప బడగలదు పనులందు మీకు గల శ్రద్ధ రాజకీయ వ్యవహారాలకు దోహదం చేయగలదు ప్రత్యర్థులను ఒక కంట కనిపెట్టవలసిన అగత్యమున్నది వస్తు సేకరణకు అనుకూలం, ఆర్థికాభివృద్ధికి అనుకూలం స్త్రీలకు సర్వానుకూల సమయం

★ **కన్య :** రాజకీయంగా అనుకూలం, ధనాదాయం చేకూరగల సమయం ఆలోచనలు సత్ఫల దాయకాలు ఆలస్యమయినా ఒకానొక గృహ విషయం అనుకూల దాయకమని గ్రహించ గలుగుతారు స్త్రీలకు ఆశించిన 'ప్రమోషన్' లభ్యం కావటం, గృహానందం సమకూడటం

★ **తుల :** ఏం ? వ్యాపారం యింత మంద కొడిగా జరుగుతున్నది ఎందు కిలా ప్రతి పని యందు వ్యతిరేకత కనిపిస్తుంది ఎందుకో రాజకీయంగా అన్నీ తప్పులుగానే కనిపిస్తున్నాయి అని అనుకొంటారు నిదానం ప్రధానం గదా ! స్త్రీలకు సమాజంలో చక్కని పేరు లభ్యం కాగలదు

★ **వృశ్చికం :** నూతన వ్యాపారం చేయాలని ఉబలాట పడుతారు జాయింటు వ్యాపార మయితే ఎంతో జాగ్రత్తగా ఉండాలి ఒకా నొక వ్యవహారం మీకు అనుకూలం కాగలదనే విశ్వాసం ఏర్పడుతుంది స్త్రీలకు కొందరు అపనిందలకు గురికావటం, కొందరకు ఉద్యోగమందు కొంత అనుకూలత ఏర్పడ గలదు

★ **ధనుస్సు :** అయివోజు వృత్తి కావటం, వృత్తియందు అనుకూలత కనిపిస్తుంది ఎంతో కాలంగా వేచి యున్న అమూల్య వస్తువులో, వాహనమో కొనుగోలు చేయగలరు 'గురుదశ' యందున్న వారికి అన్ని విధాలా మేలైన వారం స్త్రీలకు విదేశీ ప్రయాణాను కూలత కొందరకు సాధ్యం కొందరకు దూర ప్రాంతాలకు పోయే అవకాశం

★ **మకరం :** మీ ఆలోచనలు ఆనంద దాయకంగా నెరవేర గల వారం అధికంగా ఆదాయం కూడా చేకూరుతుంది ప్రతిభకు అనుగుణ్యమైన అవకాశాలు హటాత్తుగా సంభవిస్తాయి విస్తారంగా వ్యాపారం చేయాలని కొందరు నిశ్చయించుకొంటారు వ్యవహార రీత్యా మేలైన వారం స్త్రీలకు కుటుంబా నందం, ధన లబ్ధి, వృత్తి యందు పెంపు

★ **కుంభం ·** ఇనుప వస్తు వ్యాపారం, నల్లని ధాన్య వ్యాపారం, వివిధ రంగుల వస్త్ర వ్యాపారం భాసించ గలదు ముఖ్య బంధువులు గాని, పరిచితులుగాని యింటికి రాగలరు స్త్రీలకు ప్రతిభా-వ్యుత్పత్తులకు తగిన అవకాశాలు, అన్ని రంగాలలో లభిస్తాయి

★ **మీనం :** ఇంట శుభ కార్యం నెరవేరే సమయం ప్రజా రంగంలో పేరు అభివృద్ధి నందే కార్య క్రమమందు నిమగ్నులు కాగలరు అతి ముఖ్య బంధువులు యింటికి రాగల అవకాశా లుంటాయి స్త్రీలకు కుటుంబానందం, ఉద్యోగ లబ్ధి, కించిత్తు ధనాదాయం గలవారం, గ్రహించాలి

—విద్వాన్ కోట సత్యారంగయ్యా శాస్త్రి



జలుబూ, పడిశెంతో పాపకి కంటికి కునుకులేదు

విక్స్ వేపోరబ్‌తో యిక ఆ రాత్రే హాయిగా నిద్ర పట్టింది


(అప్పుడే మరి తల్లి మమత కనిపించేది)



ఈ జలుబుతో వచ్చిన తిప్పలేమిటంటే, తన దాకా వస్తేనేగాని తెలియదు మరి. అవడానికి మామూలు జలుబే, కాని దాంతో రాత్రంతా నిద్రకి నోచుకోరు. యిక ముక్కు దిబ్బెడ వెయ్యడం, కారడం. ఖళ్ళు-ఖళ్ళుమని దగ్గు, ఒళ్ళంతా నెప్పులూను. పడిశెం పది రోగాల పెట్టు! పసిపాప ఎలా భరించగలదు గనక! అటువంటప్పుడేగదా తల్లి ఆపేక్ష, చల్లని చేతుల చమత్కారం కనిపించేది– పాప ముక్కుకీ, గుండెలకీ, గొంతుకీ, వీపుకి ఆ ఆపేక్షతో విక్స్ వేపోరబ్ రాసినప్పుడు.

ఆ. వీపుమీద విక్స్ వేపోరబ్ రాయడం మర్చిపోకండేం? అలా చెయ్యకపోతే, మీరు పడ్డ శ్రమంతా ఆమాత్రంగానే ఉండిపోతుందిక. మమతతో నిండిన మాలీసుతో తన క్రియని ప్రారంభిస్తుందిక. దీనిలోని ఔషధీయుక్తమైన ఆవిరితో ముక్కుదిబ్బెడ పోతుంది. మరి దాంతోనే శరీరంపైన దీని ప్రభావంతో ఒంటి నెప్పినుంచి ఉపశమనం కలుగుతుంది.

ఈ రకంగా మమతతో నిండిన ఉపచారంతో పాప హాయిగా నిద్రపోతుంది. యిక ప్రొద్దున్నే కళ్ళు తెరవగానే మునపటిలాగా కులాసాగా వుంటుంది.




విక్స్ వేపోరబ్

ఇస్తుంది హాయిగా
ఊపిరి పీల్చుకునేలాంటి ఉపశమనం
ఇక కులాసాగా ఉండగలిగే అనుభవం.

హైదరాబాద్ నోట్‌బుక్

మహా సాహసం :–

శ్రీ ఎన్. టి. రామారావు సెప్టెంబర్ 16న మరల పదవికి వచ్చినప్పటి నుంచి వదంతిగా వున్న విధాన సభ రద్దు వార్త నవంబరు 22న నిజమయింది. నిజానికి శ్రీ రామారావు విధాన సభలో బలనిరూపణ జరిగిన వెంటనే విధాన సభ రద్దుకు సిఫార్సు చేయవలసింది. కాని, అప్పటి పరిస్థితి వేరు. కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా ఉందో, లేదో స్పష్టంగా తెలియదు. కేంద్ర ప్రభుత్వం ఆదేశంపై గవర్నరు ముఖ్య మంత్రి సిఫార్సును గౌరవించకపోతే నవ్వులపాలు కావలసి వచ్చేది. ఈ లోగా ఎన్నో అవాంతరాలు జరిగాయి. శ్రీ రామారావు వర్గంలోను లుక లుకలు. బెదిరింపులు చెలరేగినట్టు వినికిడి. ఈ పరిస్థితిని శాశ్వతంగా తొలగించడానికి, తమ పార్టీలో ఆయారాం గయారాంల వలసను నిరోధించడానికి, సక్రమ శిక్షణను కచ్చితంగా అమలు పరచడానికి ఇలాటి చర్య అవసరమైంది. విధాన సభలో పూర్తిగా మెజారిటీ వుంది. మిత్ర పక్షాల ఒత్తాసు వుండి కూడ, అధికారానికి వ్రేలాడక, ఫిరాయింపులను అరికట్టడానికి శ్రీ రామారావు తీసుకున్న చర్య ప్రజాస్వామ్య చరిత్రలో మహా సాహసోపేతమైంది. దానిని నిష్కల్మషమైన పరిపాలన, ఫిరాయింపులు లేని రాజకీయాలు కోరే ప్రతి ప్రజాస్వామ్యవాదీ ప్రశంసించక తప్పదు. కాంగ్రెస్ వారికి కొత్తగా సానుభూతి నిధి లభించిన ఈ తరుణంలో శ్రీ రామారావుకు మళ్లీ మునుపటి బలం చేకూరుతుందా?– అన్న సందేహం కూడా వ్యాపించింది. ఒకరిపై సానుభూతి మరొకరిపై మళ్లడమనేది వారసత్వం కాదు. కొన్ని పరిస్థితులలో కొందరిపై మనకు సానుభూతి ఏర్పడుతుంది. అది వారి వరకే వుంటుంది. కాని, వారి బంధువులకు, ఇరుగు పొరుగుకు సంక్రమించదు. ద్వితీయ ప్రపంచ యుద్ధ సమయంలో చర్చిల్ బ్రిటిష్ ప్రధాని. ఆయన పార్టీ– కన్సర్వేటివ్ పార్టీ అత్యుచ్ఛ స్థితిలో వుంది. యుద్ధంలో మిత్ర రాజ్యాలు గెలిచాయి. వెంటనే బ్రిటన్‌లో సాధారణ ఎన్నికలు జరిగాయి. కన్సర్వేటివ్ పార్టీ చిత్తుగా ఓడిపోయింది. దేశాన్ని నాజీల నుంచి కాపాడిన మహా నాయకుడని చర్చిల్‌ను నోరార పొగడినవారే ఆయనను ఓడించారు. కనుక ఒకరి సానుభూతి స్థిరంగా వుంటుందనుకోడం, మరొకరికి సంక్రమిస్తుందనుకోడంలో అంత బలంలేదు. ఈసారి లోక్‌సభ, విధాన సభల ఎన్నికలలో విశిష్టత





డిసెంబర్ 2కి ముందు శ్రీ నందమూరి తారకరామారావు డిసెంబర్ 2 తర్వాత

వుంది. ఇది వరకు బహుముఖమైన పోటీలుండేవి. ఈ సారి ప్రతి పక్షాలు చాలావరకు ఏకీభావంతో బహుముఖమైన పోటీలను నివారించడానికి ప్రయత్నించాయి. ముఖా ముఖి పోటీలే ఎక్కువగా వున్నాయి. కనుక శ్రీ రామారావు పార్టీకి విజయావకాశాలు– ముందులాగే– ఎక్కువ. ముఖా ముఖి పోటీ లున్నప్పుడు ప్రతి పక్షాల వోట్లు చీలిపోయే అవకాశం చాల తక్కువ. ఇది వరకు ప్రతి పక్షాల వోట్లు చీలడంవల్ల అధికార పక్షాల పని నల్లేరుపై బండీలాగ వుండేది. ఇప్పుడు అలాకాదు. రాష్ట్రానికి సంబంధించినంత వరకు శ్రీ రామారావు పట్న గ్రామ సీమలలో గ్లామర్ ఏమీ తగ్గ లేదనే అంటున్నారు. ప్రజాసామాన్యానికి నాయకుల వైయుక్తిక జీవితాన్ని అంతగా పట్టించుకోరు. తమకు ఏ కొద్దిపాటి మేలు చేసినా సంతోషిస్తుంది. తాము ప్రజా నాయకులను గురించి చర్చించేప్పుడు – వారు అధికారంలో వున్నప్పుడు ఏమి చేశారనే విషయమే చూస్తారు ప్రజలు. తక్కిన లోపాలను సరకు చేయరు. ఇది ప్రజా సామాన్యం స్వభావం, రెండు రూపాయల కిలో బియ్యం, కార్మికులకు, వ్యవసాయదారులకు పింఛను, స్త్రీలకు భూముల పట్టా, తొక్కే వాడిదే రిక్షా, మండల్ వ్యవస్థ, ప్రైవేట్ కళాశాలల కాపిటేషన్ ఫీజు రద్దు, మున్నగునవి శ్రీ రామారావుకు అనుకూలాంశాలు. అవినీతి పూర్వం జాతీయ లక్షణ ముయింది. శ్రీ రామారావు కాలంలో అవినీతి అంటే బెదురనేది ఏర్పడింది కనీసం. ఇదంతా పరిశీలిస్తే శ్రీ రామారావు పార్టీకి దాదాపు 180 స్థానాలు లభించ గలవని, మిత్ర పక్షాలకు 70, 80 స్థానాలు లభించ వచ్చునని ఎన్నికల పండితులు అంచనాలు వేస్తున్నారు. ఏమైనా ముందుకన్నా స్థిరమైన, పరిశుద్ధమైన, అవి నీతి రహితమైన ప్రభుత్వం ఎన్నికల తర్వాత ఏర్పడగలదని పలువురు ఆశిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలలోను బహుముఖమైన పోటీలు ఎక్కువగా వుండవు గనుక తెలుగుదేశం పార్టీకి దాదాపు 25 స్థానాలు, మిత్ర పక్షాలకు ఎనిమిది తొమ్మిది రావచ్చునని అంటున్నారు. ఎన్నికలు ముందున్నాయి గదా! తినబోతూ రుచులు ఎన్నడం ఎందుకు ? ఏమైనా, ప్రజాస్వామ్య చరిత్రలో మహా సాహసోపేతమైన పని చేసిన శ్రీ రామారావు అభినందనీయులు.

గుణము

మమకారం –
మల్లెతీగ
అహంకారం
కందిరీగ


—సాధనాల వేంకటస్వామి నాయుడు

ఉపశ్రుతి :–

ఏమిటి సార్, విద్యుత్తు, టెలిఫోన్ శాఖల వారు మతం మార్చుకున్నారా ?– అనడిగారు నన్నొకరు ఎందుకలా అడుగుతున్నారు?– అన్నాను జంట నగరాలలో ఎక్కడ చూచినా విద్యుద్దీప స్తంభాల మీద, టెలిఫోన్ స్తంభాల మీద ఏసుక్రీస్తును నమ్మండి అని వ్రాశారు అందుకని – అని ఆయన అన్నారు

–తిరుమల రామచంద్ర

సాగర్ స్కిమ్ మిల్క్‌తో ఆతిధ్యం



మీ యింటికెవరైనా రాగానే, గడపతొక్కి లోపలికి రాగానే, మీ అతిథులకి మీరు చేసే సత్కారం ఏమిటి? ఓ చిరునవ్వు, ఓ కప్పు టీ—అవునా? మరి పరంపరాగతంగా వస్తూన్నదది—మీ సంప్రదాయం, సంస్కృతి, ఆదరణ-వీటి చక్కని పరిణామ స్వరూపం.

మరి వాళ్లొచ్చేసరికల్లా మీ యింట్లో పాలు అయిపోయాయనుకోండి. మీకెలాగో యిబ్బందిగా అనిపించదూ? ఇక అప్పుడి కప్పుదు ఉన్న పళంగా పాలు రమ్మంటే ఎలా వస్తాయి గనక?

సాగర్ స్కిమ్ మిల్క్ పౌడర్, మరి మీ అమ్మగారి, అమ్మమ్మగారి నుంచీ తరతరాలుగా వస్తూన్న ఆ చక్కని సంప్రదాయాన్ని నిలబెడుతుందిక. అది కూడా పొదుపుగా, త్వరగా, తేలికగా. ఇక తీపి పదార్థాలూ, పుడ్డింగులూ అవీ చేసుకోవడానికి యిదెందో బాగుంటుంది.

సాగర్

స్కిమ్ మిల్క్ పౌడర్

పాలలోని మంచిదనాన్నంతా యిస్తుంది, కొవ్వు పదార్థాలు లేకుండానే.



మార్కెట్ చేసేవారు:
గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్
పోస్ట్ బాక్స్ 10, ఆనంద్ 388 001. గుజరాత్.

ASP/SMP/5/84

అవీ ఇవీ అన్నీ

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ 1985 నవలలు, బుర్రకథల పోటీ

1977 నుండి ప్రతి ఏటా విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ నిర్వహిస్తున్న నవలలు పోటీ ప్రముఖ అభ్యుదయ రచయిత, ప్రజా కవి కీ శే సుంకర సత్యనారాయణ స్మారకార్థం నిర్వహిస్తున్నా బుర్రకథల పోటీ 1985 సంవత్సరానికి కూడా నిర్వహిస్తున్నారు

నవలలు, బుర్ర కథలు సమకాలీన, సామాజిక జీవితాన్ని ప్రతి బింబించేవిగా ఉండాలి విజేతలకు నగదు బహుమతులు కలవు నవలలు, బుర్రకథలు చేరాల్సిన ఆఖరు తేది 31, జనవరి 1985 పోటీ వివరాలకు మేనేజరు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, చంద్రం బిల్డింగ్స్, విజయవాడ–520004కి రాయవచ్చు

'అక్షర సందేశం' కావ్యావిష్కరణ

'నవలల యుగంలో స్త్రీలు కవిత్వం రాసి, సంపుటాలు వెయ్యడం అబ్బురమైన కాలంలో శ్రీమతి కోకా విమలకుమారి కవితా గుచ్ఛాన్ని వెలువరించటం అభినందనీయం సాంస్కృతిక సమాఖ్య (యువసాహితీ వికాస వేదిక– ఆంధ్రప్రదేశ్) బాపట్ల శాఖ ఆధ్వర్యాన జరిగిన అక్షర సందేశం కావ్యావిష్కరణ సభకు శ్రీ కె వి వి సత్యన్నారాయణాచార్యులు అధ్యక్షత వహించారు డాక్టరు ఉటుకూరి లక్ష్మీకాంతమ్మ కావ్యావిష్కరణ చేసి శ్రీ కె రామ్మోహనరాయ్, శ్రీ రావి రంగారావు కావ్యాంతర్యాన్ని వివరణ పూర్వకంగా విశదంచేసి అక్షర సందేశం' అందర్నీ చదివింపచేసే కావ్యమని అన్నారు డాక్టర్ వైదేహి కవయిత్రితో తమకున్న అనుబంధాన్ని, సాహిత్య పరిచయాన్ని వివరించారు అనంతరం జరిగిన 'అక్షర నీరాజనం' కార్యక్రమాన్ని శ్రీ రావి రంగారావు ఆసక్తి కరంగా నిర్వహించారు దాదాపు యిరవైమంది యువ రచయిత రచయిత్రులు యిందులో పాల్గొన్నారు తెలుత సమాఖ్య శాఖ కార్యదర్శి శ్రీ వి వి పూర్ణచంద్రరావు వక్తలను పరిచయం చేయగా, కుమారి కోటంరాజు రమాదేవి స్వాగత వచనాలు పలికారు కవయిత్రి శ్రీమతి కోకా విమలకుమారి ఆధునిక కవిత్వంతో తన అనుబంధాన్ని, కృషిని వివరించి వందన సమర్పణ చేసారు

వెంకట్ అవార్డు కార్టూన్ల పోటీ

యువ వ్యంగ్య చిత్రకారుడు "వెంకట్" పేరిట అవార్డుల బహుకరణకై వ్యంగ్య చిత్రలేఖనంలో 6వ వార్షిక పోటీని సాధన సమితి హైదరాబాదు ప్రకటిస్తున్నది రూ 516ల మొత్తాన్ని కనీసం నలుగురు విజేతలకు పంచుతారు

ప్రవేశ రుసుం లేదు ప్రతి పోటీదారు రెండు కార్టూన్లు పంపవచ్చు ఇవి ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించటానికి వీలుగా 9 అంగుళాలు×12 అంగుళాల సైజులో వుండాలి పోటీదారులు ఎగ్జిబిషన్ కొరకు తమ ఫోటోలు పంపవచ్చు

ఎంట్రీలతో పాటు హామీ పత్రాన్ని జత పరచాలి స్టాంపులతో సహా స్వంత చిరునామా గల కవరు (9 అం ×12 అం)ను పంపిన పోటీదారులకు ఉపయోగించుకొనని కార్టూను ధ్రువ పత్రం మొదలైన వాటిని పంపుతారు

ఈ పోటీకి కార్టూన్లను 1985 జనవరి నెలాఖరు వరకు "కార్యదర్శి, సాధన సమితి, వివేక్‌నగర్, చిక్కడపల్లి, హైదరాబాదు–500020" చిరునామాకు పంపవచ్చు

కుటుంబ సంక్షేమంపై కార్టూన్ల పోటీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కుటుంబ సంక్షేమ విభాగం, సాధన సమితి, (హైదరాబాదు) సంయుక్తంగా "కుటుంబ సంక్షేమం (చిన్న కుటుంబం, కాన్పుల మధ్య వ్యవధి, గర్భ నిరోధక శస్త్ర చికిత్సలు, వైద్య విషయక గర్భస్రావం, వివాహ వయస్సు పెంపుదల, ప్రసూతి– శిశు సంక్షేమ సేవలు, విస్తృతి కృత వ్యాధి నిరోధక మందులు) పై కార్టూన్ల పోటీని నిర్వహిస్తున్నాయి

ఈ పోటీలో రూ 500ల మొదటి బహుమతిని ఒక్కొక్కటి రూ 400/–ల చొప్పున రెండు రెండవ బహుమతులనూ, ఒక్కొక్కటి రూ 300/=ల చొప్పున మూడు మూడవ బహుమతులనూ ఒక్కొక్కటి రూ 100/=ల చొప్పున ఆరు కన్సొలేషన్ బహుమతులను ఇస్తారు

ప్రవేశ రుసుంలేదు ప్రతి పోటీదారు రెండుకు మించకుండా తమ ఎంట్రీలు పంపవచ్చు ఇవి ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించటానికి అనువుగా 9 అంగుళాలు×12 అంగుళాలు సైజులో వుండాలి పోటీదారులు తమ ఎంట్రీలు స్వంత కల్పనలే గాని అనుకరణలు కావని, వాటిని ఏ పత్రికకూ, పోటీకీ పంపలేదనీ, నిర్వాహకుల నిర్ణయాలకు తాము బద్ధులమై వుండగలమనీ ప్రకటిస్తూ హామీ పత్రాన్ని జతపరచాలి బహుమతి పొందిన కార్టూన్లనూ ఎన్నిక చేసిన ఇతర కార్టూన్లనూ పోటీ నిర్వాహకులు అవసరమైన విధంగా ఉపయోగించుకుంటారు మిగిలిన వాటిని ఆయా పోటీదారులకు వారు స్వంత చిరునామా గల కవరును (సైజు 9 అం×12 అం) స్టాంపులతో పంపిన పక్షంలో నే వాపసు చేస్తారు

ఎంట్రీలను 1985 జనవరి నెల చివరి వరకు కార్యదర్శి, సాధన సమితి, 1-1-336/20, వివేక్‌నగర్ చిక్కడపల్లి హైదరాబాదు–500020 చిరునామాకు పంపవచ్చు

నెప్టా నాటక కళాపరిషత్ 21వ వార్షికోత్సవం

నెల్లూరు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్‌వారు తమ 21వ వార్షికోత్సవాన్ని 1985 మార్చి 2వ వారంలో జరప నిశ్చయించారు ఆ సందర్భంగా అఖిలభారత స్థాయిలో నాటక నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు నిర్వహిస్తారు ప్రవాసాంధ్రులు కూడా ఈ పోటీల్లో పాల్గొనవచ్చును సినీ నిర్మాతల సినీ దర్శకుల, నటీనటుల సహాయ సహకారాలతో ఈ పోటీలు జరుపబడును వివరాలకు, సెక్రెటరీ, నెప్టా నాటక కళాపరిషత్, నియర్ అనితాహాల్, నెల్లూరు–524003కి రాయవచ్చు □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd, by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor S Radhakrishna.


అమృతాంజన్‌కే
తెలుసు
ఒంటి నొప్పులు
మరియు
బెణుకుల బాధ
మృదువైన మూలపదార్థము వల్ల
ఉపయోగించుట సులభము
క్రొత్త కార్కు అమరిక వల్ల
మందు శక్తికి రక్షణ
AMRUTANJAN
Pain Balm
AMRUTANJAN
PAIN BALM
AMRUTANJAN LTD
అమృతాంజన్
ఏ ఇతర బాధలు కల్గించని
శీఘ్ర నివారిణిని నమ్మండి
1984 ఒలింపిక్స్ క్రీడలలో
పాల్గొన్న భారత క్రీడాకారులకు
అధికారపూర్వకంగా పెయిన్ బామ్
సరఫరా చేసినవారు.
OBM 8777 TG

VIMAL WORSTED SUITING LE ROI 5859



‘లెరాయ్’
ఫ్రెంచి పదం. దాని అర్థం ‘రాజు’.
ఠీవి, దర్పం ప్రతి అంగుళంలో
ప్రతిబింబించే సూటింగ్ లెరాయ్.
సర్వోత్కృష్టమైన సజీవ
దారాలతో (లివింగ్ ఫైబర్స్)
విశ్వ విఖ్యాతిగాంచిన మిల్లులో
తయారుచేయబడిన
సూటింగ్—లెరాయ్.

మీ ఠీవి, దర్పానికి సరైన
జోడు—లెరాయ్.



లె రాయ్ 5859
మీ రాజసానికి
అద్దం పట్టే సూటింగ్

VIMAL®
A RELIANCE PRODUCT

వర్‌స్టెడ్
సూటింగ్స్

ప్రగతి పథంలో మరో ముందడుగు

HIGGIN BATHAMS RLY. BOOK STALL GUDUR

Mudra: A: RTI: 1780 TEL.

INTERNATIONAL FILM STAR: KABIR BEDI